అంతేకాకుండా, సాధారణ ప్రజానీకానికి ప్రత్యేకించి రుణగ్రహీతను హెచ్చరించునది ఏమనగా, ఇట్టి ఆస్తుల యందు ఎటువంటి లావాదేవీలను నిర్వహింపరాదని, ఒకవేళ అట్లు చేసినచో, **"RHDFCL"** వారికి **రూ.17,01,989.33/- (రూపాయలు పదిహేడు లక్షల ఒక వేయి తొమ్మిది వందల ఎనభై తొమ్మిది మరియు ముప్పది మూడు పైసలు మాత్రమే)**లకు ఛార్జీ చేయాల్సి ఉంటుంది మరియు అటుపిమ్మట 17.01.2022 నుండి వడ్డీ, ఇతర ఛార్జీలను చెల్లించాల్సియుంటుంది. "చట్టపు విభాగము 13 ఉప విభాగము (8) నియమాలను రుణగ్రహీత దృష్టికి తీసుకురావడం ఏమనగా, ఒకవేళ రుణగ్రహీత తనఖా పెట్టబడిన ఆస్తులకు ప్రతిగా **"RHDFCL"** వారికి బకాయిపడిన మొత్తాన్ని అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులను సదరు ఆస్తుల అమ్మకము లేదా బదిలీ తేదీకి ముందుగా చెల్లించిన పక్షంలో వానిని **"RHDFCL"** వారు విక్రయించడం లేదా బదిలీ చేయడం జరగదు మరియు తనఖా ఆస్తుల విక్రయం లేదా బదిలీపై తదుపరి చర్యలు తీసుకొనబడవు.

**ఆస్తుల వివరములు:-**
విశాఖపట్నం జిల్లా, చోడవరం **SRO**, ఆంధ్రప్రదేశ్-**531026**లోని పొట్టిదొరపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని పొట్టిదొరపాలెం గ్రామం, బుచ్చయ్య పేట మండలం సర్వే నెం. **4-5** యందు గల డోర్ నెం. **2-263** యందు మొత్తం **222-22**చ॥ గజములు లేదా **186.660** చ॥మీ॥ల విస్తీర్ణంలో **504** చ॥ అడుగుల విస్తీర్ణం, ఫ్లింత్ ఏరియాలో నిర్మించబడిన **RCC** ఇంటి యొక్క సరిహద్దులు : ఉత్తరం : కె. పోలాదేవికి చెందిన ఇల్లు, దక్షిణం: సిరిసోల్ల దేముడికి చెందిన తాటాకుల ఇల్లు, తూర్పు: ఆర్ అండ్ బి రోడ్డు, పడమర: దారంశెట్టి నాగరాజుకి చెందిన స్థలం.

ప్రదేశము : విశాఖపట్నం, ఆం.ప్ర. సం/- అధీకృత అధికారి,
తేదీ: 13.03.2023 రెలిగేర్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ తరపున



Ref: B1/110/2023, date: 14 -03-2023

స్పెషల్ కలెక్టర్ ( భూసేకణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఫారం - సి
ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు
(10 ఎ మినహాయింపు ఇచ్చినప్పుడు చట్టంలోని 11 వ విభాగం క్రింద),
(6/12 నియమం చూడండి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న వర రామచంద్ర పురం మండలం, కోటరుగొమ్మ గ్రామంలోని గిరిజన రైతులకు భూమిని కేటాయించు నిమిత్తము భూమి స్థలసేకరణ నిమిత్తం ఏటపాక మండలం, చిన్ననల్లకుంట గ్రామము నందు ఎ .5.42 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

మండలం: ఏటపాక — షెడ్యూలు — గ్రామం: చిన్ననల్లకుంట

| క్రమ సంఖ్య | సర్వే నెం సబ్ డివిజన్ నెం | పూర్తి విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని/ పట్టాదారుని పేరు లేదా అనుభవదారుని పేరు | దిక్కులు వివరములు: ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | భూమి పై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) |
| 1 | 33/16 a | 5.42 | 5.42 | జిరాయితీ పుంజ | నలజల సుగుణ భర్త సత్యనారాయణ | సర్వేనెం. 111 | సర్వే నెం 33 | సర్వే నెం 33 | సర్వేనెం 33 | జామాయిల్ తోట |
| మొత్తం | | 5.42 | 5.42 | | | | | | | |

పని గంటల సమయంలో ఏదేని పని రోజున పని గంటలలో(సమయంలో) స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, ఏటపాక యూనిట్-1, చింతూరు వారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలచడానికి మరియు వారి పనిని సరిగ్గా అమలు చేయడానికి అవసరమైన అన్నీ ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఏ విధమైన లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమి పై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

భూసేకరణకు ఏవైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్ట పరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లైయిములను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15(పదిహేను) రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం//- సి.వి. ప్రవీణ్ ఆదిత్య, ఐ.ఏ.యస్
స్పెషల్ కలెక్టర్, ( భూసేకరణ) (FAC)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

15-3Pg4 :Layout 1 3/15/23 12:39 AM Page 1



వార్త

బోధిస్తున్నామని తెలియకుండానే ప్రజలకు బోధించాలి. తెలియని విషయాలను మరచిపోయిన విషయాలన్నట్లుగా నేర్పాలి.

-పోప్

# ప్రజారోగ్యాన్ని పీలుస్తున్నదెవరు?

జనారోగ్యమే జాతి మహాభాగ్యం. దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, చేస్తూనే ఉన్నారు. అటుకేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు కూడా ఆరోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యలగూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా అందరికి కనీస ఆరోగ్య వసతులు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాల దాడుల పరంపర కొనసాగుతూనే ఉన్నది. కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకుతాముగా తెచ్చుకొని సమాజంపై వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసుర్తున్నవిగా చెప్పొచ్చు. ఇవన్నీకలిసి ప్రజారోగ్యంపై దాడులపరంపర కొనసాగిస్తూనే ఉన్నాయి. ఇందులో కొన్ని వ్యాధుల నియంత్రణ డాక్టర్లకు కూడా సాధ్యంకావడం లేదు. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాల్‌కు వారూవీరు అనే తేడాలేకుండా అందరూ బలైపోతూనే ఉన్నారు. ఆశక్తి ముందు మానవుడు ఎప్పుడూతలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు వస్తూనే ఉన్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. మొన్నటివరకు ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనారక్కసి కొంత శాంతించినా దాని ప్రభావం నుండి ఇంకా పూర్తిగా బయటపడలేనివారు ఎందరో ఉన్నారు. ఇప్పుడు తాజాగా రకరకాల కరోనా వేరియంట్ల పేరుతో ప్రజారోగ్యంపై దాడి జరుగుతున్నది. జ్వరం, దగ్గు, ఒళ్లునొప్పులు లాంటి వాటితో దేశవ్యాప్తంగా కోట్లాది మంది తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. మరణాలు కూడా ఇప్పుడే ప్రారంభమైనట్లు అధికార వర్గాలే అంటున్నాయి. ఎలాంటి రుగ్మతలు లేకుండా ఆరోగ్యంగా ఉండి రోగనిరోధకశక్తి ఉన్నవారు ఇలాంటి వ్యాధుల నుండి బయటపడుతున్నారని డాక్టర్లు చెబుతున్నారు. గతంలో వచ్చిన స్వైన్‌ఫ్లూ, ఎబోలా, చికెన్‌గున్యా, తదితర వ్యాధుల నుంచి కూడా రోగనిరోధక శక్తి ఉన్నవారు బయటపడిన దాఖలాలున్నట్లు వైద్యులు చెప్తున్నారు. మధుమేహం, గుండెపోటు, రక్తపోటు తదితర వ్యాధులున్నవారు తట్టుకోవడం కష్టమని, వారు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఇటీవల గుండెపోటుతో మరణించేవారి సంఖ్య బాగా పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. కరోనా వ్యాధిబారినపడి మందులతో బయటపడినవారిలోనే ఎక్కువగా ఈ గుండెపోటు వస్తున్నట్లు డాక్టర్లు చెప్తున్నారు. వయసుతో సంబంధం లేకుండా ఇరవై, ఇరవైఐదేళ్ల యువకులు కూడా ఇటీవల గుండెపోటుతో ప్రాణాలు వదులుతున్నారు. వీటన్నింటికి ముందుజాగ్రత్తచర్యలుగా పరీక్షలతోపాటు శరీరంలో ఇమ్యూనిటీని పెంచుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తు న్నారు. ఇప్పుడు ఈ విషయం కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెప్తూనే ఉన్నారు. ప్రజలకు ఈవాస్తవాలు తెలియనివికావు. రోగనిరోధకశక్తిని ఎందుకు పెంచుకోలేక పోతున్నారు?ఈ రోగాలకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు?తదితర అంశాలను పరిశీలించాల్సిన సమయ మిది. రోగనిరోధకశక్తి ఒక్కరోజులోనో, నెలరోజుల్లోనో పెరిగేదికాదు. బాల్యం నుండి సమతుల్యమైన మంచి పోషకవిలువలు కలిగిన ఆహారంఅందివ్వాలి. ఏమేరకు అందరికి అందుతున్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. పౌష్టికాహారలోపంతో దేశంలో కోట్లాది మంది ప్రధా నంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్ధాకలితో అలమటిస్తున్నవారు కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది?ఎక్కడి నుంచి వస్తుంది? మరొకపక్క ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ధూమపానం, మద్యపానంవల్ల జరుగు తున్న అనర్థాలు అన్నీఇన్నీ కావు. ఒక్కమాటలో చెప్పాలంటే మద్యపానం, ధూమపానం ఈ రెండూ మానవజాతిని పీడిస్తున్న భూతాలని చెప్పొచ్చు. ఒకటి బ్రహ్మారాక్షసి అయితే మరొకటి పిశాచి. మద్యపానాన్ని పెంచిపోషిస్తూ ఆదాయవనరుగా మలుచుకుంటున్న పాలకులు ధూమ పానం విషయంలో ఏదో నియంత్రణచర్యలు తీసుకుం టున్నట్లు చెప్తున్నారు కానీ ఆచరణలో చూపించలేకపో తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 130 కోట్ల మందికిపైగా ధూమపానంతో మునిగితేలుతుంటే భారతదేశంలో ఇరవై కోట్ల మందికిపైగా పొగాకుకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీ తాగేవారే ఎక్కువ. బీడీలు,సిగరెట్లు సరదాగా ప్రారంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పది హేనేళ్ల వయసులోనే ఇది ఆరంభంకావడం ఆందోళన కలిగించే అంశం. చుట్టా, బీడీ, సిగరెట్, హుక్కా, రూపు రేఖల విలాసాల్లో తేడాలే కానీ వాటన్నింటికి మూలం పొగాకు. ప్రపంచవ్యాప్త అనారోగ్య కారణాల్లో ధూమపానం రెండో స్థానానికి చేరుకున్నది. ధూమపానం చేసేవారికే కాదు వారి చుట్టుపక్కల ఉన్నవారికి కూడా వ్యాధులను వ్యాపింపచేయగలిగిన శక్తి దానికి ఉంది. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిదివందలకుపైగా విషవాయువులున్నట్లు గుర్తించారు. ఇవి కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులను కూడా వ్యాపింపచేస్తున్నాయి. కొవిడ్‌కు సంబంధించి కూడా ధూమపానప్రియులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని డాక్టర్లు సూచిస్తున్నారు.ఇవేకాదు కల్తీ కూడా ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది.ఇలాంటి పరిస్థితుల్లో రోగనిరోధకశక్తి ఎలా పెరుగుతుంది? ఎలా పెంచుకోవాలో పాలకపెద్దలు ఆలోచించాల్సిన తరుణమిది.

నేటి బాధ్యతలను అకుంఠిత దీక్షతో నెరవేరిస్తే, రేపటి కర్తవ్యమేమిటో గ్రహించడానికి ఇబ్బంది ఉండదు.



సర్దార్ వల్లభాయ్ పటేల్

బలహీనతను ఎదుర్కొనడానికి మార్గం దానిని గురించి విచారించడంకాక, బలాన్ని గురించి ఆలోచించడమే.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### నాటు..నాటు..గ్రేటు.. గ్రేట్

తెలుగు సినిమా ఆస్కార్ స్థాయికి మొదటిసారి వెళ్లింది. నిలిచింది. గెలిచింది. దేశానికి ఆస్కార్ సాధించిన మొదటి భారతీయ ఫీచర్ ఫిల్మ్‌గా చరిత్రలో నిలిచిపోనుంది. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలోని 'నాటు నాటు' పాట బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ గెలుచుకొని ఆఘనత సాధించిన మొదటి భారతీయసినిమా విభాగమైంది. ప్రపంచంలో సినీ రంగంలో ప్రతిష్టాత్మక అవార్డుగా ఆస్కార్‌ని భావిస్తారు. అయితే ఆ వేదికపై నేరుగా భారతీయ సినిమాలు విజేతలుగా నిలబడ్డ క్షణాలు దాదాపులేవు. ఈ ఘనత సాధించిన పాటకిప్రాణంపోసిన సంగీత దర్శకుడు కీరవాణి,రచయిత చంద్రబోసు,దర్శకుడు రాజమౌళి, గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవలు అభినందనీయులు. తెలుగు సినిమా పాన్ ఇండియా ఎల్లలు దాటి పాన్ వరల్డ్ స్థాయికి చేరుకుంటే ఆ పరిశ్రమకే కాకుండా అందరికీ గర్వకారణం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### బోగస్ ఓట్లపై కఠిన చర్యలు తీసుకోవాలి!

రాష్ట్ర శాసన మండలికి జరిగిన ఎన్నికల్లో అనేక మంది అర్హత లేనివారు ఓటింగ్‌లో పాల్గొనడం జరిగింది. అర్హత లేనివారిని నమోదు చేయించినవారు,నమోదుచేసిన అధికారులు, ఓటింగ్‌లో పాల్గొన్నవారిని గుర్తించి కఠినంగా శిక్షించాలి. బోగస్ డిగ్రీ సర్టిఫికేట్స్ ఎలా వచ్చాయో దర్యాప్తు జరపాలి. ఇందుకు ఎన్నికల సంఘం చొరవ చూపాలి. కొన్ని దుష్టశక్తుల చేతిలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలయితే ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది. రాజకీయ పక్షాలు, మేధావులు ఈ మేరకు ఎన్నికల సంఘాన్ని కోరాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ట్రాఫిక్ సిగ్నల్ సంఖ్యను పెంచాలి

ప్రపంచంలో భారతదేశం జనాభాపరంగా 2వస్థానంలో ఉంది. జనాభా పెరిగిన రీతిలో వాహనాల సంఖ్య కూడా పెరుగుతుంది. కనుక పట్టణాలు, జిల్లా కేంద్రాలు, రాష్ట్ర రాజధానిలో ప్రస్తుతం ఉన్న సిగ్నల్స్ సంఖ్యను రద్దీగా ఉండే ప్రదేశంలో విద్యాసంస్థలు కార్యాలయాలు దేవాలయాలు వ్యాపార కేంద్రాలు ఉన్న చోట మరికొన్ని నూతనంగా ట్రాఫిక్ సిగ్నల్ సంఖ్య పెంచాలి. ప్రమాదాల నివారణకు వాహనాల అతివేగం అదుపు చేయడానికి చాలా ఉపయోగకరం. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా సిగ్నల్స్ దాటివెళ్లితే వారిపై ఎక్కువ మొత్తంలో జరిమానా విధించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### కుల భావజాలం జొప్పించకండి!

జనసేన అధినేత బిసిలతో కాపులు అధికారం పంచుకోవాలి, అధికారంలోకి వస్తే టిటిడిపాలకవర్గంలో సగం బీసీలకే అంటూ ప్రసంగాలు చేస్తున్నారు.టిటిడీ పాలకవర్గ సభ్యునికి కావల్సింది ధార్మిక నిబద్ధత. కులం కాదు. అలాగే కొన్ని కులాల మధ్య అంగీకారంతో అధికారం దక్కించుకోవాలనుకోవడం అవగాహనా రాహిత్యం.ప్రజాస్వామ్యంలోమెజారిటీ ప్రజలఅభిమానం చూరగొంటేనే అధికారం దక్కుతుంది. అంతేగాని కుల భావజాలంతో అధికారం దక్కదు. మీ కుటుంబాల్లో లేని కుల పట్టింపులు సమాజం మీద ఎందుకు రుద్దుతారు. ఇటువంటి సంకుచిత ఆలోచనలతో అధికారం చేజిక్కించుకోవడం కల్ల! ఏ ఒక్క కులం గంపగుత్తుగా ఒకపార్టీకి మద్దతుఇచ్చే పరిస్థితి, అవకాశం లేదు. అన్ని కులాల వారు అన్ని రాజకీయ పార్టీలలో ఉన్నారు. కుల రాజకీయాలలో ఇప్పటికే రాష్ట్రం భ్రష్టు పట్టిపోయింది. కులం కార్డుతో రాజకీయం తగదు, మానజాలదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పేపర్ లీకేజీ దారుణం

రాష్ట్ర ప్రభుత్వం 80వేల ఉద్యోగాల్లో భాగంగా వివిధ నోటిఫికేషన్లు జారీ చేస్తూ పరీక్షలు జరుగుతున్న ఈ సమయంలో టిఎస్పిఎస్సీలో పనిచేస్తూ కొందరు ఉద్యోగులు పరీక్షల పేపర్ లీకేజీ చేసి వివిధ నోటిఫికేషన్లకి ప్రిపేర్ అవుతున్న దాదాపు 40 లక్షల మంది అభ్యర్థులను తీవ్ర ఆందోళనలో పడేశారు. ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ జరిపి లీకేజీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి. జరగబోయే అన్ని రకాల పరీక్షలను ఏ అడ్డంకులు లేకుండా జరిపే విధంగా చూడాలి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, జనగాం

### ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షేనా?

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా అయిదు వైద్య కళాశాలలు, జిల్లాకో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మిస్తామని నూతన ఆరోగ్య ప్రణాళికా పత్రంలో పేర్కొంది. ఆ ప్రస్తావనను క్రితం వార్షిక బడ్జెట్‌లో చేసి రెండువేల కోట్ల రూపాయల కేటాయింపులనుజరిపింది.అయితే గ్రామీణ స్థాయిలో పేదలకు అందించే వైద్యం నానాటికీ విస్మరణకు గురవుతుండడం బాధాకరం. నేటికీ ఇక్కడి ప్రజలు సాధారణ రోగాలకుకూడా 50-60 మైళ్ల వెళ్లాల్సిన దుస్థితి నేడునెలకొంది. ఇంకా అంబులెన్స్ సౌకర్యం లేని ప్రాంతాలు, ఇంజెక్షన్లు, మందులు లేని ఆస్పత్రులు 60 శాతం దాకా ఉన్నాయన్న జాతీయ ఆరోగ్య మిషన్ వారి వార్షిక నివేదిక బట్టి తెలుస్తోంది. దీనిని బట్టి మన ప్రజారోగ్య వ్యవస్థ ఎలాంటి దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్నదో విదితమవుతుంది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 'ఒత్తిడి'లేని విద్యావిధానం అవసరం

**పరీక్షలు సమీపంలో ఉన్నందున విద్యార్థులు ఎలాంటి ఒత్తిడులకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, పాలకులపై ఉందని గమనించాలి. ఈ పరీక్షలు విద్యార్థులకు మాత్రమే కాదు. అవి నిర్వహించే యాజమాన్యాలకు, అధికారులకు, బోధించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, పాలకులకు కూడా పరీక్షా కాలమేనని గ్రహించండి. విద్యార్థుల్లారా పరీక్షలు అంటే భయాన్ని వదిలిపెట్టండి. రోజు కాలేజీకో, బడికో వెళ్లినట్లే సహజంగా కొంచెం ప్రణాళికతో ముందుకు సాగండి. పరీక్షల్లో చక్కగా చదివేసిన వాటినే అలవోకగా రాసేయచ్చు. విద్యార్థులకు ఇంకో అతి విలువైన మాట. మార్కులు ర్యాంకులే ప్రతిభకు కొలమానాలు కాదు. పరీక్షలు రాయబోయే ఏ ఒక్క విద్యార్థి నిరాశ, నిస్పృహలకు లోనుకావద్దు. ఆత్మవిశ్వాసం కన్న గొప్ప ఆస్తిలేదు.**



మేకిరి దామోదర్

ప్రభుత్వాలకు పరీక్షా కాలం ఇంకో ఆరు నెలలో, యేడాదో ఉంది. కానీ ఇంటర్, పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా కాలం చేరువైంది. ఈ సంక్లిష్ట సమయంలో ఒత్తిడికి లోనై విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇలాంటి వేళ పాలకులు, అధికారులు, తల్లిదండ్రులు అభంశుభం తెలియని విద్యార్థుల్లోని ఒత్తిడిని తగ్గించేలా మూలాలను వెతికి, ఆత్మహత్యలు పునరావృతం కాకుండా చూడాలి. ప్రభుత్వం వారు విద్యార్థులకు నిర్వహించే పరీక్షా కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. గతంలోలాగా విద్యార్థులు అసౌకర్యానికి లోను కాకుండా రేపటితరం విద్యార్థుల జీవితాలకు స్వాంతన చేకూర్చేలా ప్రశాంతంగా పరీక్షలు రాసేలా చక్కటి వాతావరణాన్ని ఏర్పాటు చేయాలి. పదిహేను ఏళ్లపాటు చదివిన చదువులకు తూకం వేసే కాలమిది. నాడు నాటిన 'జ్ఞానవిత్తనం' నేడు వృక్షమై ఫలానిస్తుంది. అదే కాలానికి ఉన్నశక్తి. జామ విత్తనం వేసి మామిడి పండును ఆశించడం దుర్లభం. అన్ని తరగతులకు వార్షిక పరీక్షలు అయితే, పదో తరగతికి, ఇంటర్ విద్యార్థులకు బోర్డు పరీక్షలు. ఆ తర్వాత ఉన్నత,వృత్తి విద్యాచదువులకు ప్రవేశ పరీక్షలుఉంటాయి. నేటి విద్యార్థులకు రేపటి భవిష్యత్తును నిర్ణయించేవి కాబట్టి వారు ఒత్తిడికి లోనవుతున్నారు. పరీక్షా కాలం దగ్గరపడుతున్న కొద్దీ టెన్షన్ భరించలేకపోతున్నారు. చదివింది గుర్తుకురావడం లేదనీ, మర్చిపోతున్నాం అంటూ టెలీ మానస్ టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఇంటర్ విద్యార్థుల ఫోన్ల వెల్లువ పెరిగిపోతుంది. మన రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. అందులో అత్యధికులకు పరీక్షలకు సంబంధించిన సమస్యలు ఉన్నాయి. ఆ తర్వాత మానవ సంబంధాలు ఆర్థిక సమస్యలు ఉన్నాయి. రాష్ట్రంలో మార్చి 15వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలున్నాయి. ఈ పరీక్షల్లో మొత్తం 9.51 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. అలాగే పదవ తరగతి పరీక్షల కోసం విద్యార్థులు సిద్ధమవుతున్నారు. టెన్షన్ నివారణకు టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేస్తున్న వారిలో 90 శాతం పైగా ఎంపిసి, బైపిసి విద్యార్థులే ఉన్నారు. పరీక్షల ఒత్తిడి ఒకవైపైతే, ఆ తర్వాత ఉండే జేఈఈ మెయిన్, అడ్వాన్స్, నీట్, ఎంసెట్లలో అర్హత సాధిస్తామా! మంచి ర్యాంకు వస్తుందా లేదా అనే ఒత్తిడి ఈ రెండు గ్రూపుల విద్యార్థుల్లో ఉంటుందని నిపుణులు అంటున్నారు. దీంతోపాటు తల్లిదండ్రులు, విద్యార్థుల స్థాయిని తెలుసుకోకుండానే వారికి భారీ ఫీజులు చెల్లించి కార్పొరేట్, ప్రైవేట్ కాలేజీల్లో చేర్పించడంతో విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నారని తెలుస్తుంది. ఈ పరీక్షల ఆందోళన ఒత్తిడి అనేది వండుకునే వంటల్లో ఉప్పు లాంటిది. ఉప్పు వేయకపోతే కూరకు అసలు రుచి ఉండదు. అదేకొంచెం ఎక్కువైనా, తినడానికి పనికిరాదు. అలాటే టెన్షన్ కూడా కొంచెం టెన్షన్‌గా ఉంటేనే విద్యార్థులు చదువుకుంటారు. లేకపోతే పూర్తిగా ఆట



పాటల్లో లీనమై మొత్తంగా పరీక్షల్ని అశ్రద్ధ చేస్తారు. దీంతో ఎందులోనూ రాణించరు.ఈ ఒత్తిడి టెన్షన్ అతిగా పెంచుకుంటూపోతే, దాని ప్రభావం మన శరీరం, మనసు మీద పడుతుంది. కాళ్లు వణుకుతాయి. చేతుల్లో చెమటలు రావడం, ప్రశ్న పత్రంలో ప్రశ్నలు ఎన్నడూ కనీ, వినినివిగా అనిపించడాలు, ఏది గుర్తుకు రాదు. ఇక్కడే విద్యార్థులు తెలుసుకోవాల్సింది. ఒక్క విద్యార్థికే కాదు టెన్షన్? అన్ని రంగాల్లోని అంటే క్రీడాకారులు గెలుపుకోసం, రైతులు పంట కోసం, కూలీలు పూట గడవడం కోసం, సినిమా వారు పేరు, డబ్బుకోసం, నాయకులు పదవి కోసం, ఇలా ప్రతి రంగంలోని వారికి టెన్షన్ ఉంటుంది. ఇక్కడే మనం చేయాల్సింది దాన్ని ఎలా అధిగమించాలి అనే మార్గాలను వెతకడం.చాలామంది మానసిక నిపుణులు సూచనలను, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాలకులు తెలుసుకోవాలి. వీరు భయపడి టెన్షన్కు లోనయ్యేంత తీవ్ర పరిస్థితి పరీక్షల్లో, పత్రాల్లో ఉండదు. మీకు బోధించిన పాఠ్యాంశాలే కావున భయం వీడండి. ఇతరులతో పోల్చుకోవద్దు. అర్ధరాత్రి వరకు చదవొద్దు. ఇలా చదివితే బుర్రకి ఎక్కదు, గుర్తుకు రాదు. ప్రతి గంటకు సుమారు 15 నిమిషాలు విరామం తీసుకోవాలి. మధ్య మధ్యలో వ్యాయామం, యోగా లాంటివి చేయాలి. వీరు చదివిన విషయాల అంశాలపై ముఖ్యమైనా పాయింట్లు నోట్ చేసుకొని తరుచూ గుర్తు చేసుకోవాలి. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఫోన్లను, టీవీలను చూడడం మానండి. పరీక్షా కేంద్రం యుద్ధ భూమి కాదు! పరీక్షలంటే యుద్ధం చేయడం కాదు. ప్రశాంతంగా ఏకాగ్రత కోల్పోకుండా చదువుకున్న అంశాలు, బోధించినప్పటివి గుర్తుచేసుకునిరాయండి. వ్యక్తిత్వ వికాస నిపుణులు ఏకాగ్రత చదువుల్లో ఎంతో అవసరం ఉందంటున్నారు. అది లేకుండా ఎన్ని గంటలు చదివినా బుర్ర కెక్కదని చెప్తున్నారు. మండుతున్న ఎండలో నేల మీద ఒక కాగితం పడేస్తే అది అలాగే ఉంటుంది. అదే ఒక భూతద్దంలో కిరణాలు దాని మీద కేంద్రీకృతం అయ్యేలా చేస్తే కాగితం క్షణాల్లో కాలిపోతుంది. అలాగే విద్యార్థులు మనసుని చదువుల మీద కేంద్రీకృతం చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు అంటున్నారు.పరీక్షలు అందరికీ ఒకటే కానీ ఒక్కొక్కరికి ఒక్కొక్క వేర్వేరు పేపర్లు ఇవ్వరు కదా! ఎప్పటి పాఠం అప్పుడే చదివే వారికి పరీక్షల సమయంలో ఏ టెన్షన్ ఉండదని పెద్దలు, పిల్లలు గుర్తుపెట్టుకోవాలి. ఏకాగ్రత కోల్పోకుండా ఉండటం తరచూ నీళ్లు, జావ, మజ్జిగ తాగడం పోషకాహారం, డ్రైఫ్రూట్స్, నట్స్ తరచూ తీసుకోవడం. రోజుకు కనీసం ఎనిమిది గంటలు నిద్రపోవడం చేయాలి. ప్రభుత్వాలు పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు ఏర్పడకుండా చూడాలి. పరీక్షలు రాయడం అంటే తరగతి గదిలో నేర్చుకున్న వాటిని మనసుతో ఆలోచించి, స్మరణకు తెచ్చుకొని రాయాల్సి ఉంటుంది. కావున విద్యార్థులకు ఫ్యాన్లు, రాయడానికి వీలుగా బెంచీలు, కుర్చీలు, గాలి, వెలుతురు, నీరు టాయిలెట్లు,రవాణా, విద్యుత్ సౌకర్యాల కొరత రాకుండా చూడాలి. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా కేంద్రాలు విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వడంలో రుసుముల పేరుతో ఆలస్యం చేయడం లాంటి సంఘటనలు లేకుండా వారికి ముందే హాల్ టికెట్ పంపిణీ చేసేలా చూడాలి. పరీక్షలు సమీపంలో ఉన్నందున విద్యార్థులు ఎలాంటి ఒత్తిడులకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, పాలకులపై ఉందని గమనించాలి. ఈ పరీక్షలు విద్యార్థులకు మాత్రమే కాదు. అవి నిర్వహించే యాజమాన్యాలకు, అధికారులకు, బోధించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, పాలకులకు కూడా పరీక్షా కాలమేనని గ్రహించండి. విద్యార్థుల్లారా పరీక్షలు అంటే భయాన్ని వదిలిపెట్టండి. రోజు కాలేజీకో, బడికో వెళ్లినట్లే సహజంగా కొంచెం ప్రణాళికతో ముందుకు సాగండి. పరీక్షల్లో చక్కగా చదివేసిన వాటినే అలవోకగా రాసేయచ్చు. విద్యార్థులకు ఇంకో అతి విలువైన మాట. మార్కులు ర్యాంకులే ప్రతిభకు కొలమానాలు కాదు. పరీక్షలు రాయబోయే ఏ ఒక్క విద్యార్థి నిరాశ, నిస్పృహలకు లోనుకావద్దు. ఆత్మవిశ్వాసం కన్న గొప్ప ఆస్తి లేదు. ●

# ఆమడదూరంలో మహిళల అభివృద్ధి!

ప్రసాదరావు

దేశంలో దాదాపు సగం మంది మహిళలే. అయినా వివిధ రంగాల్లో వారి అభివృద్ధి, పాత్ర నామమాత్రంగా ఉంటున్నది. మగవారితో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో పని చేస్తున్నా నేటికీ సమాన వేతనాలు లేవు. తగిన గుర్తింపు లేదు. చాలా మంది మహిళలు అసంఘటిత రంగాల్లో పనిచేయడం వలన మహిళల వర్క్‌ఫోర్స్, వేతనాలు, సౌకర్యాలకు సంబంధించిన సమాచారం సంపూర్తిగా దొరకటం లేదు. ప్రతీ పదిసంవత్సరాలకు జరిగే జనాభా లెక్కలు, యన్.యస్.యస్. ఓ సర్వేలోనూ మహిళలకు సంబంధించిన సమాచారం పూర్తిగా అందటం లేదు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుంది అని సంబరంతో సాగుతున్న వేళ 2022 అంతర్జాతీయ లింగ సమానత్వం సర్వేలో భాగంగా 146 దేశాల్లో సర్వే నిర్వహించగా భారత్ 136వ స్థానంలో ఉండుట అత్యంత బాధాకరమైన విషయం. దీనికి పాలకులు, వివిధ ప్రభుత్వాలు సమాధానం చెప్పాలి. ఇటీవల కాలంలో దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్భైఐదు సంవత్సరాల అజాదికా అమృతోత్సవం ఉత్సవాలు దేశవ్యాప్తంగా ఘనంగా జరిపాం.కానీ మహిళలు అభివృద్ధి అట్టడుగున ఉండటం గమనార్హం. నేటికీ అవిద్య, పేదరికం, మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు, కుల,లింగ, వివక్షత, సామాజిక కట్టుబాట్లు, అమ్మాయిలపై అఘాయిత్యాలు వెంటాడుతూ ఉన్నాయి. ఇటువంటి పరిస్థితిలో భారత్ అభివృద్ధి అన్ని రంగాల్లో సాధ్యమా? దేశ జిడిపి ఆడవారి ఆర్థికాభివృద్ధి మీద కూడా ఆధారపడి ఉంటుంది అని గ్రహించాలి. భవిష్యత్తులో భారత్ ఐదు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా నిలబడాలన్నా, ప్రపంచంలో అతి పెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించాలి



అన్నా మహిళలు అభివృద్ధి మీదనే ఆధారపడి ఉంటుంది అని గ్రహించాలి. దీనికి అనుగుణంగా ఇకనైనా ప్రభుత్వాలు మహిళా సాధికారత దిశగా ప్రణాళికలు రచించాలి, అమలు చేయాలి. రాజకీయ వ్యవస్థల్లో మహిళల పాత్ర పెరగాలి. పార్లమెంటులో పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదంపొందాలి. విద్య, ఆరోగ్యం, మహిళా స్త్రీ శిశుసంక్షేమ శాఖ, అంగన్‌వాడి వంటి వాటిపై బడ్జెట్ కేటాయింపులు పెరగాలి. మొక్కుబడిగా పథకాలు ప్రవేశపెట్టడం వలన తాత్కాలికంగా ఓట్లు రాబట్టుకుని, గద్దె ఎక్కవచ్చు. కానీ వాస్తవ అభివృద్ధి మాత్రం ఆమడ దూరంలో ఉంటుంది అనేది యదార్థం. పోషకాహారం లోపంతో మహిళలు అనారోగ్యాల బారినపడుతున్నారు. వరకట్న బాధితులుగా, గృహహింస బాధితులుగా అనేకమంది మహిళలు మగ్గుతున్నారు. మహిళా అభివృద్ధి కుటుంబ స్థాయినుండి ప్రారంభం కావాలి. తల్లిదండ్రులు ప్రముఖ పాత్ర పోషించాలి. మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలకు అన్ని రకాలసౌకర్యాలు, ఆర్థిక స్తోమత, విద్య అందివ్వాలి. ప్రభుత్వాలు ఇప్పటికే పలుసంక్షేమ పథకాలు మహిళలకు అందిస్తున్నా, వాటిని అందిపుచ్చుకునే స్థాయికి ఎదగాలి. పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన అమ్మాయిల్లో ఎంత మంది ఉన్నత విద్య అభ్యసించుతున్నారో అందరికి తెలిసిన విషయమే. సుమారు సగంమంది అమ్మాయిలు పదవ తరగతిలోనే చదువులు ముగించి, ఇంటి పనుల్లో నిమగ్నమై ఉంటున్నారు. ఆన్ పెయిడ్ ఉండటం వలన మహిళలు పైస్థాయికి చేరడం లేదు. ఇటువంటి పరిస్థితిలో కుటుంబ సభ్యులు, ప్రభుత్వాలు మహిళల్లో చైతన్యం కల్పించాలి. విద్య, ఆరోగ్యం కోసం పలు కార్యక్రమాలు అమలు చేయాలి. ముఖ్యంగా భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. చదువుకున్న మహిళలకు నైపుణ్యాలు, కెరీర్ గైడెన్స్ అందిస్తూ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారితోపాటు దేశాభివృద్ధికి చక్కటి పునాది వేయగలం. ఆ విధంగా అందరూ పయనించాలని ఆశిద్దాం. ●

# వినియోగదారుల హక్కులను పరిరక్షించాలి!



ఎస్. రామకిష్టయ్య

వస్తువులు, సేవలనాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణం వీటికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనే హక్కును కలిగి ఉండటమే వినియోగదారుల హక్కు అని అర్థం. 1962 మార్చి 15న అమెరికా దిగువసభలో వినియోగదారుల హక్కుల బిల్లును ప్రతిపాదించగా అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్‌ఎఫ్ కెనడి అమెరికా ప్రజలకు మొదటిసారిగా నాలుగు వినియోగదారుల హక్కులు ప్రకటించాడు. 1972లో అంతర్జాతీయ వినియోగదారుల సంఘాల సంస్థ ప్రాంతీయ సంచాలకుడు అన్వర్ ఫజల్ మార్చి 15తేదీన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా పరిగణించాలని తీర్మానించారు. దాంతో ప్రపంచవ్యాప్తంగా దాదాపు 20 సంఘాలు, సంస్థలు 1973 మార్చి 15ని వినియోగదారుల హక్కుల దినంగా పాటించాయి.భారతదేశంలో 1986లో వినియోగదారుల ప్రయోజనార్థం, వారి హక్కుల పరిరక్షణ కోసం వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం రూపొందించారు. భారత రాష్ట్రపతి ఆమోదంతో 1986 డిసెంబర్ 24న ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ చట్టం ప్రకారం వినియోగదారులకు ఆరు హక్కులు ప్రకటించింది. వినియోగదారుల రక్షణ మానవ ప్రాణాలకు, ఆస్తికి ప్రమాదకారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కు, అవసరాలను తీర్చడమేకాకుండా, దీర్ఘకాలం మన్నే వస్తువులు, సేవలను పొందాలి, సమాచారం పొందే హక్కు అవాంఛిత వ్యాపార కార్యకలాపాల నుంచి వినియోగదారులకు రక్షణ కల్పించేందుకు వస్తు నాణ్యత, బరువు, స్వచ్ఛత, పుష్టి, ప్రమాణం గురించి తెలియచేయాలి, నాణ్యమైన సేవలు పొందే సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉంది, వస్తువులను, సేవలను ఎంపిక చేసుకునే హక్కు, వివిధ రకాల వస్తువులు, సేవలు పొందేటప్పుడు వాటి మధ్యరేటు తెలుసుకోవడం మంచిది. సముచిత రేటులో నాణ్యత, సేవలు పొందడం, వినియోగదారుల ఆసక్తిని వారి అవసరాలను సరైన వేదికలు, ఫోరంలలో వినిపించడం, వినియోగదారుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన వివిధ వేదికలలో ప్రాతినిధ్యం వహించడం, వినియోగదారుల ఫోరంలో విజ్ఞప్తి చేయడం ద్వారా సేవాలోపాలు, వస్తు లోపాల నుండి పరిహారం పొందే హక్కు. వినియోగదారులు మోసానికి గురైనప్పుడు ఫోరంలో కేసులు వేసి, తగిన పరిహారాన్ని పొందడం, వినియోగదారుల విద్యాహక్కు,, వినియోగదారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ తమ జ్ఞానాన్ని పెంచుకోవడం, నైపుణ్యాలను పెంపొందించుకోవడం ఎంతో అవసరం. గ్రామీణ ప్రాంతాలలో వినియోగదారుల హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మోసపోతున్నారు. భారతప్రభుత్వం 1989 మార్చి 15వతేదీని వినియోగదారుల దినోత్సవంగా ప్రకటించింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని మార్చి15న జరుపుకుంటున్నాం. నూతన వ్యాపారాభివృద్ధి సంస్కరణల వల్ల ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఆన్‌లైన్‌లో ఈ-కామర్స్, టెలిషాపింగ్ విధానంలో వస్తువుల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రజలను మోస




గించే సైబర్ నేరాలు దీనివల్ల చోటు చేసుకుంటున్నాయి. వినియోగదారులకు తప్పుడు ప్రకటనలు, సందేశాలతో మోసగించడం పెరిగిపోతున్నది. దీంతో వినియోగదారుల హక్కుల రక్షణ కోసం కొత్త చట్టాల అవశ్యకత ఏర్పడింది. 1986 నాటి చట్టం స్థానంలో 2019లో మరో చట్టాన్ని రూపొందించారు. అది ఈ 2020 సంవత్సరంలో అమలులోకి వచ్చింది. వాణిజ్య వ్యాపారాల్లో, ప్రభుత్వ యంత్రాంగంలో, సేవాసంస్థల్లో పనిచేసేవారు నిర్లక్ష్యంగా, మోసపూరితంగా వ్యవహరించినప్పుడు కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రపంచంలోని చట్టాలన్నింటికన్నా మెరుగ్గా భారతదేశంలో తొలిసారి 1986లో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించారు. తక్కువ సమయంలో, అతి తక్కువ రుసుముతో, దళారుల ప్రమేయం లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల ఫోరాల్ని, కమిషన్లను ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం దీని ద్వారా లభించింది. ఇప్పుడు సైబర్ నేరాల కారణంగా దానిస్థానంలో కొత్త చట్టాన్నితెచ్చారు. ఈ నూతన చట్టాన్ని 2020 జులై 20నుంచి దేశవ్యాప్తంగా అమలు పరుస్తున్నారు. వినియోగదారులకు తక్కువ ఖర్చులో, ఇబ్బందులకు తావులేని రీతిలో శీఘ్రంగా ఫిర్యాదులను పరిష్కరించే వెలుసుబాటు కల్పించాలనే సంకల్పంతోనే దేశవ్యాప్తంగా వేర్వేరు స్థాయిల్లో వినియోగదారు వేదికలను నెలకొల్పడం జరిగింది. వినియోగదారు రక్షణ చట్టంలోని 9వ సెక్షన్ మూడు అంచెల వివాద పరిష్కార సంస్థల ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార సంఘం, ఈ కోర్టునే జాతీయ సంఘంగా వ్యవహరిస్తారు. కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతితో రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఏర్పాటు చేసే రాష్ట్ర వినియోగదారుల పరిష్కారం సంఘం, ఈ కోర్టునే రాష్ట్ర సంఘంగా కూడా వ్యవహరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా ఆ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూఏర్పాటు చేసే వినియోగదారు వివాదాల పరిష్కార వేదిక. ఈ కోర్టునే డిస్ట్రిక్ట్ ఫోరమ్‌గా కూడా వ్యవహరిస్తారు. ఈ ఏజెన్సీలన్నీ వాటి స్వభావం, అధికారాలపరంగా క్వాసీ-జ్యుడీషియల్ యంత్రాంగంగా పనిచేస్తాయి. జాతీయ స్థాయిలో సెంట్రల్ కన్స్యూమర్ అథారిటీ అనే ప్రత్యేక వ్యవస్థను రూపొందించి తగిన విచారణాధికారాలు, విచక్షణాధికారాలు కల్పించారు. ఇందులో డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారితో కూడిన కమిటీ ఉంటుంది. నేరాలకు పాల్పడినట్లు నిరూపితమైన వ్యక్తులపై, సంస్థలపై అవసరమైన చర్యలు తీసుకుంటారు. నూతన చట్టం ప్రకారం అరెస్టులు చేయించే అధికారం, మూడు సంవత్సరాల వరకు జైలుశిక్షను, పది లక్షల రూపాయల వరకు జరిమానాను విధించే అధికారం సెంట్రల్ అథారిటీకి ఉంటుంది. జిల్లా కమిషన్లు ఇచ్చిన తీర్పులపై ఉన్నత రాష్ట్రస్థాయి కమిషన్‌ను ఆశ్రయించేందుకు వ్యతిరేక పార్టీ కనీసం యాభైశాతం లేదా రూ.25వేలు రాష్ట్ర కమిషన్‌లో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. గతంలో ఉన్న 30 రోజులకు బదులుగా 45 రోజులుగా కాలవ్యవధిని నిర్ణయించారు. రాష్ట్ర కమిషన్‌లో ప్రెసిడెంట్‌తోపాటు విధిగా నలుగురు సభ్యులుండాలి. రెండు బెంచీలు నిర్వహించి వినియోగదారులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయాలి. ఈ మేరకు రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అధ్యక్షులు, సభ్యుల నియామకం కాలాన్ని ఐదేళ్లకు బదులు నాలుగేళ్లకు కుదించారు. గరిష్ట వయస్సు 65 ఏళ్లుగా నిర్ణయించారు. రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కుల పరిరక్షణ గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. నూతన వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో కళాశాల, విశ్వవిద్యాలయాల్లో పాఠ్యపుస్తకాల్లో, పాఠ్యాంశాల్లో వినియోగదారుల విద్య, చట్టం ప్రాధాన్యం, అమలుపై గురించి తెలియచేయాలి. ●



కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను న్యూఢిల్లీలో మంగళవారం కలిసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు విజయసాయిరెడ్డి (ప్రభాతవార్త, విశాఖపట్నం)

## జిఐఎస్ సక్సెస్‌పై సీఎం జగన్ ప్రశంసలు



విశాఖపట్నం, మార్చి 14 ప్రభాతవార్త

గ్లోబల్ ఇనె ్వస్టర్స్ సమ్మిట్ విజయవంతంగా నిర్వహించడంతో సంబంధిత ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను క్యాబినెట్‌లో సీఎం జగన్ అభినందించారు. విశాఖపట్నంలో ఈనెల 3, 4 తేదీల్లో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ జరిగిన సంగతి తెలిసిందే. రెండు రోజుల్లో రూ. 13.41 లక్షల కోట్ల పెట్టుబడులు, 378 ఒప్పందాలు, 6.09 లక్షల మందికి ఉపాధి కల్పిస్తూ అవగాహన ఒప్పందాలు కుదిరాయి. ఎంఓయులు అమలు దిశగా ఇప్పటికే చర్యలు ప్రారంభించిన ప్రభుత్వం క్యాబినెట్ మీట్‌లో జిఐఎస్ బాగా నిర్వహించారంటూ సీఎం జగన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎంఓయుల అమలు దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి అమర్‌నాథ్‌కు అధికారులకు జగన్ సూచించారు. జిఐఎస్ మీట్ సక్సెస్ అవడంతో ఇతర మంత్రులు మంత్రి అమర్‌నాథ్‌ను అభినందించారు.

## బల్క్ డ్రగ్ పార్క్‌కు వేయి కోట్ల సాయం

### రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుచేయదలచిన బల్క్ డ్రగ్ పార్క్‌లో ఉమ్మడి మౌలిక వసతుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వానికి వెయ్యి కోట్లు ఆర్థిక సహాయం అందించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు రసాయన, ఎరువుల శాఖ సహాయ మంత్రి భగవంత్ ఖుబా వెల్లడించారు. బల్క్ డ్రగ్ పార్క్‌లో మౌలిక వసతుల కల్పించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని చెప్పారు. రాజ్యసభలో మంగళవారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ దేశంలో బల్క్ డ్రగ్ పార్క్‌ల ప్రోత్సహించే ఉద్దేశంతో కేంద్ర ఫార్మాసూటికల్స్ విభాగం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. విశాఖపట్నంలో ఎయిర్ కార్గో టెర్మినల్, విశాఖ పోర్టులో కంటైనర్ వంటి రవాణా వసతులు సిద్ధంగా ఉన్నందున మందుల తయారీలో ఫార్మా కంపెనీలను ప్రోత్సహించడానికి ఆంధ్రప్రదేశ్ లో మరిన్ని బల్క్ డ్రగ్స్ పార్క్‌లను ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఈ బల్క్ డ్రగ్ పార్క్ ద్వారా దేశీయ వినియోగంతోపాటు ఎగుమతులకు అవసరమైన మందుల తయారీకి అనువైన వాతావరణ పరిస్థితుల కల్పనే ఈ పథకం ఉద్దేశమని చెప్పారు. ఈ పథకం మార్గదర్శకాలను అనుసరించి మిగతా 7లో

## 19న క్రికెట్ పండుగ

### భారత్ ఆసీస్ వన్డే టిక్కెట్లకు బారులు తీరిన అభిమానులు





విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

ఈనెల 19వ తేదీన విశాఖలో జరగనున్న భారత్ ఆస్ట్రేలియా రెండో మ్యాచ్ క్రికెట్ టిక్కెట్ల అమ్మకాలు ప్రారంభమయ్యాయి. ఆన్‌లైన్‌లో ఈనెల 10 నుంచే అందుబాటులో ఆఫ్‌లైన్‌లో నేటి నుంచి విక్రయిస్తున్నారు. విశాఖ నగరంలో పీఎంపాలెం క్రికెట్ స్టేడియం బి మైదానం జీవీఎంసీ మున్సిపల్ స్టేడియం రాజీవ్‌గాంధీ క్రీడా ప్రాంగణం వద్ద టిక్కెట్ల విక్రయాలు జరుగుతున్నాయి. టిక్కెట్ కౌంటర్ల వృద్ధ వేకువజాము నుంచే క్రికెట్ అభిమానులు బారులు తీరారు. టికెట్ల కోసం పలువురు మహిళలు చంటి పిల్లలతోనూ విక్రయ కేంద్రాల వద్దకు వచ్చారు. భారీగా తరలివచ్చిన అభిమానులతో విక్రయ కేంద్రాల వద్ద సందడి వాతావరణం నెల కొంది. రద్దీని నియంత్రించేందుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## విశాఖ వేదికగా ఈనెల 28 నుంచి 30 వరకు జి-20 సదస్సు నిర్వహణ

### -సుమారు 40 దేశాలకు చెందిన ప్రతినిధులు జి-20 సదస్సుకు రాక : జిల్లా కలెక్టర్ డా.ఎ మల్లిఖార్జున



విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

విశాఖలో మరో ప్రతిష్టాత్మక సదస్సు జి-20 ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు విశాఖ వేదికగా నిర్వహించబడుతోందని జిల్లా కలెక్టర్ డా.ఎ మల్లిఖార్జున అన్నారు. మంగళవారం సాయంత్రం ఏయూ కన్వెన్షన్ హాలు నందు పోలీసు కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, జివిఎం కమిషనర్ పి.రాజాబాబు కలిసి పాత్రికేయులతో సమావేశం నిర్వహించి జి-20 సదస్సుకు సంబందించిన వివరాలను జిల్లా కలెక్టర వెల్లడించారు. ఈనెల 27వ తేదీ నుంచి వివిధ దేశాలకు చెందిన డెలిగేట్స్ విశాఖ చేరుకుంటారని తెలిపారు. సుమారు 40 దేశాలకు చెందిన ప్రతినిథులకు మన సాంప్రదాయాల ప్రకారం స్వాగత ఏర్పాట్లు చేయుట జరుగుతుందని అన్నారు. 28వ తేదీన ప్రతినిధుల ప్యానల్ చర్చలు ఉంటాయని అదేరోజు రాత్రి అతిధులకు గాలా డిన్నర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇందులో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. 29వ తేదీ ఉదయం యోగా మెడిటేషన్ కార్యక్రమాలు ఉంటాయని అనంతరం ప్యానల్ చర్చలు అనంతరం విశాఖ మున్సిపల్ కమిషనర్ ఎంపిక చేసిన మూడు ప్రాంతాలను విదేశీ ప్రతినిధులకు సూపించడం జరుగుతుందన్నారు. 31వ తేదీ ఉదయం సిటీ ప్లానర్స్ మున్సిపల్ కమిషనర్స్ ఇతర ఉన్నత అధికారులతో వర్క్‌షాప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈనెల 18వ తేదీ నుంచి 26వ తేదీ ఉదయం సిటీలో యోగా డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. 19వ తేదీ ఆర్‌కె బీచ్ నుంచి 3కె, 5కె, 10కె మారథాన్‌లను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. 22వ తేదీ మాక్ జి-20 సదస్సు నిర్వహణ, 24వ తేదీన జివిఎంసి ఆధ్వర్యంలో సాగర తీర స్వచ్ఛతా కార్యక్రమం, 25వ తేదీన ఫ్రీఆర్ట్ కాంటెస్ట్, 26వ తేదీన వైజాగ్ కార్నీవాల్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. పోలీసు కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ జి-20 సదస్సు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు 2350 మంది పోలీసు సిబ్బంది ని వనియోగించడం జరగుతుందన్నారు. డెలిగేట్స్ విమానాశ్రయం చేరిన దగ్గర నుంచి వారికి ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అదే సమయంలో సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ తదితర అంశాలపై దృష్టి సారిస్తామన్నారు. జివిఎంసీ మున్సిపల్ కమిషనర్ పి రాజాబాబు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుంచి 31వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నగరంలో జరుగుతున్నందున ఈనెల 22 నాటికి నగర సుందరీకరణ పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా అదనంగా బీచ్ పార్కులను అభివృద్ధి చేయడం రోడ్లు వేయడం, మొక్కలు నాటడం తదితర నగర సుందరీకరణ కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నామన్నారు. అనంతరం జి-20 సదస్సుకు సంబందించి టీ షర్టులను విడుదల చేశారు.



## మోదకొండమ్మ తీర్ధమహోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఈర్ల అనురాధ





విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

మాడుగుల మండలం మాడుగుల గ్రామం మోదకొండమ్మ అమ్మవారి తీర్ధ మహోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జెడ్పిటీసీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షరాలు ఈర్ల అనురాధ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు ఈ నేపధ్యంలో ఆమె తీర్ధ మహోత్సవ ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి ఎడ్ల పోటీలను ఆమె చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ ఎడ్ల పందాలు పల్లెటూరి సంప్రదాయలకు ప్రతికా అని అన్నారు.

బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలలో భాగంగా మంగళవారం శాసనసభలో ఉపముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్ గ్రామీణభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు, మంత్రి ధర్మాన ప్రసాదరావు తదితరులు (విశాఖపట్నం, ప్రభాతవార్త)



## భారత్-ఆస్ట్రేలియా మ్యాచ్‌కు మూడంచెల భద్రత

### - అడ్వాన్స్ యాంటీ సాబోటేజ్, కే9 స్నిపర్ డాగ్స్, బాంబ్ డిటెక్షన్ బృందాలతో విస్తృత తనిఖీలు-భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సీపీ శ్రీకాంత్ సమీక్ష






(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)






విశాఖ నగరంలో ఈనెల మార్చి 19న ఏ.సి.ఎ- వీ.డీ.సీ.ఏ డా. వైఎస్ఆర్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనున్న భారత్, ఆస్ట్రేలియా అంతర్జాతీయ వన్డే క్రికెట్ మ్యాచ్ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ మంగళవారం పోలీస్ కాన్ఫరెన్స్‌హాల్లో పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మూడు అంచెల భద్రతపై చర్చించారు. ఈ సమావేశంలో వన్డే మ్యాచ్‌కు తీసుకోవలసిన భద్రతా చర్యల గురించి చర్చించారు. మ్యాచ్ వీక్షించడానికి వచ్చే ప్రేక్షకులు వాహనాలు పార్కింగ్ చేయడానికి తగిన స్థలాలు ఏర్పాటు చేస్తూ ట్రాఫిక్‌కు సంభందించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు. బారికేడింగ్, టికెట్ ఉన్న ప్రేక్షకులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా వారికి కేటాయించిన గేట్లలో అనుమతించేలా చర్యలు చేపట్టాలన్నారు ముఖ్యమైన పాయింట్లలో ఏసిపి స్థాయి అధికారలను నియమించి, సిబ్బందికి సమయానికి ఆహారం అందేలా చూడమని సంబంధిత అధికారలును ఆదేశించారు. ఇదిలా ఉండగా క్రికెట్ జరిగే మైదానం చుట్టుపక్కల పరిసరర ప్రాంతాలలో అడ్వాన్స్ యాంటీ సాబోటేజ్ చెక్ టీమ్స్‌తో, కే 9 స్నిపర్ డాగ్స్, బాంబ్ డిటెక్షన్ బృందాలు విస్తృత తనిఖీలు చేస్తూ, మల్టీ లేయర్ భద్రతా ఏర్పాట్లు చేశారు

## సజ్జల, బుగ్గన, రోజా మాట్లాడే మాటలే గవర్నర్‌తో పలికించారు

### మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

గవర్నర్ ప్రసంగంలో ప్రభుత్వ ఆస్తవ్యస్త పాలన అనుభవ లేమి, ఆరాచకాలను కప్పి పుచ్చే ప్రయత్నం జరిగినట్టు కనిపించింది. ఈ ప్రభుత్వ ఆలోచన ధోరణిని గవర్నర్‌తో చెప్పి దాన్ని చట్టబద్ధం చేసుకునే ప్రయత్నంలా కనిపించిదని ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. సుప్రీంకోర్టు నాయ్యయమూర్తిగా సుదీర్ఘకాలం పనిచేసిన గవర్నర్ ఇమేజ్‌ను కూడా దృష్టిలో పెట్టుకొకుండా నిరంతరం సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రి బుగ్గన మాట్లాడే మాటలనే ఒక సంకలనం లా చేసి గవర్నర్‌ను స్పీకర్ ఛాంబర్‌లో వేచి ఉండేలా చేసి తమ నయంతృత్వాన్ని లెక్కలేనితనాన్ని మరోసారి చాటుకున్నారు. మొత్తంగా గవర్నర్ కూడా తనకు ఈ స్థాయికి దిగజారుస్తారని అనుకుని ఉంటే ఈ పదవి తీసుకుని ఉండేవారు కాదేమోనని అనిపించేలా వ్యవహరించారు అని పేర్కొన్నారు.



ఐజిబిసి విశాఖపట్నం చాప్టర్ చైర్మన్ డాక్టర్ ఎస్.విజయకుమార్ నుంచి విశాఖ డిఆర్ఎం అనూప్ సత్పతి సర్టిఫికేట్ స్వీకరిస్తున్న దృశ్యం (ప్రభాతవార్త, విశాఖపట్నం)

## ఘనంగా భరిణికం పరదేశిమాంబ అమ్మవారి పండుగ

పరవాడ, మార్చి 14, ప్రభాతవార్త



భరిణికం గ్రామ ప్రజల ఇలవేల్పు,కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి, భక్తుల పాలిట కొంగుబంగారం పరదేశిమాంబ పండుగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్ పూజ శేఖర్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సహాయసహకారాలతో అమ్మవారి ఆలయం ప్రత్యేకంగా పువ్వులతో అలంకరించారు. ఉదయం నుండే అమ్మవారి దర్శనాల కోసం ఆలయం వద్ద భక్తులు బారులు తీరి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంకు విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాదం, మజ్జిగను పలువురు దాతలు అందించారు.గ్రామం అంతటా రంగురంగుల విద్యుత్ దీప అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దారు. గ్రామంలో 3 రోజుల సంబరాలు నిర్వహించుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.అమ్మవారి పండుగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతులను సర్పంచ్ పూజ శేఖర్ అధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో డివార్మింగ్ కార్యక్రమం విజయవంతం

### డాక్టర్ రంజిత్



పరవాడ, మార్చి 14, ప్రభాతవార్త

మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు అందరికి డివార్మింగ్ మాత్రలు వేయించినట్లు పరవాడ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి రంజిత్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం వైద్య సిబ్బంది అందరు వివిధ పాఠశాలలు, కాలేజీలకు వేరుకుని అక్కడ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అయిన తరువాత డివార్మింగ్ మాత్రలు వేయించారు. పాఠశాలకు రాని విద్యార్థులకు, అనారోగ్యంతో ఉన్న విద్యార్థులకు మరోసారి ఈనెల 18న మరో మారు మాత్రలు వేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ కిషోర్ కుమార్, సిహెచ్ఓ అప్పన్న, సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగనవాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉషోదయ విద్యాసంస్థల్లో స్త్రీలకు ఉచిత యోగా శిక్షణ

చోడవరం, మార్చి 14, ప్రభాతవార్త



ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 14, 15, 16 తేదీలలో మూడు రోజులపాటు అనకాపల్లి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహణలో యోగ గురువు పుల్లేటి సతీష్ ఆధ్వర్యంలో పతంజలి యోగ శిక్షణ కేంద్రం ఉషోదయ విద్యా సంస్థలలో స్త్రీలకు ఉచిత యోగ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడా అధికారి నగిరెడ్డి సూర్యారావు తెలిపారు. కార్యక్రమంలో ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జెర్రిపోతుల రమణాజీ, టేబుల్ టెన్నిస్ కోచ్ అచ్యుత్ కుమార్ జిల్లా యూత్ సర్వీస్ మేనేజర్ నూకరాజు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షాకేంద్రంలో ఏర్పాట్లను తహాశీల్దారు తనిఖీ

రాజవొమ్మంగి, మార్చి 14, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఎపిగిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో 15 తేదీన జరిగే ఇంటర్ పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను రాజవొమ్మంగి తహాశీల్దారు వై.వి. సుబ్రమణ్యాచారి మంగళవారం తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను చీఫ్ ఎగ్జామినర్ ఆర్.విజయ్ మోహన్‌రావు అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సౌకర్యం, వైద్యశిబిరం, గదులు, సిసి కెమెరాల ఏర్పాట్లును చూశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్.విజయ్‌మోహన్‌రావు ఆయన వెంట ఉన్నారు.

## లింగంపేటలో శ్రీనూకాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ నేడు

గొలుగొండ మార్చి 14, ప్రభాతవార్త



మండలంలో లింగంపేట గ్రామంలో నూతనంగా పునర్ నిర్మాణం జరిగిన శ్రీనూకాలమ్మ అమ్మవారి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం చేపడుతున్నట్టు పూజారి గొలకొండ త్రీమూర్తులు తెలిపారు. సోమవారం నుంచి మూడు రోజులు పాటు నిర్వహిస్తు యజ్ఞ హోమాలు అనంతరం బుధవారం ఉదయం 9 గంటల 30 నిమిషాలకు విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. వేదపండితులు నిర్వహిస్తున్న హోమ కార్యక్రమం దిగ్విజయంగా సాగతుందన్నారు. బుధవారం ఉదయం వరకు జరుగు పూజలు అనంతరం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ఉంటుందన్నారు. ప్రజలు భారీ తరలివచ్చి మహోత్సవంలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం, కటాక్షం పొందాలని పూజారి కోరారు. అనంతరం ఆలయం వద్ధే భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశామన్నారు.

## ధ్యాన ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

జగదాంబ, మార్చి 14, ప్రభాతవార్త



జిల్లా కోర్టు దరి భానోజీనగర్లో వేంచేసియున్న శ్రీధ్యాన ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి ప్రతీకరమైన మంగళవారంను పురస్కరించుకుని ఆలయ అర్చకులు సత్యజగన్నాధశర్మసింధూరం తమలపాకులతో అర్చన ప్రత్యేకపూజలుపేరు గ్రోతనామాలతో నిర్వహించారు. తదుపరి భక్తులచే నిమ్మకాయల దీపాలను వెలిగించేసారు. అనంతరం ధూప దీపనైవేద్యం దివ్య మంగళహారతి మంత్రపుష్పం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ భక్తులు, పరిసరప్రాంతవాసులు పాల్గొన్నారు.

## జివిఎంసి పాఠశాల విద్యార్థులకు కళ్ళద్దాలు పంపిణీ

జగదాంబ, మార్చి 14, ప్రభాతవార్త




మల్కాపురం, శ్రీహరిపురం జివిఎంసి పాఠశాలలో చదువుతున్న 150 మంది విద్యారుధలకు, కళ్ళద్దాలు పంపిణీ చేశారు. గవర్నమెంట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెహిసిన్ స్కూల్ హెల్త్ ఐ కేర్ ప్రాజెక్టట సంస్థ, బాల ప్రాయంలో అంధత్వ నివాణ దిశగా కళ్ళద్దాల పంపిణీ చేసి వారికి సహాయాన్ని అందించాలన్న ఉద్దేశ్యంతో ఈ సేవా కార్యక్రమాన్ని విశాఖపట్నం ఎలక్ట్రికల్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, మట్టపల్లి హనుమంతరావు చేపట్టారు. కళ్ళద్దాల పంపిణీ కార్యక్రమానికి సహాయం అందించిన వారిలో రాజేష్‌జైన్, గుప్తా రవీంద్రబాబు రాకేష్‌జైన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితునికి టిడిపి నేతలు సహాయం

రాజవొమ్మంగి, మార్చి 14, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయతీ ఎ.కొత్తవీధి గ్రామానికి చెందిన బోనెం కామరాజు అనే గిరిజనుడుకి చెందిన తాటాకు యిల్లు ఆదివారం ఆకస్మిక అగ్నిప్రమాదంలో సర్వం కాలిపోయిన విషయం తెలిసిందే. మంగళవారం మండల టిడిపి అద్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఆద్వర్యంలో ప్రమాద బాదితునికి నగదు, బియ్యం, కూరగాయలు, బట్టలు, నిత్యావసర వస్తువులను అందించారు. ఈకార్యక్రమంలో గొల్లపూడి పెద్దిరాజు, జెట్టి మధు, దొడ్డంరెడ్డి చిన్నతల్లి, కిలాడి రాంబాబు, మరిచర్ల శ్రీనివాస్, దొడ్డంరెడ్డి శ్రీరాములు, బోనెం సత్యనారాయణ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెట్స్ విజేతలను సత్కరించిన కెఎన్ఆర్

గాజువాక, మార్చి 14, ప్రభాతవార్త



గాజువాక పాతకర్ణవానిపాలెం కిక్ బాక్సింగ్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కరణంరెడ్డి నరసింగరావు క్యాంపు కార్యాలయంలో జాతీయస్థాయి మాస్టర్ అథ్లెట్స్ విజేతలకు అభినందన సభ నిర్వహించారు. ముఖ్యఅతిధిగా కరణంరెడ్డి నర్సింగరావు, కోమటి




శ్రీనివాస్ పాల్గొని వారి చేతుల మీదుగా సర్టిఫికేట్, మెడల్స్ అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. నరసింగరావు మాట్లాడుతూ మార్చి నెలలో కోలకత్తాలో జరిగిన 42వ జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెట్స్ పోటీలలో ఆంధ్ర రాష్ట్రం నుంచి 65మంది క్రీడాకారులు పాల్గొనగా 48మంది క్రీడాకారులు గెలుపొందారని అన్నారు. ముప్పై ఏళ్ల నుండి 90 ఏళ్ల వయస్సువరకు చురుకుగా క్రీడల్లో పాల్గొని విజయం సాధించడం ఆదర్శనియమన్నారు. రాష్ట్ర మాస్టర్ అథ్లెట్స్ సంఘ సభ్యులు మంగ వరప్రసాద్, డాక్టర్ బాబూరావు అధ్యక్షతన అభినందన సభ జరిగింది. కార్యక్రమంలో వివిద జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులు, స్దానిక నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం

రాజవొమ్మంగి, మార్చి 14, ప్రభాతవార్త



మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవ కార్యక్రమం రాజవొమ్మంగి మండలంలో మూడు పిహెచ్‌సిల పరిధిలో నిర్వహించారు. రాజవొమ్మంగి పిహెచ్‌సి పరిధిలో 41 పాఠశాలల్లో 4,186 మంది విద్యార్థులకు 3,936 మందికి ఆల్బెండిజల్ మాత్రలను వేయించడం జరిగిందని డా.శ్రీదుర్గ తెలిపారు. 41 అంగన్‌వాడీ కేంద్రాల్లో 901 మందిలో 805 మంది చిన్నారులకు మాత్రలను వేయించారన్నారు. ఈకార్యక్రమంలో డా.లిఖిత, డా.శ్రీదుర్గ, సిహెచ్‌ఓ పద్మావతి, యంపిహెచ్ఇఓ గొడుగు నాగవాసు, హెచ్‌విలు రమాబాయి, లక్ష్మమ్మ, హెల్త్‌సూపర్‌వైజర్‌సుధాకర్ ఎఎన్ఎమ్‌లు, ఆశవర్కర్లుపాల్గొన్నారు. లాగరాయి పిహెచ్‌సి పరిధిలో 22 పాఠశాలల్లో 743 మందికి 578మంది, 22 అంగన్వడీ కేంద్రాల్లో 513మందిలో 481 మందికి మాత్రలను వేసుకోవడం జరిగిందని డా.ఉషశ్రీ, డా.వై.రవీంద్ర తెలిపారు. ఈకార్యక్రమంలో సిహెచ్‌ఓ దైవకృపాచార్యులు, హెచ్‌వి చిన్నయ్యమ్మ, రామిరెడ్డి, ఎఎన్ఎమ్‌లు, ఆశవర్కర్లు విధులను నిర్వహించారు. జెడ్డంగి పిహెచ్‌సి పరిధిలో 32 పాఠశాలలు, 5 హాస్టల్స్, 41 అంగన్‌వాడీ కేంద్రాల్లో 2631 మంది పిల్లలకు 2437 మందికి మాత్రలను వేయించామని డా.యామిని ప్రియదర్శిని తెలిపారు. ఈకార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, హెచ్ వి బి.వి.రమణ, కోసూరి లక్ష్మణరావు, శ్యాముల్, ఎఎన్ఎమ్‌లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## వార్తల సేకరణలో జాగ్రత్తలను పాటించాలి

### గౌరవ అధ్యక్షులు టి.వీర్రాజు, పి.వెంకటేశ్వరరావు



రాజవొమ్మంగి, మార్చి 14, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల ప్రెస్‌క్లబ్ నెలవారీ సమావేశం మంగళవారం రాజవొమ్మంగిలో అద్యక్షులు గొల్లపల్లి బాలరాజు అద్యక్షతన జరిగింది. వార్తలు సేకరణలో జాగ్రత్తలను పాటించాలని మండల అల్లూరి ప్రెస్ క్లబ్ గౌరవ అద్యక్షులు టి.వీర్రాజు, పి.వెంకటేశ్వరరావులు సూచించారు. జర్నలిస్టుల ఆరోగ్య భీమా, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణంపై చర్చించి తీర్మానాన్ని సెక్రటరీ పుట్టా రామరాజు నమోదు చేసారు. ప్రెస్‌క్లబ్ ఫ్లెక్స్‌ను ఉపాద్యక్షులు కూర్మాసుల శివప్రసాద్, గౌరవ అద్యక్షులు ఇరువురు ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ లక్ష్మణ్, జాయింట్ ట్రెజరర్ సత్తిబాబు, అరిపాక సూరిబాబు, సోమిరెడ్డి రాజు, ఈకా శ్రీనివాస్, కూర్మాసుల కృష్ణ, తాటితూరి వినీత్, బొడారపు శ్రీనివాస్, ఆలీ, బ్రహ్మాజీ, యొజ్జు గౌరీశంకర్, దుర్గబాబు పాల్గొన్నారు.

## ఫ్యాన్సీ నెంబర్లు వేసుకుని తిరుగుతున్న 41 వాహనాలపై కేసుల నమోదు

మాధవధార, మార్చి 14 ప్రభాతవార్త



నేడు మద్దిలపాలెం, అగనంపూడి టోల్‌గేట్ వద్ద పలు ప్రాంతాల్లో ఫ్యాన్సీ నెంబర్ ప్లేట్లతో తిరుగుతున్న 41 వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ ప్రత్యేక తనిఖీల్లో ఎఎంవిఐలు ఎంఎస్ వి ప్రకాష్‌రావు, వై.లలిత పాల్గొన్నారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. హై సెక్యూరిటీ ప్లేటు బుక్ చేసుకోవడానికి మా వెబ్ సైటుకు వెళ్లి స్లాట్‌ను నాలుగు చక్రాల వాహనాన్నికి రూ.620, ద్విచక్ర వాహనానికి రూ.245లు రుసుము చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్న రోజు హై సెక్యూరిటీ ఆఫీస్ వద్ద ప్లేట్లను బిగించుకోవలసిందిగా ఉప రవాణా కమిషనర్ రాజారత్నం తెలిపారు.

## ప్రతీ విద్యార్థికి నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలి

- నక్కపల్లిలో ఘనంగా డీ వార్మింగ్ డే
- 14634 మంది విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ
- ఎంపిడిఓ సహా విద్యా, వైద్య విభాగం అధికారుల సుడిగాలి పర్యటన

నక్కపల్లి, మార్చి 14 ప్రభాతవార్త



నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపీడీవో డి.సీతారామరాజు ఆధ్వర్యంలో మండల ఈఓపిఆర్డీ, విద్య, వైద్య ఆరోగ్య, ఐసిడిఎస్ తదితర విభాగాల అధికారులు మంగళవారం నాడు మండల వ్యాప్తంగా గల పాఠశాలలో విస్తృతంగా పర్యటించి ఆయా పాఠశాలల విద్యార్థులకు నులి పురుగుతల నివారణ మాత్రలు పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన, ఈఓపిఆర్టీ పి.వెంకట నారాయణ, గొడిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.కిషోర్ కుమార్ సహా వైద్య సిబ్బంది, కార్యకర్తలతో దేవవరంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, గొడిచెర్లలో గల ఎంపీపీ పాఠశాలకు తరలివెళ్లి అక్కడి విద్యార్థులు ఇచ్చే



డీ వార్మింగ్ (అల్బెండజోల్) మాత్రలను వేయించారు. ఆ తర్వాత ఎంపీడీవో సీతారామరాజు డొంకాడ లోగల ఐసిడిఎస్ కేంద్రానికి వెళ్లి అక్కడి పిల్లలచే డి వార్మింగ్ మాత్రలను వేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత జెడ్పీ ఉన్నత పాఠశాలలు సహా కేజీబీవీ ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల రెసిడెన్షియల్ ప్రైవేట్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో డి వార్మింగ్ మాత్రల పంపిణీ తీరుతెన్నులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాల్‌లు సహా అన్ని అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు మాత్రల పంపిణీ విషయమై కీలక భూమిక పోషించాలని ఎంపిడీవో సీతారామరాజు ముందస్తుగా ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. డి వార్మింగ్ డేను పురస్కరించుకుని మండల



వ్యాప్తంగా అన్ని విద్యాలయాల్లో 15374 మంది విద్యార్థులకు గాను ఈ ఒక్క రోజు 14634 మందికి డీ వార్మింగ్ ట్యాబ్లెట్లను అందజేసినట్లు ఎంపీడీవో సీతారామరాజు స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆయన మండలంలోని విద్య వైద్య ఆరోగ్య, ఐసిడిఎస్ విభాగాల అధికారాలతో సుడిగాలి పర్యటన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సహా ఎఎన్ఎంలు ఆశ కార్యకర్తలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు మహిళా పోలీస్ సిబ్బంది సమన్వయంతో మధ్యాహ్నం ఎండిఎం నిర్వహణ అనంతరం 30ని.ల తర్వాత 12.30నుంచి 2.30 గం.ల లోపల విద్యార్థులకు టాబ్లెట్ అందించాలని ఎంపీడీవో ఆదేశించారు. అలాగే ఏదైనా విద్యార్థులకు వాంతులు, విరేచనాలు, రొంప, దగ్గు, తదితర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఈ ట్యాబ్లెట్లను పంపిణీ చేయరాదని ఆయన సూచించారు. అనారోగ్య సమస్యల కారణంగా ట్యాబ్లెట్లను పంపిణీ చేయని యెడల అటువంటి విద్యార్థులందరికీ ఈనెల 18వ తేదీ లోపల డి వార్మింగ్ మాత్రలను వేయించాలని ఆయన ఆదేశించారు.

## పరీక్షలలో విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

### ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్

పాయకరావుపేట, మార్చి 14 ప్రభాతవార్త



పాయకరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 15 నుంచి 29వ తేదీ వరకూ జరగనున్నట్లుకళాశాల ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్ మంగళవారం తెలియజేశారు. ఇంటర్మీడియట్ పరీక్షాకేంద్రం 02252 గుర్తింపు సంఖ్యనందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు 394 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 487 మంది ఈ పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పరీక్షాకేంద్రంలో అన్నివసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని సెల్‌ఫోన్‌లతో ప్రవేశం లేదన్నారు. నిర్ణీతపరీక్షాసమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్షాకేంద్రంలోనికి ప్రవేశం లేదన్నారు. ఎలక్ట్రానిక్ సంబందించిన ఏవస్తువులను ప్రవేశంలేదన్నారు. ఇక్కడ సెంటర్‌కు 144 సెక్షన్ నిబంధనల ప్రకారం అమలులో ఉంటుందని ఫ్రిన్సిఫాల్ ప్రేమ్‌కుమార్ ఈ సంధర్భంగా తెలియజేశారు.

## జస్టిస్ ఫర్ నాగేంద్ర పేరుతో ఉద్యమం

### సుప్రీంకోర్టు న్యాయవాది కృష్ణస్వరూప్



పాయకరావుపేట, మార్చి 14 ప్రభాతవార్త

జస్టిస్‌ఫర్ నాగేంద్ర పేరుతో ఉద్యమం చేపట్టనున్నట్లు దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు సుప్రీంకోర్టు న్యాయవాది కృష్ణ స్వరూప్ తెలిపారు. అనకాపల్లి జిల్లా పిఎల్‌పురం గ్రామంలో దళిత యువకుడు నాగేంద్ర హత్యకేసులో ఇటు పోలీసులు అటు ప్రభుత్వంపై పోరాటం చేసి ఇంకా ఈ కేసులో అనుమానితులుగా ఉన్న నిందుతుల్ని కష్టడీలోనికి తీసుకోవడంతో పాటు ప్రభుత్వపరంగా దళిత యువకుడు నాగేంద్రకు నష్టపరిహారం వచ్చేవరకూ పోరాటం చేస్తానని అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని కృష్ణస్వరూప్ పేర్కొన్నారు. దళిత బహుజన పార్టీ అలాగే దళితసంఘాలు, వామపక్షాలు డిమాండ్లతో పోలీసులు దిగివచ్చి ఎస్సీ, ఎస్టీ చట్టం 2015 120బి సెక్షన్ కిందకూడా ఎఫ్ఐఆర్‌లో కేసు నమోదుచేసి దీనికి సంబందించిన మెమోను కోర్టువిచారణకు అధికారులకు అందచేసారని తెలిపారు. ప్రభుత్వపరంగా దళితయువకుడు నాగేంద్రకు నష్టపరిహారం ఇచ్చేందుకు జిల్లాకలెక్టర్‌ను డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు.

## చినదొడ్డిగల్లు గ్రామంలో ఇందూధర్మ ప్రచారం

నక్కపల్లి, మార్చి 14 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు గ్రామంలో త్రైతసిద్ధాంతం ప్రబోధసేవాసమితి ఇందూజ్ఞాన వేదిక రాజమండ్రి కమిటీవారి ఆధ్వర్యంలో త్రైతసిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. త్రిమత ఏకైక గురువు తెలుగు బుక్‌ఆఫ్ రికార్డ్సు అవార్డుగ్రహీత ప్రబోధానంద యోగీశ్వరులవారు రచించిన ఆధ్యాత్మిక త్రైతసిద్ధాంత గ్రంధాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అనుమూడు ఆత్మల వివరాలను తెలియచేయడం వలన మధ్యాత్మ ఆరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుందని తెలిపారు. అదే త్రైతసిద్ధాంతం ముఖ్యఉద్దేశ్యం అని తెలిపారు. భగవద్గీతలో పురుషోత్తమప్రాప్తి యోగ అధ్యాయంలో 16, 17 శ్లోకాలు త్రైతసిద్ధాంత భగవద్గీత జ్ఞానం ద్వారా సమాజంలో ఉన్న కులమతాలను రూపు మాపడానికి ప్రజల మద్యలో ఉన్న అసమానతలను తొలగించడానికి సర్వమతాలకు దేవుడు ఒక్కడేనని ప్రజలలో దైవభక్తిని పెంపొందించడానికి దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం ప్రబోధసేవా సమితి ఇందూ జ్ఞానవేదిక రాజమండ్రి కమిటీ ఉపాధ్యక్షులు సభ్యులు శాంతరాజు, నాగేశ్వరరావు, సోమినాయుడు, శ్రీనివాసు, సత్యవతి, రమాదేవి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## శ్రీశంకరజయేంద్ర సరస్వతి స్వామీజీకి స్వర్ణపుష్పాలతో పాదాభిషేకం చేసిన కెఆర్‌జిశర్మ

పాయకరావుపేట, మార్చి 14 ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీకంచికామకోటి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీశంకర జయేంద్రసరస్వతిస్వామీజీకి స్థానిక బృందావనంలోగల తెలుగు పండితులు ప్రముఖ సినీరచయిత కలగరామజోగిశర్మ తన ఇంటివద్ద స్వామీజీకి మంగళవారం సాయంత్రం స్వర్ణపుష్పాలు పువ్వులతో కుటుంభసమేతంగా పాదాభిషేకం నిర్వహించారు. వేదపండితుల మధ్య అంగరంగ వైభవంగా పాదాభిషేకం జరిపారు. ఈ కార్యక్రమంలో తుని తపోవనం సచ్చిదానంత సరస్వతి స్వామీజీ కూడా శంకరజయేంద్ర సరస్వతిస్వామీజీతో కలిసి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరజయేంద్ర స్వామీజీ పాదాభిషేకం నిర్వహించిన శర్మకు ఒక ప్రత్యేక దండ పోటోలు బహూకరించారు. అదేవిధంగా తెలుగు పండితులు కవి రచయితగా పేరుపొందిన కెఆర్‌జె శర్మ కదంబం పేరుతో అనేక కవితలు అలాగే తపోవనం సచ్చిదానంద సరస్వతి స్వామీజీ చరిత్రగురించి వ్రాసిన పుస్తకాన్ని స్వామీజీకి అందజేశారు. అంతకుముందు శర్మ ఇంటికి వచ్చిన స్వామీజీకి భక్తులు పాదాలకు పువ్వులుచల్లి ఆహ్వానించారు. స్వామీజీని దర్శించుకున్న భక్తులకు స్వామీజీ ఆశీర్వచనాలు అందజేశారు. స్వామిరాకతో భక్తులు ఆనందంతో ఉప్పొంగిపోయారు.

## సింగంపల్లికి చెందిన శిశువు మృతి

### రెండు రోజుల్లో రెండో శిశుమరణం

రాజవొమ్మంగి, మార్చి 14, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో రెండు రోజుల్లో రెండు గిరిజన శిశుమరణాలు జరిగాయి. 13 తేదీన తంటికొండ పంచాయతీ సింగంపల్లి గ్రామానికి చెందిన కేళెల బుల్లమ్మ అనే గిరిజన మహిళ జన్మనిచ్చిన మూడు నెలల 15రోజుల ఆడశిశువుకి అస్వస్థత చేయడంతో రాజవొమ్మంగి పిహెచ్‌సి కి తీసుకుని వచ్చారు. శిశువు శ్వాస తీసుకోవడం ఇబ్బందితో బాటు ఏడుపుకూడా లేదని ఆక్సిజన్ శాతం తక్కువగా ఉండటంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి రిఫర్ చేసినట్లు డా.లిఖిత తెలిపారు. 13 తేదీ రాత్రి 8.30 నిమిషాలకు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆడశిశువు చనిపోయింది. శిశువు బరువు తక్కువగా పుట్టడంతో బాటు ఎదుగుదల లేదని డా.లిఖిత ప్రభాతవార్తకు పోన్‌లో వివరణ ఇచ్చారు. కేళెల బుల్లమ్మ గత ఏడాది నవంబరు 29 తేదీన కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపురేషన్ చేయగా 1.800 కిలోలు బరువుతో ఆడశిశువు పుట్టింది, దూసరపాము గ్రామానికి చెందిన చిట్టోజు దీనాకుమారి జన్మనిచ్చిన మూడు నెలల ఆడశిశువు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ మరణించిన విషయం తెలిసిందే.

## వాహనాల వేలం

పాయకరావుపేట రూరల్, మార్చి 14 ప్రభాతవార్త

నాటుసారా దాడుల్లో సీజ్‌చేసిన వాహనాలను ఈనెల 17వ తేదీన వేలం వేయనున్నట్లు పాయకరావుపేట స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో సిఐ తేజోవెంకటకుమార్ మంగళవారం తెలియజేశారు. పలు ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన వాహనాలను నిభందనల ప్రకారం అనకాపల్లి స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో ఈవేలం పాట జరగనున్నట్లు తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలచినవారు 16వ తేదీలోపు ధరావత్తు చెల్లించి పాయకరావుపేట స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరోస్టేషన్‌వద్ద వారిపేర్లు నమోదుచేయించుకోవాలన్నారు. వేలంపాటలో పాల్గొనదలచినవారు వాహనాల ఖరీదుతో పాటు జిఎస్‌టి తప్పకుండా చెల్లించాలని వేలంపాట నియమ నిబందనలను సిఐ తేజోవెంకటకుమార్ తెలియచేసారు.

## జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం

### డౌనూరు, యు.చీడిపాలెంలో విద్యార్థులకు మాత్రలు అందజేత

కొయ్యూరు, మార్చి 14, ప్రభాతవార్త



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సంధర్భంగా మంగళవారం మండలంలోని డౌనూరు, యు.చీడిపాలెం గిరిజనసంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగుల నివారణా మాత్రలు అందించారు. డౌనూరులో ఆశ్రమ పాఠశాలలో ఎంపిడిఓ మేరీరోజ్, డౌనూరు పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.లలిత, హెచ్‌ఎం ప్రభుదాస్, హెచ్‌డబ్ల్యుఓ హరిదేవ్, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది విద్యార్థులకు మాత్రలు వేశారు. ఎంపిడిఓ మేరీరోజ్ మాట్లాడుతూ-ప్రతీఒక్కరూ పరిసరాల పరిశుత్రగా ఉంచుకోవాలని, చేతులు కడుక్కునిమాత్రమే భోజనంచేయాలని కోరారు. డా.లలిత మాట్లాడుతూ నులిపురుగుల మాత్రలు మింగడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. యు.చీడిపాలెంలో



ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం మిరియాల రాజుబాబు, హెచ్‌వి విజయలక్ష్మి, గంగరాజు, యు.చీడిపాలెం పిహెచ్‌సివైద్యసిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు కలిసి విద్యార్థులచే నులిపురుగుల నివారణామాత్రలు మింగించారు. అటుపై ఈ మాత్రలు మింగడంవలన కలిగే ప్రయోజనాలను వివరించి, పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు.

# బల్క్ డ్రగ్ పార్క్‌కు వేయి కోట్ల సాయం

5వ పేజీ తరువాయి

బల్క్ డ్రగ్ పార్క్‌లో ఏర్పాటయ్యే ఫార్మా పరిశ్రమలకు ఫార్వర్డ్, బాక్‌వార్డ్ లింకెజీతో మద్దతుతో కనెక్టివిటీని కల్పించే అవకాశాల ప్రాతిపదికపైనే వాటిని ఏ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలో నిర్ణయం జరిగిందని మంత్రి తెలిపారు.

### కర్నూలు కేన్సర్ ఆసుపత్రికి 72 కోట్లు

కర్నూలు మెడికల్ కాలేజీలో రాష్ట్ర ప్రభుత్వం 120కోట్ల రూపాలతో ఏర్పాటు చేస్తున్న కేన్సర్ ఇనిస్టిట్యూట్ కోసం కపేంద్రం తనవాట కింద 72కోట్ల రూపాయలు భరిసు_్తన్నట్లు ఆరోగ్య శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ మంగళవారం రాజ్యసభకు తెలిపారు. విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిసు్తూ కేన్సర్ చికిత్స కోసం దేశ వ్యాప్తంగా 19రాష్ట్రాలలో కేన్సర్ ఇనిస్టిట్యూట్ లు, 20టెరిషియరీ కేర్ కేన్సర్ సెంటర్లు నెలకొల్పాలన్న నిర్ణయంలో భాగంగానే కర్నూలు మెడికల్ కాలేజీలో రాష్ట్ర స్థాయి కేన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపినట్లు పేర్కొనా_్నరు.కేన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు కోసం కర్నూలు మెడికల్ కాలేజీకి ఇప్పటి వరకు 54కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. అలాగే మంగళగిరి ఎయిమ్స్‌లో కేన్సర్ చికిత్సలో భాగంగా సర్జికల్ ఆంకాలజీ, రేడియో థెరఫీ సేవలను 2021 లోనే ప్రారంభించగా ఎయిమ్స్ లోని మెడికల్, సర్జికల్ స్పెషలిసుటలు అందరూ కేన్సర్ చికిత్స అందిసు_్తన్నారని మంత్రి వెల్లడించారు.

# ఎం.భీమవరం యు.చీడిపాలెంలో 'ఇదేమి ఖర్మ రాష్ట్రానికి'

కొయ్యూరు, మార్చి14, ప్రభాతవార్త



ఈనెల24న మండలంలోని మారుమూల ఎం.భీమవరం, యు.చీడిపాలెం పంచాయితీల్లో ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించనున్నట్లు టిడిపి మండలప్రధానకార్యదర్శి తోటదొరబాబు ఒకప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పాడేరుమాజీఎమ్మెల్యే, టిడిపినియోజకవర్గ ఇన్‌ఛార్జి గిడ్డిఈశ్వరి ముఖ్యఅతిథిగా హాజరవనున్నట్లు వివరించారు. కావున ఈ కార్యక్రమానికి మండలంలోని టిడిపినేతలు, కార్యకర్తలు, సర్పంచులు, అభిమానులు, బూత్ కన్వీనర్లు, సేవామిత్రలు, మాజీఎంపిటిసిలు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని దొరబాబు కోరారు.

# సర్వం కోల్పోయారు.. చేతనైన సాయమందించండి

## కొత్తపల్లి అగ్నిబాధితులను పరామర్శించిన ఎఎంసి చైర్మన్, జెడ్పీటిసి

కొయ్యూరు, మార్చి 14, ప్రభాతవార్త



అగ్నిప్రమాదంలో సర్వంకోల్పోయి సాయంకోసం ఎదురుచూస్తున్న అగ్నిబాధితులకు దాతలు ముందుకొచ్చి చేతనైన సాయంచేయాలంటూ చింతపల్లి ఎఎంసిచైర్మన్ రాజులమ్మ, జెడ్పీటిసి వారానూకరాజు కోరారు. మండలంలోని అంతాడపంచాయితీ, కొత్తపల్లిలో శనివారంరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో గ్రామానికిచెందిన మూడుకుటుంబాలకు చెందిన తాటాకు ఇళ్లు పూర్తిగా అగ్నికి ఆహుతై ఆ మూడుకుటుంబాలు సర్వంకోల్పోయిన సంగతి విధితమే. ఈమేరకు మగళవారం ఎఎంసిచైర్మన్ రాజులమ్మ, జెడ్పీటిసి వారానూకరాజు,డౌనూరు ఎంపిటిసి బిడిజనఅప్పారావు, స్థానిక సర్పంచ్ సుర్లచంద్రరావు, వైసిపిమండల ఎస్టీసెల్ అధ్యక్షుడు గంగాధర్, సిపిఐ మండలకార్యదర్శి ఇరువాడదేముడు తదితరులు పరామర్శించి బాధితకుటుంబాలకు బియ్యం ఇతర నిత్యావసరసరుకులు, చీరలు అందించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ వారు ఇలా అన్నారు. బాధితులకు ప్రభుత్వం నుండి సాయమందేలా తమవంత కృషిచేస్తామని హామీఇచ్చారు. కార్యక్రమంలో బాధితులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

గొలుగొండ మార్చి 14, ప్రభాతవార్త

ఇంటర్ మెదటి రెండవ సంవత్సం పబ్లిక్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. కృష్ణాదేవిపేట జూనియర్ కళాశాల పరిక్షా కేంద్రంగా మూడు ప్రభుత్వ, ఒకటి ప్రవేటు కళాశాల విద్యార్థులు పరిక్షలకు హాజరుకానున్నారు. గొలుగొండ గురుకుల కళాశాల, కస్తూరిభా పాఠశాల, కృష్ణాదేవిపేట కళాశాలతో పాటు, ఎఎల్‌పురంలో ఉన్న ప్రైవేటు కళాశాలల నుంచి విద్యార్థినీ విధ్యార్థులు హాజరు కానున్నారు. పరిక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశారు. కృష్ణాదేవిపేట పోలీసులు గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు. విధ్యార్థులు సమయానికి పరిక్షాకేంద్రంకు చేరుకోవాలని ఉంది. కేజీబీవి నుండి ఇంటర్ మెదటి సంవత్సరం విద్యార్థులు 37, రెండవ సంవత్సరం విద్యార్థులు 38మంది హాజరవుతున్నట్లు ప్రత్యేక అధికారి గుడ్ల సుద తెలిపారు. మెత్తం విధ్యార్థులు 480మంది పరీక్షలు హాజరవుతున్నారు.

# పక్కా ప్రణాళికలతో ఇంటర్మీడియట్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

ఈనెల 15న బుధవారం నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తర్వగా బయలుదేరి సమయానికి ముందే పరీక్షా కేంద్రం చేరుకొని జిల్లాకు మంచి పేరు తెచ్చేలా బాగా చదివి పరీక్షలు వ్రాయాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. పక్కా ప్రణాళికలతో పరీక్షలు నిర్వహించాలనీ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు జిరాక్స్ సెంటర్ల మూసివేత చుట్టుపక్కల 144 సెక్షన్ అమలు ఉంటుందని పరీక్షల సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తాగునీరు వంటివి ఏర్పాటు అవసరమున్న చోట బస్సు సౌకర్యం వంటివి కల్పించామని విద్యార్థులు చిన్న పోరపాట్లు కూడా చేయరాదని సూచించారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ గెడ్జెట్స్ లోపలికి అనుమతి ఉండదని జిల్లాలో పరీక్ష రాసే విద్యార్థులు అందరూ ఈ విషయాన్ని గమనించాలి అని తెలిపారు. పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.

# బంగారమ్మ పేటలోని 70 ఎకరాల్లో జీడితోటకు వేలం పాట

## రూ.10.70 లక్షలకు కొవిరి రమణకు పాట ఖరారు

నక్కపల్లి, మార్చి 14 ప్రభాతవార్త

మండలంలోని బంగారంపేట గ్రామంలో గల 70 ఎకరాలు ప్రభుత్వ భూముల్లో ఉన్న జీడి తోటకు నర్సీపట్నం ఆర్డీఒ జయరాం సమక్షంలో స్థానిక ఇన్‌చార్జి తహాశీల్దార్ ఎం.నీరజ సహా రెవెన్యూ సిబ్బంది ఇక్కడ తహాశీల్దార్ కార్యాలయంలో మంగళవారం వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో పాల్గొన్న పలు ప్రాంతాలకు చెందిన జీడి మామిడి రైతులు విపరీతమైన పోటీ పడినప్పటికీ, బంగారం పేట మత్స్యకార సొసైటీ ప్రతినిధి కొవిరి రమణ ఉద్యాన వన శాఖ అధికారులు నిర్ణయించిన ధరకు మించి 10.70 లక్షల రూపాయలకు వేలంలో పాడటంతో అతనికి ఈ ఏడాది జీడిపిక్కలు తీసుకోవడానికి రెవెన్యూ అధికారులు పాటను ఖరారు చేశారు. బంగారమ్మ పేటలో గల 195, 196, 197 సర్వే నెంబర్లలో గల 70 ఎకరాల ప్రభుత్వ గయాల్ భూములో ఉన్న జీడితోటలో ఉన్న జీడి పిక్కల ఫలసాయం తీసుకోవడానికి ప్రతీ ఏటా ప్రభుత్వం వేలం పాట నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఒక్క ఏడాది 70 ఎకరాల్లో గల భూములోల జీడిపిక్కల ఫలసాయం తీసుకోవడానికి ఉద్యానవన శాఖ అధికారులు 3.43 లక్షల రూపాయలు ధర నిర్ణయించగా దాన్ని అధిగమించి పాటలో పాల్గొన్న మత్స్యకార సొసైటీ ప్రతినిధి కొవిరి రమణ 7.27 లక్షల రూపాయలు అధిక ధరకు వేలం పాటను పాడడంతో ఈ ఏడాది ఫలసాయాన్ని అతనికి ఖరారు చేసినట్లు నర్సీపట్నం ఆర్డీవో జయరాం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహాశీల్దార్ నీరజ, ఇన్‌చార్జి హెచ్ డిటి అశోక్ కుమార్, ఆ గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉర్రూతలూగించిన స్వరబ్రహ్మ గీతాల సంగీత విభావరి

## గాయకుడు అప్పలరాజుకు స్వరకళా పురస్కారం

జగదాంబ, మార్చి 14, ప్రభాతవార్త



ఘంటసాల స్పోర్ట్స్ అండ్‌కల్చరల్ అసోసియేషన్, అమ్మాజమ్మ సూర్యప్రకాశరావు మెమోరియల్స్ సంయుక్త ఆద్వర్యంలో స్వరబ్రహ్మ కెవి మహాదేవన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర గాయకులు సంక్షేమ సంఘం ఆధ్యక్షుడు జామి వివ అప్పలరాజును అతిధులు స్వరకళాపురస్కారంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆత్రేయ స్మారకకళాపీఠం ప్రధానకార్యదర్శి గంటామురళీధర్ మాట్లాడుతూ జామి శివఅప్పలరాజు కళాకారుల అభ్యున్నతికోసం నిర్విరామంగా కృషిచేస్తున్నారన్నారు. తన సొంత నిధులను వెచ్చించి కళాకారులకోసం పాటుపడుతున్నారని కొనియాడారు.అప్పలరాజు కళాకారులందిరికోసం జీవిత బీమా చేయడంతో పాటు అనారోగ్యసమస్యలుఎదురైతే ఇబ్బందులు పడకుండా హెల్త్‌కార్డులను కూడా చేయించారన్నారు. అంతేకాకుండా ఇబ్బందులు పడుతున్న కళాకారులను సైతం చేయూతనిస్తున్నారు. అటువంటి అప్పలరాజుకు గుర్తింపుగా ఆత్మీయ సత్కారం అందచేయడం హర్షనీయమని ఘంటసాల స్పోర్ట్స్ అండ్‌కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు చెన్నా తిరుమలరావును అభినందించారు. చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ సంగీతానికి ఎల్లలు లేవని నిరూపించిన గొప్ప సంగీత సృష్టికర్త కెవి మహాదేవన్ అని అభివర్ణించారు. మహాదేవన్ స్వరపరిచిన చిత్రగీతాలతో సంగీత విభావరిలో సింగర్‌రాజు,రమణి పాడిన తలకు నీల్లునుకొని, మహమ్మద్‌ఖాన్ గీత పాడినపగటికలలు కంటున్న, మధు, లయ పాడినసరిగమ స్వర బొమ్మిడి సత్యనారాయణ, లిఖిత పాడిన చెంగూ చెంగూ ముద్దాడంగా, పెమ్మరాజురామ్, సిరిరాజేశ్వరి పాడిన నువ్వు నేను ఏకమైనాము, రామకృష్ణ, జాస్మిన్‌పాడినవయసే ఒక పూలతోట, అమ్మాజీరావు,నాగలక్ష్మి పాడిన బుగ్గ గిల్లగానేసరిపోయింద, భయ్యాశ్రీనివాస్, రామినిపాడిన సుప్రభాత సుందరీనివు తదితరగాయనీ గాయకులు ఆలపించిన మధుర గీతాలు అందిరిని అలరించాయి. ఈ కార్య క్రమంలో కళారంగ ప్రతినిధులు ఫణిస్వామి. విఎం గోపాలరావు,పి.శ్యామ్‌సుందర్, సన్‌మూర్తి, పీలా నీలాతిలక్, ఎంటిఆర్ త్రినాథ్,జెఎంఆర్ నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నులిపురుగు మాత్రలు సరఫరా

రంపచోడవరం మార్చి 14 ప్రభాతవార్త



రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో 11 మండలాలలోని ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు గల బాల బాలికలు అందరికీ నులిపురుగు మాత్రలు సరఫరా చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో నులిపురుగుల మాత్రలు పంపిణీ ప్రారంభోత్సవానికి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే ముఖ్య అతిథిగా హాజరై బాలికలకు ప్రాజెక్ట్ అధికారి చేతులు మీదుగా అందజేసి మింగించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 14న జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధం గా ఒక సంవత్సరం వయసు నుండి 19 సంవత్సరాల వయసు గల బాలబాలికలకు ఏజెన్సీలోని అంగన్వాడీ కేంద్రాలు, ఆశ్రమ పాఠశాలలు, మండల పరిషత్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో చదువుతున్న విద్యార్థులకు 400 ఆల్బెండో జోల్ మాత్రలు భోజనం చేయించిన తర్వాత విద్యార్థులకు చప్పరించి మింగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అదేవిధంగా బడి బయట ఉన్న బాలబాలికల కూడా ఈ మాత్రలు సరఫరా చేయాలని ఆయన అన్నారు. ఈ మాత్రలు వేసుకోవడం వలన కడుపులో ఉన్న నులిపురుగులు చనిపోయి రక్తహీనత లేకుండా మంచి ఆరోగ్యకరంగా ఉంటారని ఆయన అన్నారు. అదేవిధంగా ఈ మాత్రలు వేసుకోవడం వలన పోషణ ఆహార లోపాలు నివారించుకోవచ్చని ఆయన అన్నారు. ఏజెన్సీలోని ఈ మాత్రలు వేసే ముందు పిల్లలు భోజనం చేసింది లేనిది తెలుసుకొని భోజనం చేసిన అనంతరమే ఈ మాత్రలు వేయించాలని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని పెద్దలు చిన్నపిల్లలు చేతి గోర్లు శుభ్రం చేసుకోవటం, శుభ్రమైన నీటిని తాగటం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, వండిన పదార్థాలు ఎప్పటికప్పుడు మూతలు వేయటం, బయట తిరిగేటప్పుడు చెప్పులు, బూట్లు ధరించడం, కూరగాయలు పండ్లు శుభ్రమైన నీటితో శుభ్రం చేయటం ఎప్పటికప్పుడు సబ్బుతో చేతులు శుభ్రపరచుకోవడం, బయట మల విసర్జన చేయకుండా మరుగుదొడ్లను ఉపయోగించే విధంగా అవగాహన కల్పించే బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని ఆయన అన్నారు. అదేవిధంగా కోవిడ్ నిబంధనలు పాటించడం, అత్యవసర సేవల కోసం 108 104లకు సంప్రదించే విధంగా తగుచర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఎం అండ్ ఓ డాక్టర్ అనూష, డా.నరేష్, డివిజనల్ పంచాయితీ అధికారి శ్రీని వాసరావు, ఎంపీడీవో ఎం.వి.ఆర్ కుమార్ బాబు, మలేరియా అధికారి రామకృష్ణ, ఎంపిహెచ్‌ఓలు పీటర్, సంతోష్ రాజ్, హెవి సీతాయమ్మ, ఏఎన్ఎంలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విపత్తుల సంభవించినప్పుడు ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాలి

రంపచోడవరం మార్చి 14 ప్రభాతవార్త



రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని 11 మండలాలలో విపత్తుల సంభవించినప్పుడు వెంటనే తగు చర్యలు తీసుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని రంపచోడవరం ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి జనరల్ సిహెచ్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్ సమావేశపు హాలులో 11 మండలాలకు సంబంధించిన వందమంది వాలంటరీలతో విపత్తులు సంభవించినప్పుడు సకాలంలో సహాయక చర్యలు తీసుకునే విధంగా ఆపదమిత్రా శిక్షణ కార్యక్రమానికి రంపచోడవరం ఏపీ జనరల్ సిహెచ్ శ్రీనివాసరావు, రంపచోడవరం మండల అధ్యక్షురాలు బంధం శ్రీదేవి, జడ్పిటిసి సభ్యురాలు పండ వెంకటలక్ష్మి, రంపచోడవరం సర్పంచ్ ఎం.బొజ్జయ్య ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజలన చేశారు. ఈ సందర్భంగా ఏపీవో జనరల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విపత్తుల నిర్వహణ శిక్షణ కార్యక్రమం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ వారి ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 11 మండలాలలో విపత్తులు సంభవించినప్పుడు వెంటనే తగు చర్యలు తీసుకొనుటకై ఒక్కొక్క పంచాయితీ నుండి ఒక్కొక్కరిని ఎంపిక చేసి మొత్తం 100 వాలంటరీలకు ఈనెల 14వ తేదీ నుండి 25వ తేదీ వరకు 12 రోజుల పాటు 15 శాఖలకు సంబంధించిన అధికారులతో విపత్తుల కొరకు ఒక్కొక్క రోజు ఒక్క శాఖపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా విపత్తులపై శిక్షణ పొందుతున్న వాలంటీర్లకు భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రంపచోడవరం మండల అధ్యక్షురాలు బంధం శ్రీదేవి మాట్లాడుతూ విపత్తులనేవి అనేక రకాలుగా రావడం జరుగుతుందని వీటిని ఎప్పటికప్పుడు ఎదుర్కొనే విధంగా ఆపదమిత్రాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఎదుటివారు ఆపదలో ఉన్నప్పుడు అటువంటి వారిని కాపాడేందుకు ఇది ఒక గొప్ప అవకాశం అని ఆమె అన్నారు. ఏజెన్సీలోని వయసు సంబంధం లేకుండా అనేకమంది కొన్ని వ్యాధుల పట్ల అవగాహన లేక చనిపోతున్నారని అటువంటి వారిని కొన్ని సేవలు గురించి తెలుసుకొని అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. ఏజెన్సీలోని వాలంటీర్లు మంచి సేవలు అందించి విపత్తుల సంభవించినప్పుడు సహాయక చర్యలు అందించాలని ఆమె అన్నారు. జడ్పిటిసి సభ్యురాలు పండ వెంకటలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు అర్హులైన వారికి అందించే విధంగా 50 కుటుంబాలకు ఒక వాలంటరీని ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఏజెన్సీలోని విపత్తులు సంభవించినప్పుడు వెంటనే స్పందించి సహాయక చర్యలు తీసుకునే విధంగా ఈ ఆపద మిత్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ఏజెన్సీలోని ప్రజలు కష్టకాలంలో ఉన్నప్పుడు ఆదుకునే విధంగా వాలంటీర్లు పనిచేయాలని ఆమె అన్నారు. రంపచోడవరం గ్రామపంచాయితీ సర్పంచ్ ఎం.బొజ్జయ్య మాట్లాడుతూ ఏజెన్సీలో వర్షాకాలంలో వర్షాలు పడి ఉరుములు మెరుపులు వచ్చినప్పుడు చెట్ల కింద ఉండరాదని ప్రజలకు అవగాహన కల్పించాలని అదేవిధంగా భూకంపం వచ్చినప్పుడు ఏ విధంగా జాగ్రత్త పడాలి ఎటువంటి ప్రదేశాలకు వెళితే సురక్షితంగా ఉంటామో పంచాయితీ పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఇక్కడ ఇచ్చే 12 రోజులపాటు శిక్షణ పూర్తిస్థాయిలో నేర్చుకొని విపత్తులు సంభవించినప్పుడు ప్రజలకు ఉపయోగపడే విధంగా పనిచేయాలని ఆపదమిత్ర వాలంటరీలను ఆయన కోరారు. డివిజనల్ డెవలప్మెంట్ అధికారి. కె.కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విభక్తులు ఎదుర్కొనే విధంగా ఎక్కడ ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా ఈ ఆపదమిత్ర ఏర్పాటు చేసి విపత్తులు సంభవించినప్పుడు వెంటనే తగు చర్యలు తీసుకునే విధంగా 12 రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం చింతూరు డివిజన్లోని నాలుగు మండలాలలో వరదలు ఎక్కువ రావడం జరుగుతుందని అటువంటి అప్పుడు ఆపదలో ఉన్న ప్రజలకు ఈ ఆపదమిత్రాలు ఎంతగానో ఉపయోగపడతారని ఆయన అన్నారు. డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ వివిధ రకాలైన విపత్తులు సంభవించినప్పుడు వివిధ శాఖల అధికారుల సహాయ సహకారాలు అందించే విధంగా ఆపదమిత్ర వాలంటరీలు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకునే విధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ 12 రోజులపాటు శిక్షణలో వివిధ శాఖలకు సంబంధించిన సహాయ సహకారాలు ఏ విధంగా అందించాలో క్షుణ్ణంగా శిక్షణ పొంది ప్రజలకు సహాయపడి విధంగా పనిచేసి ప్రజల దగ్గర మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన అన్నారు. విపత్తుల కోర్సు శిక్షణ డైరెక్టర్ శ్రీనివాస రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఐదు వేల మందికి విపత్తుల ఎదుర్కొనే విధంగా ఆపత మిత్రులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని అదేవిధంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 2000 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని ఇప్పటివరకు 7 బ్యాచులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని అదేవిధంగా ఇది 8వ బ్యాచ్ అని ఆయన అన్నారు. ఈ ఆపదమిత్ర శిక్షణ పొందుతున్న వారికి ఎనిమిది లక్షలు వరకు ఇన్సూరెన్స్ చేయించడం జరుగుతుందని అదేవిధంగా ఐజెంట్లు కార్డులు. విపత్తుల ఎదుర్కొనే విధంగా కిట్లు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు, రంపచోడవరం ఎంపీడీవో ఎం.వి.ఆర్ కుమార్ బాబు మాట్లాడుతూ 11 మండలాలకు సంబంధించిన ఆపదమిత్ర వాలంటీలను ఈ 12 రోజులపాటు శిక్షణలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పరివేక్షించి శిక్షణ పూర్తి చేసే వరకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని విపత్తులు సంభవించినప్పుడు తక్షణమే చర్యలు తీసుకునే విధంగా వాలంటీర్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. ఇఓపిఆర్డి జాన్ విల్టన్, ఈపీఎం కిరణ్మై ఆపదమిత్ర వాలంటీర్లు పాల్గొన్నారు.

# కోడి పందెం రాయళ్ళు అరెస్టు

నక్కపల్లి, మార్చి 14 ప్రభాతవార్త



మండలంలో ఉపమాక శివారు మన బాలవాని పాలెం వద్ద కోడిపందాలు ఆడుతున్న ముగ్గురిని అరెస్టు అరెస్ట్ చేసినట్లు వారి నుంచి మూడు కోళ్లతో పాటు రూ.900 స్వాధీనం చేసుకున్నామని ఎస్సై శిరీష మంగళవారం రాత్రి విలేకరులకు తెలిపారు.

# గ్రావెల్ టాక్టర్ సీజ్



నక్కపల్లి, మార్చి 14 ప్రభాతవార్త

మండలంలోని పెదబోదిగల్లం మార్గంలో మంగళవారం గస్తీ నిర్వహించగా అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై శిరీష తెలిపారు. పట్టుకొని డాక్టర్ను తదుపరి చర్య నిమిత్తం తహాశీల్దార్ కు అప్పగించామని ఎస్ఐ చెప్పారు.

# అక్రమంగా గోవుల తరలింపు.... పట్టుకున్న పోలీసులు

నక్కపల్లి, మార్చి 14 ప్రభాతవార్త

ఒడిస్సా నుంచి హైదరాబాద్‌కు మంగళవారం ఉదయం వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న 53 పశువులను టోల్గేట్ వద్ద తనిఖీ చేస్తుండగా నక్కపల్లి పోలీసులు పట్టుకున్నారు. పూర్తిస్థాయి వివరాలను పరిశీలించిన మేరకు వ్యాన్ సీజ్ చేసి పశువులను గోశాలకు పంపించామని ఒడిస్సాలో పశువుల అమ్మిన మస్తాన్, వాహన డ్రైవర్ నల్లగొండ జిల్లా చింతలపూడికి చెందిన రామావత్ గోపాల్‌పై కేసు నమోదు చేశామని ఎస్ఐ శిరీష స్థానిక విలేకరులతో తెలిపారు. పట్టుబడిన పశువులను గోశాలకు తరలించమని చెప్పారు.

# ఎట్టికేలకు స్పందించిన మున్సిపల్ అధికారులు



యలమంచిలి, మార్చి 14 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మంగళవారం క్లబ్ రోడ్డు నుండి మెయిన్ రోడ్డు ప్రధాన డ్రైనేజీ సీల్డ్‌తో పేరుకుపోవడంతో క్లబ్ రోడ్డుపై మురుగునీళ్ళు ప్రవహించేది. దీంతో అటుగా వెళ్లే వారు దుర్గంధపు వాసనతో ఇబ్బందులు పడేవారు. మున్సిపాలిటీ శాని టరీ అధికారి పల్లా శ్రీనివాసరావు దగ్గరుండి క్రమలను తొలగించి పూడిగ తీత తీసే పనులను పర్యవేక్షించారు. ఈ పనులను రీజినల్ డైరెక్టర్ నాగరాజు మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు మున్సిపల్ ఇంజనీర్ వీరయ్య శానిటరీ సెక్రటరీ మేస్త్రిలు పాల్గొన్నారు.

# కాలువలపై ఆక్రమణలు తొలగింపు

వార్త ప్రభావం



యలమంచిలి, మార్చి 14 ప్రభాతవార్త

ఈనెల 10న వార్తలు ప్రచురించిన వార్తకు మున్సిపల్ అధికారులు స్పందించారు. మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలో క్లబ్ రోడ్‌లో రోడ్డుపైనే మురుగు పట్టించుకునే వారే కరువు అనే వార్తను ప్రచురించిన సంగతి తెలిసిందే. ఈ వార్తకు స్పందించిన మున్సిపాలిటీ అధికారులు క్లబ్ రోడ్డు దగ్గర నుండి మెయిన్ రోడ్డు కాలువలపై ఆక్రమణలను తొలగించి ఎక్స్ వెయిటర్ సహాయంతో పూడిక తీసే పనులను చేపట్టారు. దీంతో పట్టణ ప్రజలు వార్తకు అభినందనలు తెలియజేశారు.

# అభివృద్ధి పనులను పర్యవేక్షించిన రీజినల్ డైరెక్టర్ నాగరాజు



యలమంచిలి, మార్చి 14 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో సోమవారం రీజినల్ డైరెక్టర్ నాగరాజు మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పనులను పరివేక్షించారు. ఇందులో భాగంగా ఇటీవలే సన్యాసమ్మ చెరువును మార్నింగ్ ట్రాక్‌గా అభివృద్ధి చేయుటకు గాను పనులను ప్రారంభించారు. ఈ పనులను రీజినల్ డైరెక్టర్ నాగరాజు పరిశీలించారు. అనంతరం కొన్ని సూచనలను మున్సిపాలిటీ అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారి డిఈ వేరయ్యను అభినందించారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, డిఈ వీరయ్య, మునిసిపాలిటీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మర్డర్ కేసులో ముద్దాయికి యావజ్జీవ కారాగార శిక్ష

యలమంచిలి, మార్చి 14 ప్రభాతవార్త

యలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 30/2015 అండర్ సెక్షన్ 302 ఐపిసి మర్డర్ కేసులో విశాఖపట్నం 12 ఏడిజెఎస్ తుది తీర్పు వెల్లడించినట్లు రూరల్ ఎస్సై సన్నిబాబు తెలిపారు. ముద్దాయి రామ్నాథ్ సింగ్ యావజ్జీవ కారాగార శిక్ష విధించినట్లు రూరల్ ఎస్సై సన్నీ బాబు తెలిపారు. రూరల్ ఎస్సై సన్నీ బాబు తెలిపిన వివరాలు ప్రకారం 2015లో ఒక హత్య కేసులో నిందితుడిగా ఉన్న రామ్నాథ్ సింగ్‌కు విశాఖపట్నంలో 12వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జ్ కోర్టు యావజ్జీవ కారాగార శిక్షతోపాటు రూ.2500 అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు.

# రెవెన్యూ అధికారులతో సమావేశమైన రీజినల్ డైరెక్టర్ నాగరాజు

యలమంచిలి, మార్చి 14 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో రీజనల్ డైరెక్టర్ నాగరాజు మంగళవారం రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంవత్సరం ముగింపులో భాగంగా మార్చి 31వ తేదీ లోపు పాత పన్నులు వసూలు ఎంతవరకు వసూలు చేశారు. ఇంకా ఎంత బాకీలు ఉన్నాయనే దానిపై మున్సిపల్ రెవెన్యూ అధికారులతో రివ్యూ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ రెవెన్యూ అధికారులకు అనుకున్న సమయంలో మున్సిపాలిటీలో పన్నులను వసూలు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి మున్సిపల్ ఆర్వో, సిబ్బంది పాల్గొన్నారు.

# అధైర్య పడవద్దు.. అండగా ఉంటా..

## బాధితుడ్ని పరామర్శించిన నేనుసైతం శివప్రసాద్

కొయ్యూరు, మార్చి14, ప్రభాతవార్త



అధైర్యపడవద్దు, అండగా ఉంటానంటూ ఓ బాధితుడికి నేనుసైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అరకుఎంపి గొడ్డేటిమాధవి భర్త కె.శివప్రసాద్ మనోధైర్యం కల్పించారు. మండలంలోని కొమ్మిక పంచాయితీ, కితలోవ గ్రామానికి చెందిన కూడా పెదసన్యాసయ్య తన కాలు ఆపరేషన్ నిమిత్తం ఇటీవల ఆసుపత్రిలో చేరారు. ఈ విషయం తెలుసుకున్న అరకుఎంపి గొడ్డేటిమాధవి తాను అందులోబాటులో లేనందున ఆసుపత్రికివెళ్లి బాధితుడ్ని పరామర్శించాలని సూచించిన నేపథ్యంలో మంగళవారం నేనుసైతం శివప్రసాద్ బాధితుడ్ని పరామర్శించారు. ఎటువంటి అపోహాలుపెట్టుకుని అధైర్యపడవద్దని, ఏమి అవసరమొచ్చినా తనకు సంప్రదిస్తే అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం వైద్యులతో మాట్లాడిన శివప్రసాద్, బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు వైసిపినేతలు పాల్గొన్నారు.

# శబ్దకాలుష్యంతో అనారోగ్య సమస్యలు

## అవగాహనా లోపం - అధికారుల అలసత్వం

(ప్రభాతవార్త, విశాఖపట్నం)

పల్లెలతోపాటు నగరాలలో కూడా శబ్దకాలుష్యం రోజు రోజుకీ నరకాలను చూపిస్తున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి అధికారుల అలసత్వం, పార్టీలపేరిట కొన్నివర్గాలవారే కారణమని వీరు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం కాలుష్యనియంత్రణకు ప్రత్యేకంగా ఒక మండలిని ఏర్పాటుచేసినా, సదరు మండలి అధికారులుగాని, సభ్యులుగాని ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని వీరు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. శబ్దకాలుష్యాలబారిన పడి చాలామంది వినికిడి శక్తిని కోల్పోవడంతోపాటు పలు ఆరోగ్యసమస్యలకు గురవుతున్నారని వెల్లడవుతుందని వీరు ఉదహరిస్తున్నారు. శబ్దకాలుష్యంవల్ల ఏర్పడే వివిధ అంశాలను గురించి తెలుసుకుందాం దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఈ సమస్య గురించి, దీనివలప ఏర్పడుతున్న ఆరోగ్యసమస్యలను గురించి ఒక్కసారి పరిశీలిద్దాం. మన నిత్యజీవితంలో శబ్దం అనేది ఒక సాధారణాంశం. శబ్దం లేకుండా జీవించడమనేది కష్టం. ఈ అంశం మనకు సమాచార చేరవేతకు, వినోదానికి ఉపకరిస్తుంది.ఇది మనకు పలు సందర్భాలలో తట్టిలేపేందుకు కూడా ఉపకరిస్తుంది. అయితే అది శృతిమించకూడదుకదా? గత మూడు దశాబ్దాల క్రితంవరకు పరిశ్రమల వలన,రవాణావాహనాల వలన, బహిరంగసభలవలన, వ్యవసాయ మోటార్లవలన, చిన్న చిన్న చిన్నతరహా పరిశ్రమల వలన, అటోమోబైల్ షాపులవలన ఈ శబ్బకాలుష్యం ఉండేది. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలుకూడా అయా రంగాలనుబట్టి వారికి నివాసప్రాంతాలకు దూరంగా ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు జారీచేసేవారు. ప్రస్తుతం రోడ్డుమీదకు వెళితే బస్సుల మోత కన్నా అటోలలో ఏర్పాటు చేస్తున్న స్పీకర్ల వలనే ఎక్కువగా శబ్దకాలుష్యం ఏర్పడుతుంది. ముగ్గురితో ప్రయాణించాల్సిన అటోలు పది నుంచి పదిహేనుమందితో ప్రయాణించడమే ఒక తప్పిదమయితే, దానిలో చిన్నపాటి మైకు సెట్‌ల స్థాయిలో శబ్దాలతో పాటలు వేస్తుండడంతో అందులో ప్రయాణించే వారితో పాటు, వాటివెనుక వెళ్తున్న వారికి కూడా దాని ప్రభావం పడుతుంది. కొన్ని సమయాలలో వెనక వెళ్తున్న భారీ వాహనాల డ్రయివర్లు హారన్ కొట్టినా వినిపించక వాటికి అడ్డంగా రావడంతో ప్రమాదాలకు గురై వారితోపాటు ప్రయాణికులనుకూడా మృత్యువాతన పడేలా చేస్తున్నారు. అదేవిధంగా ప్రస్తుతం మనం సమాజంలో మన వినికిడికి కావాల్సిన శబ్దంకన్నా వందరెట్లు ఎక్కువగా వినవల్సివస్తుంది. పెళ్ళి ఉన్నా, గృహప్రవేశం ఉన్నా, పుట్టినరోజు ఉన్నా చివరకు ప్రార్ధనలపేరిట కూడా రోజులుతరబడి అధిక శబ్దాలతో మైకులుమోతతో అదరగొడుతున్నారు. ఎవరైనా శబ్దం తగ్గించమని అడిగితే వారితో తగాదాలకు దిగుతున్నారు. వీటికి తోడు రానున్నవి ఎన్నికల సీజన్ కావడంతో వీటి గోల మరింతపెరిగి ఎక్కడ తమకు ప్రాణసంకటంగా మారుతాయోనన్న ఆందోళనను పలువురు వ్యక్తం చేస్తున్నారు. వీటన్నిటికి పోలీసు, కాలుష్యమండలి అధికారుల, ప్రజాప్రతినిధుల అలసత్వమే కారణమని వీరు ఆరోపిస్తున్నారు. ఒక మైకుసెట్ ఏర్పాటు చేయాలంటే పోలీసు అధికారుల అనుమతి తీసుకోవాలని, రాత్రి 10గంటలకల్లా అపివేయాలని, పాఠశాలలకు, అసుపత్రులకు, చిన్న పిల్లలతో కూడిన గృహాలకు సమీపంలో మైకు సెట్‌లు ఏర్పాటు చేయకూడదనే నిబంధనలు ఉన్నా అధికారులు వాటి అమలుకు, అధిగమించేవారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు కానరావడంలేదని వీరు అవేదన వ్యక్తం చేస్తున్నారు. సంతోషంకోసం మ్యూజిక్ ఏర్పాటు చేసుకోవడానికి ఎవరూ అభ్యంతరం చెప్పరని, కాని ఎదుటవారు మానసిక,శారీరక రుగ్మతలకు గురికాకుండా అవి ఉండాలని వీరు గుర్తు చేస్తున్నారు.కనుక ఇప్పటికైనా పోలీసు అధాకారులు అటోల యజమానులతోను, మైక్‌సెట్ల యజమానులుతోను సమావేశం ఏర్పాటు చేసి, వారికి చైతన్య పరచాలని, అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకోవడం, వారి మైక్ సెట్లను, స్పీకర్‌బాక్స్‌లను సీజ్ చేసి కోర్టులో హాజరుపరచాలని కోరుతున్నారు.

### శబ్దకాలుష్యం వలన కలిగే ఆరోగ్యపరమైన అనర్థాలు

శబ్దకాలుష్యం వలన పలు ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని వైద్యనిపుణులు చెబుతున్నారు. వాటిని గురించి తెలుసుకోవడం ఎంతైనా అవసరమని వీరు చెబుతున్నారు. వాటి గురించి ఒక్కసారి పరిశీలిద్దాం. శబ్దకాలుష్యం వలన మెదడులోని సున్నితమైన నరాలు ఒత్తిడిగి గురై తలనొప్పి ప్రారంభమవుతుంది.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



యలమంచిలి, మార్చి 14 ప్రభాతవార్త

నేటి నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్త య్యాయని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సరోజినీ తెలిపారు. యల మంచిలి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు 15వ తారీకు నుండి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరుగుతాయని నేటి నుండి ప్రారంభమవుతున్నాయని ఉదయం 9 గంటల లోపు పరీక్ష కేంద్రం వద్దకు విద్యార్థులు చేరుకోవాలని తొమ్మిది దాటిన తర్వాత ఒక్కరిని కూడా అనుమతిం చేది లేదని తెలియజేశారు. యలమంచిలి పట్టణంలో జూనియర్ కళాశాలలో 488 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని ప్రతి రూమ్‌కి సుమారు 20 మంది విద్యార్థులు పరీక్ష రాసుకునే విధంగా ఏర్పాట్లు చేశామని ప్రతి పరీక్ష హాలునందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ పరీక్ష కేంద్రాల్లో ఇన్విజిలేటర్లు సుమారు 20 మంది నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థు లకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా ఉండేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పట్టణ పోలీసులు సహాయంతో బందోబస్తు కూడా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఎవరు సెల్ ఫోన్లు ఎలక్ట్రానిక్ వస్తువులు ఏమీ అనుమతించమని తెలిపారు. యలమంచిలి పట్టణ ఎస్సై పాపి నాయుడు ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అనంతరం ఎంతమంది సిబ్బంది ఏర్పాటు చేయాలన్నది నిర్ణయించారు. ప్రధాన ద్వారం దగ్గరే అభ్యర్థులను తనిఖీ చేసిన తర్వాతే లోపలికి పంపించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. యలమంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు కొక్కరాపల్లి గురుకుల పాఠశాలలో కూడా ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అక్కడ కూడా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ప్రజల ఆకాంక్షకు దూరంగా ఉన్న రాష్ట్ర బడ్జెట్

### మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు



దేవీపట్నం, మార్చి 14 ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆకాంక్షకు దూరంగా ఉందని మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు తెలిపారు. నవరత్నాలు, అభివృద్ధి, సంక్షేమం, పారిశ్రామికం, వ్యవసాయానికి పెద్దపీట వేశాం అనే గొప్పలు తప్ప, వాస్తవంగా ఏమిలేవని నవరత్నాలలో ప్రధానం గా మధ్యనిషేధం చేయలేదని జలయజ్ఞంలో ఒక్క ప్రాజెక్టు లేదని గృహ నిర్మాణంలో 25 లక్షల ఇళ్ళు కడతాం అని కట్టలేదని విశాఖలో ప్రభుత్వ ఆస్తులు తనఖా పెట్టారని పాఠశాలలు మూసేశారని నాలుగు సం.లో కొత్త పరిశ్రమలు రాలేదని ఒప్పం దలు కుదుర్చుకున్న పరిశ్రమలు తరలిపోయాయని రెండు లక్షల ముప్పై వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాను అని వాగ్దానం చేసి ఉద్యోగాలు ఇవ్వలేదని ప్రతి సంవత్సరం జాబ్ కాలెం డర్ ఇస్తాను అని ఇవ్వలేదని గ్రామ, వార్డు సచివాలయాల పాలన వల్ల ప్రభుత్వ వ్యవస్థలు కుంటుపడ్డా యన్నారు. పంచాయితీ రాజ్‌శాఖ, నీటి పారుదల శాఖ, రెవెన్యూ శాఖ, వ్యవసాయశాఖ మొదలగు శాఖలు అన్నీ నిర్వీర్యం అయ్యాయని పోలవరం ప్రాజెక్ట నిర్మాణం లేదని అమరావతి రాజధాని నిర్మాణం లేదని విజయవాడ- గుంటూరు మధ్యలోనే రాజధాని ఉంటుందని వాగ్దానం చేశారని రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టారని అభివృద్ధి లేదని సంక్షేమం లేదని ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల సక్రమంగా జీతాలు అందడం లేదని ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు రెగ్యులర్ చేస్తా అని హామీ ఇచ్చి నెరవేర్చలేదని సీపీఎస్ రద్దు చేస్తా అని హామీ ఇచ్చి రద్దు చెయ్యలేదన్నారు. గిరిజన మారుమూల ప్రాంతాల అభివృద్ధి నిధులు ఏమవుతున్నాయని గిరిజన సబ్ ప్లాన్ నిధులు ఎమోతున్నాయని జాతీయ ఉపాధి హామీ నిధులు ఎమోతున్నాయని కేంద్ర ఆర్థిక సంఘం గ్రామ పంచాయితీలకు ఇచ్చిన నిధులు ఏమయ్యాయని గిరిజన ప్రాంతాల్లో శాశ్వత జీవన భృతి పథకాలు ఏమిలేవని రైతు భరోసాకు కేంద్రం ఇచ్చే రూ.6వేలకు మీరు రాష్ట్రం ఇస్తు న్నట్టు బటన్ నొక్కుతున్నారన్నారు. రాష్ట్రంలో రూ.5కోట్ల ప్రజల ఆకాంక్షకు విరుద్ధంగా పాలన సాగి స్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ అంతా అంకెలగారడీ అని ఈ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దింపాలని ఆయన అన్నారు.

## ఉషోదయలో స్త్రీలకు ఉచిత యోగా శిక్షణ తరగతులు



చోడవరం మార్చి 14 ప్రభాతవార్త

ఇంటర్నేషనల్ వుమెన్స్ డే పురస్కరించుకొని ఈనెల 14, 15,16 తేదీల్లో మూడు రోజుల పాటు అనకాపల్లి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహణలో యోగ గురువు పులేటి సతీష్ ఆధ్వర్యంలో ఉషోదయలో యోగ శిక్షణ కేంద్రం ఉషోదయ విద్యాసంస్థల నందు స్త్రీలకు ఉచిత యోగ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడా అధికారి నగిరెడ్డి సూర్యారావు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జల్లిపోతుల రమణ టేబుల్ టెన్నిస్ కోచ్ అచ్యుత్ కుమార్ జిల్లా యూత్ సర్వీస్ మేనేజర్ నూకరాజు పాల్గొన్నారు. ఉషోదయ విద్యాసంస్థల్లో విద్యార్థినిలకు యోగాపై అవగాహన కల్పించి శిక్షణ తరగతులు ప్రారంభించారు. నిత్యజీవితంలో యోగ అవసరాలను వివరిస్తు ప్రతిరోజు యోగా అభ్యసించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందాలని పేర్కొన్నారు.

## ఘనంగా మాడుగుల మోదకొండమ్మ తీర్థ మహోత్సవం



మాడుగుల మార్చి 14 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం మాడుగుల ప్రాంత జనవేల్పు మాడుగుల శ్రీ మోదకొండ అమ్మ వారి తీర్థ మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి పసుపు కుంకుమలతో కానుకలు మొక్కులు చెల్లించుకొని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవంలో భాగంగా మధ్యాహ్నం ఉత్తరాంధ్ర స్థాయి గుర్రపు పందెం పోటీలు, ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. రాత్రి వివిధ చోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు పుప్పల అప్పలరాజు, సభ్యులు యస్ శ్రీనివాసరావు డి.సూర్యారావు బీహెచ్ పైడినాయుడు తోపాటు కమిటీ సభ్యులందరూ పాల్గొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సేవలందించారు. వాహో ప్రముఖులు వివిధ గ్రామాల చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అయితే ఇటీవల ఒక సైకో అమ్మవారి శతకం పట్టుకు పోయి నిప్పు పెట్టడంతో కమిటీ ఏర్పాటు చేసినప్పటికీ అక్కడ భక్తులు తాకిడి కనిపించలేదు. అమ్మవారి తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది.

## ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మాడుగుల మార్చి 14 ప్రభాతవార్త

జనసేన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం మాడుగుల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాడుగుల బస్టాండ్ లో జనసేన నాయకుడు రొబ్బా మహేష్ ఆధ్వర్యంలో మాడుగుల బస్ స్టాండ్ ఆవరణలో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మోదకొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం సందర్భంగా అమ్మవారి ఆలయం వద్ద జనసేన ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు కోళ్ల చిన్నా, రాజేటి నూకరాజు, గళ్ళ గణేష్, అప్పి, మంచాల శివ, ఇల్లపు రమేష్, బెజవాడ రాజేష్, సంతో నూకరాజు, అప్పి, మధు మరికొంత మంది జనసైనికులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులిపురుగు నివారణ మందు పంపిణీ



మాడుగుల మార్చి 14 ప్రభాతవార్త

జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం మాడుగుల మండలం కేజే పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగు నివారణకు మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్ పాత్రుడు ఆధ్వర్యంలో కేజే పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిలువు నివారణ మందును స్వయంగా అందజేశారు. సంపూర్ణ ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ రవి కుమార్ పాఠశాల సిబ్బంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



మాడుగుల మార్చి 14 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ మండలంలోని, జేబీపురం గ్రామంలో మంగళవారం 100 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. చీడికాడ పశువైద్య అధికారిని డా.జి.గాయత్రి దేవి, ఖండివరం డా.ఏ.గణేష్ కుమార్ ఆధ్వర్యంలో టీకాలు వేశారు. పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు 30 పశువులకు గర్భ కోస చికిత్స, చూడీ పరీక్షలు జరిపారు. అనారోగ్యంగా ఉన్న పశువులను అంబులెన్స్‌లో ఎక్కించి వైద్యం చేశారు. అన్ని పశువుల తాలూకా పేడను సేకరించి పరీక్షలు జరిపారు. ఈ కార్యక్రమంలో పశు వ్యాధి నిర్ధారణ అధికారిని (ల్యాబ్ అసిస్టెంట్ ల్యాబ్ ఇన్ చార్జ్) కుమారి, చీడికాడ వెటర్నరీ అసిస్టెంట్ దుగ్గిరాల మనోజ్ కుమార్, పశు అంబులెన్స్ స్టాఫ్ పశుసంవర్ధక సహాయకులు రిసీ ఎం.శ్రీనివాసరావు, గోపాలమిత్ర గోపాల అప్పలనాయుడు, నాయుడు పాడి రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎడ్ల బండ్ల పోటీలు ప్రారంభించిన అనురాధ



మాడుగుల మార్చి 14 ప్రభాతవార్త

మాడుగుల మాలకొండ అమ్మవారి తీర్థ మహోత్సవం సందర్భంగా నిర్వహించిన ఎడ్ల బళ్ల పోటీలను ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు కుమార్తె కే.కోటపాడు జడ్పీటీసీ ఈర్లా అనురాధ మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. సునీత అమ్మవారిని దర్శించు కున్న ఆమె అనంతరం ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన బళ్ల పోటీలను జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పి.అప్పలరాజు సర్పంచ్ ఎడ్ల కళావతి ఉపసర్పంచ్ ఎస్. శ్రీనివాసరావు, ఎం.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల దినోత్సవం



ఏటపాక, మార్చి 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష అధ్వర్యంలో నెల్లిపాక ఉన్నత పాఠశాల, కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు అల్బెండల్ జోల్ టాబ్లెట్‌లు వేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ఒకటి నుంచి పంతొమ్మిది సంవత్సరాల వయస్సు ఉన్న వారికి రక్త హీనత ఎక్కువగా వస్తుందని అన్నారు. నులిపురుగులు ఎక్కువగా మట్టి ద్వారా సంక్రమించిన ఇన్‌ఫెక్షన్ వచ్చి ఫలితంగా రక్తహీనత వివిధ రకాల అనారోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. ఈ నులిపురుగులు ప్రేగుల్లో చేరి బరువు తగ్గడం, రక్త హీనత, బలహీనత అజీర్ణం, కడుపు నొప్పి విరేచనాలు వంటి అనారోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. వాటి బారిన పడకుండా రెండు పూటలా స్నానం చేయాలని పరిశుభ్రత పాటించడం చాలా అవసరం అని సూచించారు. ఎంపీపీ కాక కామేశ్వరి సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, నెల్లిపాక సర్పంచ్ కోర్స భద్రమ్మ, డా.విష్ణు ప్రియ, పి.హెచ్ ఎన్.విజయ, ఏ.ఎన్.ఎం.లు ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చింతూరులో కిడ్నీ డేపై అవగాహన సదస్సు



మోతుగూడెం/చింతూరు, మార్చి 14 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలో ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా చింతూరు ఐటిడిఏలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఐటీడీఏ ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగం అపోలో డయాలసిస్ ఆధ్వర్యంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రోజుకు 15 మందికి సేవలు అందిస్తున్నారు. కిడ్నీల ప్రాముఖ్యత, ఆ కిడ్నీలను ఎలా కాపాడు కోవాలో వాటిపై అవగాహన కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సి పాల్ కే.రత్నమాణిక్యం పర్యవేక్షణలో విద్యార్థులకు ఒక పరీక్ష నిర్వహించారు. విజేతలకు చింతూరు డిఎంహెచ్ఓ డా. పుల్లయ్య, చింతూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కోటిరెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది డా.సాయి కిషోర్, డయాలసిస్ మేనేజర్ ఉమా మహేష్ పాల్గొన్నారు.

## 18న శ్రీ ఐశ్వర్య లక్ష్మి ఆలయ నిర్మాణానికి భూమి పూజ



భీమునిపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

శ్రీ ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శ్రీ ఐశ్వర్య లక్ష్మి అమ్మవారి నూతన ఆలయం నిర్మించు నిమిత్తం ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి, కె.ఎస్.ఎన్.మూర్తి, కె.శ్రీనివాసరావు, కె.వి.భానోజీరావు, వి.తాతాజీ వారి చేతుల మీదుగా ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో 18న శనివారం ఉదయం 10:18ని.లకు శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిలం రామానుజ జీయర్ స్వామి వారి శ్రీ హస్తాలతో శ్రీ ఐశ్వర్య లక్ష్మీ అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి భూమి పూజ (శంఖు స్థాపన) చేస్తారన్నారు. శ్రీమాన్ ముప్పిరాల అనంతాచార్యుల స్వామి వారి పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ పురాణం శేషాచార్యులు, మనోజ్‌కుమార్ ఆచార్యుల వారి ఆధ్వర్యంలో నిర్వహించబడునని తెలిపారు. ముఖ్య అతిథులుగా భీమునిపట్నం శాసన సభ్యులు, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి.సత్యనారాయణ విచ్చేస్తారని తెలిపారు.

## శ్రీ నూకాలమ్మ ఉత్సవాలకు కోరాడ నాగభూషణరావు విరాళం



భీమునిపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

భీమిలి గ్రామదేవత శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఉత్సవాలకు భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, అమ్మవారి భక్తులు కోరాడ నాగభూషణరావు రూ.50 వేలు విరాళంగా అందించారని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. జిల్లాలో భక్తికి, సామాజిక సేవకు ఎవరికి ఎటువంటి అవసరం ఉందని భావించినా నేనున్నానంటూ సహకారం అందించడంలో ముందుండే గొప్ప మనసున్న వ్యక్తి కోరాడ నాగభూషణరావు అని అన్నారు. భీమిలిలో ప్రతీ ఏటా జరిగే కొత్త అమావాస్య (శ్రీ నూకాలమ్మ తల్లి) ఉత్సవాలకు విరాళం అందిస్తుంటారని చెప్పారు. అదేవిదంగా ఈ సంవత్సరం కూడా ఈనెల 20 నుండి 23 వరకు జరుప తలపెట్టిన ఉత్సవాలకు కోరాడ నాగభూషణరావు ఇంత పెద్ద మొత్తంలో విరాళం ఇవ్వడం అనేది చాలా ఆనందకరమైన విషయమన్నారు. వారికి వారి కుటుంబానికి శ్రీ నూకాలమ్మ తల్లి దివ్యాశీ స్సులు అనుక్షణం ఉండాలని ఉత్సవకమిటీ వారు కోరారు. శ్రీ నూకాలమ్మ దేవస్థానం అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి గంటా నూకరాజు, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ నాయుడు, కోశాధికారి కాసరపు ఎల్లజీ, ఆలయ ధర్మకర్త ముక్కి క్రిష్ణ, కొక్కిరి అప్పన్న, ఎర్రాజీ స్వామినాయుడు, కొట్యాడ సూర్యారావు, కోరాడ రమణ, కోరాడ మహేష్, కోరాడ కింగ్, నడిమింటి అప్పలరాజు పాల్గొన్నారు.

## భీమిలి వాసులు కల నేరవేర్చిన అవంతి



భీమునిపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

భీమిలి జీవిఎంసి జోన్ పరిధి ప్రాంత వాసులు భీమిలి కొండపై కొలువైన నరసింహ స్వామి దేవాలయానికి సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని అవంతి శ్రీనివాసరావుని కోరగా ఆంధ్ర ప్రదేశ్ పంచాయితీ రాజ్ శాఖ రూ.75 లక్షలు వ్యయం నిధులతో కొండపైకి సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. దీనిపై స్థానిక ప్రజలు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎన్నో భీమిలి నియోజకవర్గంలో శాశనసభ్యులుగా అధికారంలో ఉండి ఏళ్ళ తరబడి సుప్రసిద్ధి గాంచిన నరసింహ స్వామి దేవాలయానికి సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరినా ఎలాంటి స్పందన ఉండేది కాదని వారి హామీలు కేవలం నోటి మాటకే పరిమితం అయ్యేవని కాని మంత్రిగా, ఎంఎల్ఏగా ఉన్న అవంతి శ్రీనివాసరావుకు విషయం తెలియగానే వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి త్వరతిగతిన పూర్తి చేస్తారని అవంతి అంటే అభివృద్ధి.. అభివృద్ధి అంటే అవంతి అని అందరూ అంటుంటే దానికి తగిన విధంగా మాటలు నాయకుడు కాదు చేతల నాయకుడు అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని అన్న మాట ప్రకారం రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తున్నారని రాబోయే 2024 ఎన్నికల్లో అవంతినే గెలిపించుకుని మరింత అభివృద్ధికి శ్రీకారం చుట్టేలా ఆయన వెంటే ఉంటామని సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా శ్రీకృష్ణ డిగ్రీ కళాశాలలో ఫేర్వెల్ డే



భీమునిపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

శ్రీకృష్ణ డిగ్రీ కళాశాలలో ఫేర్వెల్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల కరస్పాండెంట్ బి.నరసింగరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎన్నో సందేహాలను నివృత్తి చేస్తూ విద్యార్థి ప్రణాళిక విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ డా.సి.హెచ్ మధుసూదన్ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కరూర్ వైశ్య బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ సాయిరాం, అసిస్టెంట్ మేనేజర్ రాజేంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సతీష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కె.చిట్టి రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సింహాచలం, అకాడమీకు ప్రిన్సిపల్ రాజేష్ కుమార్ మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

## విజ్ఞాన్స్ వరల్డ్ వన్ పాఠశాలను సందర్శించిన మండల విద్యాశాఖాధికారిణి



భీమునిపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలో ఒకటో తరగతి ఉచిత అడ్మిషన్స్ ఎలా జరుగుతున్నాయో పరిశీలించడానికి విజ్ఞాన్స్ వరల్డ్ వన్ పాఠశాలను భీమునిపట్నం మండల విద్యాశాఖాధికారిణి కె.ఎ.బాలామణి సందర్శించారు. పేద విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలో చదువుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, అలాగే ప్రభుత్వ ఆదేశాలను ప్రైవేటు పాఠశాలలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీ.ఆర్.పి.కొండ, పాఠశాల ప్రిన్సిపల్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం



భీమునిపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

భీమునిపట్నం మండల విద్యాశాఖాధికారిణి కె.ఎ. బాలామణి జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని జివిఎంసి ఉన్నత పాఠశాల రాయపాలెంలో ప్రారంభించారు. ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని చేపట్టిన ఈ కార్యక్రమం దిగ్విజయంగా చేపట్టామని తెలియజేశారు. అన్ని పాఠశాలలోని విద్యార్థులకు ఆల్బండజోల్ మాత్రలు అందేలా చూశామని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖాధికారిణి ఆదేశాల మేరకు భీమిలి జోన్‌కు వెళ్లి తీసుకున్నారని తెలియజేశారు. ప్రతి పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారని తెలియజేశారు. విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి ఇవి ఎంతో ఉపయోగపడతాయని విద్యార్థులకు ఉపాధ్యాయులకు తెలిపారు. బయట రోడ్లపై దుకాణాల్లో అమ్మే మూతలు లేని తినుబండారాలు, అలాగే చాట్, మసాలా గారెలు, తదితర ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల విద్యార్థుల పొట్టలో నులు పురుగులు చేరుతున్నాయని, తద్వారా మన శరీరంలోని శక్తి అంతా హరించుకుపోతుందని పాఠశాలలు విద్యార్థులందరికీ తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని తినాలని, స్కూల్లో వడ్డిస్తున్న గుడ్డు, చిక్కి మొదలైన బలవర్ధక ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని రాధా కుమారి ఇతర ఉపాధ్యాయులు, ఏఎన్ఎం ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## చిన్నారులకు నులిపురుగుల మందు పంపిణీ

### 17వేల మందికి నులిపురుగుల మందులు పంపిణీ



ఆనందపురం మార్చి14,ప్రభాతవార్త

జాతీయ నులి పురుగులు దినోత్సవం సందర్భంగా మండలంలో 17 వేల మంది పిల్లలకు నులిపురుగుల మందులు పంపిణీ చేసినట్లు ప్రోగ్రాం అధికారి రామిరెడ్డి, స్థానిక వైద్యాధికారి డాక్టర్ కే శైలజ తెలిపారు. మండలంలో గల 1 నుండి 19సం. వయస్సు గల పిల్లలు అందరకీ నులిపురుగులు నివారణకు గాను అల్బెండోజోల్ మాత్రలు మింగించటం జరిగిందని తెలిపారు. మండలంలో గల 111 పాఠశాలలు, జూనియర్ కాలేజిలు, 75 అంగన్వాడీ కేంద్రంలో గల మొత్తం 18000 పిల్లలకు గాను 17022 మంది పిల్లలకు అల్బెండో జోల్ మాత్రలు మింగించామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్బెండోజోల్ మాత్రలు పిల్లలకు వేయడం ద్వారా కడుపులో నులిపురుగులను నివారించవచ్చని తద్వారా పిల్లలో రక్త హీనతను నివారించి వివిధ అంటు వ్యాధులకు గురికాకుండా చేయవచ్చన్నారు. ఈ రోజు వేయకుండా మిగిలిన పిల్లలకు ఈనెల 18న మాప్ -అప్ ప్రోగ్రామ్ ద్వారా మింగించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డా.శాహనజ్, హెల్త్ సూపర్‌వైజర్ ఐ.గోవింద రావు, శ్రీధర్, సిహెచ్ఓలు, ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



వి.ఆర్.పురం, మార్చి 14, ప్రభాతవార్త

మండలంలోని జీడిగుప్ప గ్రామంలో మంగళవారం ఘనంగా జనసేనా పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆ పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ కేక్ కత్తిరించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సాయికృష్ణ మాట్లాడారు. పార్టీ నాయకులు, కార్యాకర్తలు జనసేన పార్టి అధినేత పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రిని చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపు నిచ్చారు. అనంతరం జీడిగుప్ప గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు, కేక్, చాక్లెట్లు పంపిణీ చేశారు. మొద్దులగూడెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి గర్భిణులకు, బాలింతలకు పండ్లు పాలు బ్రెడ్లు పంపిణి చేశారు.లీ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు కనుగుల శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు బాగుల అంజనరావు, చొడే గంగాధర్, గూటాల సమ్మరాజు, పెడపెట్ల పవన్ కళ్యాణ్, మోహన్ రెడ్డి,గూటాల రాము, శివగిరి అనిల్, బొడ్డు శివ శంకర్, మహేష్ జనసైనికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణే ఆరోగ్యానికి నాంది : సర్పంచ్ పూనెం సరోజిని



విఆర్ పురం, మార్చి 14, ప్రభాతవార్త

నులిపురుగుల నివారణతోనే పిల్లలకు సంపూర్ణ వంతమైన ఆరోగ్యం మొదలవుతుందని, రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని పేర్కొన్నారు. మంగళవారం జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, కేజిబివి విద్యాలయంలో సర్పంచ్ సరోజిని చేతుల మీదుగా బాలికలకు నులి పురుగుల మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేఖపల్లి వైద్యాధికారి ధనలక్ష్మి మాట్లాడారు. నులిపురుగుల మాత్రల ఆవశ్యకతను ఆమె విద్యార్థులకు వివరించారు. బాలికలకు ఆరోగ్యం పట్ల వివిద సూచనలు, సలహాలిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్‌రావు, హెల్ట్ అసిస్టెంట్లు, ఏఎన్ఏంలు, ఆశ వర్కర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నోరులేని బాలుడికి అంతుచిక్కని చర్మవ్యాధి

### దాతల ఆపన్నహస్తం కోసం తల్లిదండ్రుల ఎదురు చూపులు



వి.ఆర్.పురం, మార్చి 14,ప్రభాతవార్త

నోరులేని బాలుడికి అంతుచిక్కని చర్మవ్యాధి వెంటాడుతుంది. తమ కుమారుడిని వ్యాధి నుండి రక్షించుకోవటం కోసం ఆ తల్లిదండ్రులు పడరానిపాట్లు పడుతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, వి.ఆర్.పురం మండలం, రేఖపల్లి గ్రామానికి చెందిన పదేళ్ళు వయస్సు కలిగిన ప్రశస్థరత్నం పుట్టుకతోనే మూగవాడు. బాలుడి తండ్రి అటవిశాఖలో చిరుద్యోగి. ప్రశస్థరత్నం మూగతనంతోనే కాక మెదడు సంబంధిత సమస్యతో జన్మించాడు. దీంతో తమ బిడ్డను ఎలాగైనా బాగుచేయించుకోవాలనే పట్టుదలతో తల్లిదండ్రులు అందినచోటల్లా అప్పులు తెచ్చి వివిధ రాష్ట్రాల్లోని కార్పోరేట్ ఆసుపత్రులకు తిప్పి ఇప్పటికే రెండు సార్లు తలకు శాస్త్రచికిత్స చేయించారు. ఇదిలా ఉండగానే సదరు బాలుడికి గత 5.నెలలుగా చర్మవ్యాధి సమస్య మొదలైంది. ప్రాథమికంగా చర్మవ్యాధి నిపుణులు ఆ బాలుడికి సోకింది స్టీఫెన్ జాన్సన్ సింద్రోం అనే వ్యాధిగా అనుమానిస్తున్నారు. బాధిత బాలుడికి ముఖం, ఛాతి, పొట్టపై విపతీతమైన దురదరావటం జరుగుతుందని గోకినచోటల్లా చర్మం ఊడిపోయి రక్తం కారుతుంటుంది. ఈ బాలుడి దుస్థితి చూసిన వారికి ఎవరికైన హృదయం చలించకమానదు. ప్రస్తుతం బాధిత బాలుడు తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లా, బోనకల్ పట్టణంలోని మేఘశ్రీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తమ బిడ్డను ఆదుకోవటం కోసం మనసున్న దాతలు ముందుకురావాలని వారు కోరుతున్నారు. ఆపన్నహస్తం అందించదలచిన దాతలు ఎ/సి 41745462362, ఐ ఎఫ్ఎస్‌సి, ఎస్‌బిఐఎన్ 0020680, ఫోన్ నెంబర్ 9440326777కు సంప్రదించాలని బాధిత బాలుడి తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 7మే నుంచిమోదకొండమ్మ అమ్మవారి జాతర



హుకుంపేట, మార్చి 14 ప్రభాతవార్త

మే 7,8,9తేదీలలో శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతరను నిర్వహిస్తామని హుకుంపేట సర్పంచ్ సమిడా వెంకట పూర్ణిమ తెలిపారు. మంగళవారం స్థానిక మోదకొండమ్మ ఆలయ ప్రాంగణంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించి మోదకొండమ్మ ఉత్సవ కమిటీని ప్రకటించారు. కమిటీ అధ్యక్షులుగా పాంగి అనిల్ కుమార్ ఉపాధ్యక్షులుగా కొర్రనాగు, వాడి వెంకటి ట్రెజరర్‌గా కడిమిశెట్టి దుర్గాప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా గిడుతూరి సన్యాసిరావు సహాయ కార్యదర్శిగా దేవుళ్ళు కార్యదర్శులుగా కనక ఆనంద్ భాస్కర్ పండు తదితరులను ఎన్నుకున్నారు. నూతన ఉత్సవ కమిటీ ద్వారా చేస్తున్న ఈ జాతరను మండల ప్రజలందరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రేగం మచ్చలింగం, మాజీ జడ్పిటిసి కుర్ర కాసులమ్మ, నాయిని సత్తిబాబు ఉపాధ్యాయులు నాగభూషణం నాయుడు, చిన్నారావు, అర్జున్, టీ మత్స్యరాజు గ్రామ పెద్దలు కోరుబిల్లి ప్రవీణ్ శంకర్ అర్జున్ శేఖర్ నూకరాజు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర కమిటీని ప్రకటిస్తున్న సర్పంచ్ వెంకట పూర్ణిమ

హుకుంపేట, మార్చి 14 ప్రభాతవార్త



నులిపురుగులు మాత్రలు వేసుకొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని ఐసిడిఎస్ సిడిపిఓ మనీ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గతం పెదగరవు పాఠశాలలతో పాటు కస్తూరిబా గాంధీ పాఠశాలలో అంతర్జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులిపురుగులు రెండు సంవత్సరాల దాటిన పిల్లల దగ్గర నుంచి 19సం.లో వయసు గల యువతీ యువకులు కూడా వేసుకోవచ్చునని తెలిపారు. ఈ నెల పురుగులు మాత్రం వేసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండి ఎటువంటి కడుపునొప్పి గాని రాకుండా ఆకలి వేస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
బుధవారం, 15 మార్చి 2023

# మరో చెత్త నిర్ణయం!

**– ఇంటిపన్నుతో చెత్తపన్ను అనుసంధానం!! – క్లాప్‌నకు ఇంటిపన్ను మ్యాపింగ్**




**విజయనగరం కార్పొరేషన్, మార్చి 14 ప్రభాతవార్త :**
ఆర్థికవనరుల సమీకరణ కోసం అన్వేషణ సాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఇంటిపన్నుతో చెత్తపన్నును అనుసంధానం చేస్తూ నిర్ణయం తీసుకుంది. క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమం కింద చెత్త సేకరణ చేస్తున్న వాహనాలకు చెల్లించే రుసుము కోసం యూజర్‌చార్జీల వసూళ్లను ఏడాది కిందట ప్రారంభించింది. అయితే యూజర్ చార్జీల వసూళ్లు అంతంతమాత్రంగా ఉండటంతో లక్షలాది రూపాయల బకాయిలు పేరుకుపోతున్నాయి.

క్లాప్‌ప్రొగ్రాం కింద చెత్తను సేకరించే వాహనాలకు రుసుం చెల్లించడం తలకుమించిన భారంగా పరిణమిస్తోంది. దీంతో రాష్ట్రప్రభుత్వం ఆస్తిపన్నుతో చెత్తపన్ను (యూజర్‌చార్జీలు)ను అనుసంధానం చేస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రజల నుంచి ముక్కుపిండి మరీ ఇంటిపన్నుతో పాటు చెత్తపన్నును కూడా వసూలు చేసేందుకు మార్గం సుగమం ఏర్పడినట్లయింది. విజయనగరం నగరపాలక సంస్థలో 67,361 నివాసగృహాలు ఉండగా 29,211 గృహాలకు మ్యాపింగ్ చేశారు. ఇంకా 38,150 గృహాలకు మ్యాపింగ్ చేయాల్సి ఉంది. ఈ ప్రక్రియను నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులు చురుగ్గా చేపడుతున్నారు. ఇంతవరకు మొత్తం మ్యాపింగ్ 43 శాతం చేయగా వందశాతం చేసేందుకు శరవేగంగా చర్యలు చేపడుతున్నారు. నగరపాలక సంస్థపరిధిలో 53 చెత్తసేకరణ వాహనాలు ఉండగా, ఒక్కొక్క వాహనానికి నెలకి 62,676 రూపాయల అద్దె చెల్లించగా 53 వాహనాలకు 33 లక్షల 22 వేల రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. ప్రజల నుంచి ఇంత మొత్తంలో యూజర్‌చార్జీలు వసూలు కాకపోవడంతో నగరపాలక సంస్థ అధికారులు తల పీక్కుంటున్నారు.

నగరంలోని చెత్తపన్ను వసూళ్లపై ఇప్పటికే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాలు మేరకు నగరపాలకసంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ఆధ్వర్యంలో యూజర్‌చార్జీల వసూళ్ల కోసం అనేకసార్లు స్పెషల్‌డ్రైవ్ నిర్వహించిన సందర్భాలు ఉన్నాయి. వాణిజ్యభవనాల యజమానుల తప్ప నివాసగృహాల యజమానులు యూజర్‌చార్జీలను చెల్లించేందుకు పెద్దగా ఆసక్తిచూపడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం యూజర్‌చార్జీల వసూళ్ల కోసం ప్రతీ ఆరు నెలలకొకసారి చెల్లించే ఇంటి పన్నుతో అనుసంధానం చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వం నిర్ణయం మేరకు విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తిపన్నుతో చెత్తపన్నును అనుసంధానం చేసే ప్రక్రియ జోరుగా జరుగుతోంది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఇంటి పన్నుతోపాటు చెత్తపన్నును వసూలు చేసే విధంగా అనుసంధానం చేశారు.

## వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు



**విజయనగరం, మార్చి 14 ప్రభాతవార్త :**
వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా పలు చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మంగళవారం నెల్లిమర్ల వాటర్ వర్క్స్ ప్రాంతాలను నగర పాలక వర్గం సభ్యులు, ఇంజనీరింగ్ అధికారులతో కలసి ఎమ్మెల్యే కోలగట్ల పరిశీలించారు. బావులలో నీటిమట్టాలు, పంపింగ్ విధానం, జనరేటర్ పనితీరు తదితర అంశాలపై ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి తగు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2019 సంవత్సరం మే నెలలో తాము అధికారం చేపట్టిన దగ్గరనుంచి మంచినీటి సమస్య లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో పని చేస్తున్నామన్నారు. త్రాగు నీటి కోసం ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళకూడదని ఉద్దేశ్యంతో తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. తాము అధికారంలో చేపట్టిన దగ్గర్నుంచి మూడు వేసవి కాలాలలో కూడా రోజు విడిచి రోజు నీరు అందిస్తున్నామన్నారు. నీటి సరఫరాలో అసౌకర్యం లేకుండా చూస్తున్నామన్నారు. ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవడం వల్లే త్రాగు నీటి విషయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాలేదన్నారు. గత పాలకులకు, ప్రస్తుత తమ పాలనకు ప్రజలు తేడాని గమనిస్తున్నారన్నారు. 2019 సంవత్సరంలో తాము అధికారంలోకి వచ్చే సమయంలో ఐదు రోజులకు ఒకసారి మంచినీరు సరఫరా అయ్యేదన్నారు. తాము అధికారం చేపట్టిన తర్వాత రోజు విడిచి రోజు నీరు సరఫరా చేస్తున్నామని, ఈ విషయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ సహకారం మరువలేనిదన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కొరత లేకుండా చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో 200 రూపాయల కనెక్షన్లను అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. అర్హత ఉండి 200 రూపాయలకే కొళాయి కనెక్షన్లు పొందులేనివారు తక్షణం ఆయా డివిజన్ల కార్పొరేటర్లను సంప్రదించాలని చెప్పారు. అపార్ట్‌మెంట్లు, గ్రూప్ హౌస్‌లలో కొళాయి కనెక్షన్లను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. వేసవికాలంలో తాగునీరు సమృద్ధిగా ఉండాలన్న ఉద్దేశంతో చంపావతి వాటర్ వర్క్స్ పరిస్థితులను అడిగి తెలుసుకున్నామన్నారు. అవసరమైతే తోటపల్లి నుండి నీటిని రప్పించేందుకు అధికారులతో సంప్రదింపులు జరిపేమన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఈ పర్యటనలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, నగర డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ఇసరపు రేవతి దేవి, పార్టీ నగరపాలక అధ్యక్షులు ఆశపు వేణు, పార్టీ జోనల్ ఇన్‌ఛార్జ్‌లు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, నగరపాలక ఈఈ కె.శ్రీనివాసరావు, డిఈఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారామ కళ్యాణం



**విజయనగరం టౌన్, మార్చి 14 ప్రభాతవార్త :**
ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణం ప్రాంగణంలో సీతారాలము కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. నవమి వార్షి కోత్సవ వేడుకల్లో భాగంగా సీతా రాములకు వేదమంత్రాల నడుమ అర్చకులు కన్నుల పండువగా కళ్యాణ మహోత్సవం గావించారు. ఈ వేడుకల్లో ఎన్‌సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్,నీరజవల్లి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

## భద్రాచలానికి ప్రత్యేక అల్ట్రాడీలక్స్ బస్సు

**– డిపోమేనేజర్ శ్రీనివాసరావు**



**విజయనగరం కార్పొరేషన్, మార్చి 14 ప్రభాతవార్త :**
శ్రీరామనవమి సందర్భంగా ఈ నెల 29వ తేదీన విజయనగరం నుంచి భద్రాచలం వెళ్ళేందుకు ప్రత్యేక అల్ట్రాడీలక్స్ బస్సు సర్వీసు ఏర్పాటు చేశామని డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ బస్సు సర్వీసు ఆ రోజు సాయంత్రం 4.30 గంటలకు విజయనగరం బస్సు స్టేషన్ నుంచి బయలుదేరి గురువారం ఉదయం 5 గంటలకు రాజమండ్రి, కొయ్యలగూడెం, జంగారెడ్డి గూడెం, సత్తుపల్లి మీదుగా భద్రాచలం చేరుకుంటుందని చెప్పారు. అదేరోజు సాయంత్రం ఐదు గంటలకు భద్రాచలం నుంచి బయలుదేరి శుక్రవారం ఉదయం 5.30 గంటలకు విజయనగరం చేరుకుంటుందని అన్నారు. విజయనగరం నుంచి భద్రాచలం వెళ్ళేందుకు టిక్కెట్టు ధర పెద్దలకు 840 రూపాయలు కాగా, పిల్లలకు 455 రూపాయలుగా నిర్ణయించామని ఆయన తెలిపారు. టిక్కెట్లు కావాల్సిన వారు ఆర్టీసీ కాంప్లెక్స్‌లో రిజర్వేషన్ కౌంటర్‌లో బుకింగ్ చేసుకోవచ్చనని ఆయన తెలిపారు. భద్రాద్రి రాముడిని దర్శించుకునే భక్తులు ఈ ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని శ్రీనివాసరావు కోరారు.

## కోటమ్మతల్లిని దర్శించుకున్న గొంపక్రిష్ణ



**శృంగవరపుకోట, మార్చి 14 ప్రభాతవార్త :**
మండలంలోని కొట్టాం గ్రామంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించిన శ్రీ కోటమ్మ తల్లి అమ్మవారి తీర్ధమహోత్సవం కార్యక్రమంలో ఎస్.కోట నియోజక వర్గ టీడీపీ పార్టీ యువనేత గొంప క్రిష్ణ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన కోటమ్మతల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు యువనేత గొంపక్రిష్ణ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ టీడీపీపార్టీ ఉపాధ్యక్షులు రాయవరపు చంద్రశేఖర్,ఎస్ కోట మండల టీడీపీపార్టీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, టీడీపీ శ్రేణులు కిలపర్తి హరి,ఆడారి మహేష్,లగుడు వెంకటరావు, లగుడు ఎర్రినాయుడు,ఆడారి రమేష్, మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక శిక్షణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కి పునాది




**గరివిడి, మార్చి 14 ప్రభాతవార్త :**
పైథాన్ ప్రొగ్రామింగ్ లాంగ్వేజ్, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, శాస్త్రీయ, గుణాత్మక వంటి అప్లికేషన్స్ అభివృద్ధికి ఉపయుక్తంగా నిలుస్తుందని అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ అన్నారు. ప్రతీ విద్యార్థి పైథాన్ ప్రొగ్రామింగ్‌లో ప్రావీణ్యత సాధించాలని ఆయన సూచించారు. 15 రోజులు పాటు జరిగే పైథాన్ ప్రొగ్రామింగ్ శిక్షణా తరగతులు మంగళవారం కళాశాలలో ప్రారంభమయ్యాయి. శిక్షణకు రీసోర్స్ పర్సన్‌గా విశాఖపట్నంకి చెందిన కె.రవిశంకర్ వ్యవహరిస్తున్నారు. శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జాషువా ఉపన్యసిస్తూ ప్రతీ విద్యార్థి విద్యతో పాటు ఇతర సాంకేతిక శిక్షణలో నైపుణ్యత పెంపొందించుకోవాలన్నారు. సాఫ్ట్‌వేర్ రంగంలో విపరీతమైన డిమాండ్ ఉన్న పైథాన్ ప్రొగ్రామింగ్‌లో పట్టు సాధించి సాఫ్ట్‌వేర్ రంగంలో మెరుగైన ఉద్యోగాలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. కోర్ పైథాన్, న్యూమెరికల్ పైథాన్, సైంటిఫిక్ పైథాన్‌లపై శిక్షణ ఇవ్వనున్నారని ప్రిన్సిపాల్ వివరించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కి సాంకేతిక శిక్షణతో పునాది వేస్తున్నామని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్, సిఎస్ఈ విభాగాధిపతి ఎం.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు కంటి పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి

**– కంటి వైద్య నిపుణులు డాక్టర్ కుమారస్వామి**



**నెల్లిమర్ల, మార్చి 14 ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరు కంటి పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని విజయనగరానికి చెందిన ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ మంచు కుమార స్వామి అన్నారు. నగర పంచాయితీ పరిధిలోని జరజాపు పేటలోని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా స్వామి ఆసుపత్రి ప్రతినిధులు కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సుమారు 200 మంది రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులు అందజేశారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాల వయసు దాటిన ప్రతి ఒక్కరు ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు. సరైన పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ అదట్రాపు రామారావు, విజయనగరానికి చెందిన జైత్ర కనస్ట్రక్షన్స్ అధినేత ఆల్తి శ్రీనివాసరావు, ఉపాధ్యాయుడు కొండపల్లి శంకరరావు, స్వామి ఆసుపత్రి సిబ్బంది, సత్యసాయి సేవాసమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ ప్రదర్శనలో రాష్ట్రస్థాయికి ఎంపికైన ఫోర్ట్‌సిటీ విద్యార్థి



**విజయనగరం, మార్చి 14 ప్రభాతవార్త :**
ఇన్‌స్పైర్ అవార్డుల కోసం పదోరతగతి లోపు విద్యార్థులకు జిల్లాస్థాయిలో ఎన్.ఐ.ఎఫ్ న్యూడిల్లీ నిర్వహించిన ఆన్‌లైన్ విజ్ఞాన ప్రదర్శనలో ఫోర్ట్‌సిటీ పాఠశాలకు చెందిన ఎ.సిరిలయ ప్రదర్శించిన వాయిస్ కంట్రోల్ వీల్ చైర్ ప్రాజెక్టు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ ప్రాజెక్టు వికలాంగులకు, వృద్ధులకు చాలా ఉపయోగపడుతుంది. ఎవరి మీద ఆధార పడకుండా తమ వాయిస్ ద్వారా వీల్‌చైర్ ఏపక్కకు వెళ్ళాలనుకుంటే ఆపక్కకు వెళుతుంది. విద్యార్థిని సిరిలయను అభినందించిన కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ కె.ఎ.పి.రాజు మాట్లాడుతూ తమ విద్యార్థి నిజ జీవితంలో కొందరకు ఉపయోగపడే ప్రాజెక్టును ప్రదర్శించడం, ఆ ప్రాజెక్టు రాష్ట్రస్థాయికి ఎంపికవడం మాకు చాలా గర్వ కారణంగా ఉందన్నారు. సైన్స్ ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం సలహా మేరు ప్రాజెక్టును చక్కగా ప్రదర్శించిన సిరిలయను పాఠశాల పాఠశాల వైస్ ఛైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ గిరిజారాణి, అకడమిక్ అడ్వయిజర్ రోయినాఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ, ఉపాధ్యాయులు అభినందించారు.

## రూ.4.34 కోట్లు బొబ్బిలిమున్సిపల్ ఆస్తిపన్ను లక్ష్యం



**బొబ్బిలి, మార్చి 14 ప్రభాతవార్త :**
బొబ్బిలి మున్సిపాలిటీ ఆస్తి పన్ను రూ.4.34 కోట్ల లక్ష్యంగా చేసుకున్నామని మున్సిపల్ కమీష నర్ ఎస్.శ్రీనివాస రావు వెల్లడించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఆస్తిపన్ను బొబ్బిలి మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రజలు తమ ఆస్తులకు చెందిన పన్నులు చెల్లించకపోతే ఆస్తుల గల వ్యక్తులపై చట్టప్రకాం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఇంతవరకు రూ 2కోట్ల 86లక్షలు రూపాయలు వసూలు చేయడం జరిగిందన్నారు. ఈ నెలాఖరుకు రూ.1కోటీ 45 లక్షలు రూపాయులు చెల్లించాలని ఆయన తెలియజేశారు. ప్రస్తుత సంవత్సరం డిమాండ్ 3 కోట్ల 80లక్షల డిమాండ్ కాగా 60 లక్షలరూపాయులు వసూలు చేయబడతాయన్నారు. 11,979 ఎసైన్‌మెంటు చేయడం జరిగిందన్నారు. వీళ్లఅంతా ఈనెలాఖరిలోగా పన్నులు చెల్లించాలని అన్నారు. రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయడానికి ప్రజారోగ్యశాఖ తాత్సరం చేస్తున్నారన్నారు. వారు పనులు వేగవంతంగా చేయక పోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు.వార్డు ప్రజలకు సక్రంగా తాగునీరు అందజేయలేకుండా ఉన్నామన్నారు. తాగునీరు కోసం ప్రారంభిన పనులు జరుగుతున్నాయన్నారు. సువర్ణముఖీనధిలో పనులు ప్రారంభించారన్నారు.

## అర్హులైన పేదలకు పక్కా ఇళ్లు ఇవ్వాలి

**– జిల్లా బిసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు గదుల వెంకటరావు**



**విజయనగరం కలెక్టరేట్, మార్చి 14 ప్రభాతవార్త :**
అర్హులైన నిరుపేదలందరికీ పక్కా ఇళ్లను వెంటనే ఇవ్వాలని విజయనగరం జిల్లా జాతీయ బిసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గదుల వెంకటరావు డిమాండ్ చేసారు. ఈ మేరకు మంగళవారం జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి ఎస్వీ రమణమూర్తిని కలిసి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిరుపేదలు,పేద,మధ్యతరగతి,బిసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ కులాలకు చెందిన 80శాతం మంది దినసరి కూలీలుగానూ,వ్యవసాయ కూలీలుగానూ,ఆటో రిక్షా కార్మికులుగానూ జీవనం గడుపుతున్నారని తెలిపారు. వారంతా ఇళ్లు లేక అద్దె ఇంట్లో నివాసముంటున్నారని,ప్రభుత్వం పేదరిక నిర్మూలన,సొంత ఇంటి కల కోసం వేల కోట్లతో భూమిని కొనుగోలు చేసి కాలనీల పేరుతో ఇళ్లు నిర్మించి ఇస్తోందని,అయితే హుదూద్ వంటి ప్రకృతి వైపరీత్యాల వలన సంభవించిన విపత్తుల వలన నష్టపోయిన ప్రజలకు సారిపల్లి,లంకపట్నం, సోనియానగర్ తదితర ప్రాంతాలలో నిర్మించిన ఇళ్లను ఇప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంచక పోవడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కాలనీ నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ప్రజలకు వినియోగంలో లేకపోవడం వలన శిథిలావస్థకు చేరే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసారు. జిల్లాలోని పేదలకు గృహాలు అందుబాటులో లేని పరిస్థితి ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా 80శాతం మంది ప్రజలకు మేలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిలి నాగభూషణం,వర్కింగ్ ప్రెసిడెంట్ చోడి ఆదినారాయణ,ఉపాధ్యక్షులు మలిచర్ల దుర్గారావు,కార్యదర్శి ఎస్ఎస్‌రెడ్డి,యువ నాయకులు పట్నాల వెంకటేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## చరిత్ర నిర్మాత మానవుడే అన్న కారల్ మార్క్స్

**– సిఐటియు ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ వర్ధంతి**



**సాలూరు, మార్చి 14 ప్రభాతవార్త :**
సాలూరు రూరల్ ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.వై. నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కారల్ మార్క్స్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా అంగన్వాడీ యూనియన్ నాయకులు ఆయన చిత్రపటానికి పూల దండ వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతు ప్రకృతిలో సకల జీవకోటకి భిన్నంగా మానవుడు పరికరాలు ఉత్పత్తి చేసి ప్రకృతిని తనకు బానిసగా మానవ చరిత్ర నిర్మించాడని మార్క్స్ తెలియ జేశారన్నారు. ఐరోపా ఖండంలో ఫ్యుడలిజం పై కారల్ మార్క్స్ పోరాడారని, 14వ శతాబ్దం నుండి సాంస్కృతి క పునర్విభజానికి బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు నారాయణమ్మ, అంగన్వాడీ నాయకులు, తిరుపతమ్మ, పార్వతి, అరుణ, సుభద్ర, రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## కెజీబివి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు వితరణ



**కొత్తవలస,మార్చి 14 ప్రభాతవార్త :**
మండలంలో తుమ్మికాపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు పంపిణీ చేశారు. మంగళవారం శృంగవరపుకోట నియోజకవర్గం టీడిపి యువనేత గోంప కృష్ణ కేజిబివిలో పదోతరగతి , ఇంటర్ చదువుతున్న 101 మంది విద్యార్థినులకు పబ్లిక్ పరీక్షల రాసేందుకుగాను ప్యాడ్,పెన్‌లు, ఇతర స్టేషనరి మెటీరియల్‌ను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు చదువు తున్న విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉందన్నారు. తను చదువుకున్న రోజుల్లో ఇంత మంచి మెటీరియల్ అందుబాటులో ఉండేవి కాదన్నారు. అందరూ ఏకాగ్రతతో చదివి బాగా పరీక్షలు రాసి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రు లకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యా యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికలు జరుగుతున్న తీరు ప్రజలకు రోత పుట్టిస్తోంది

**– లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి**




**విజయనగరంటౌన్, మార్చి14 (ప్రభాత వార్త) :**
రాష్ట్రంలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల తీరుని చూసి ప్రజలు నివ్వెర పోతున్నారని, ఇదే పద్ధతుల్లో వచ్చే అసెంబ్లీ ఎన్నికలు గాని జరిగే పద్ధతి ఉంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి శాశ్వతంగా సమాధి కట్టినట్టేనని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీల ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ అసమర్థత మరోసారి బయట పడిందన్నారు. పోటీలో ఉన్న నాయకులు తమకు ఇష్టమొచ్చిన రీతిలో ప్రచారం, పంపకాలు చేసారని, ముఖ్యంగా అధికార పార్టీ నేతల చర్యలు అంతులేని స్థాయిలో సాగాయన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో కనీస విద్యార్హతలు లేని వారితో ఓట్లు వేయించడం మరీ విడ్డురంగా మారిందని, ఎన్నికలు అపహాస్యంగా మరిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దర్జాగా దొంగ ఓట్లు వేసినా, రిగ్గింగ్ జరిగినా, ప్రచార మాధ్యమాల్లో వార్తలు వస్తున్నా రాష్ట్ర ఎన్నికల కమిషన్ మౌనం ఎందుకు వహించిందో అర్ధం కాలేదన్నారు. రాజకీయ పార్టీల బరితెగింపును అడ్డుకునే నాథుడు లేని పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందన్నారు. రాజకీయాలు పార్టీలకి అతీతంగా హుందాగా విద్యావంతులతో జరగవలసిన పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎన్నికలు పంచాయతీ ఎన్నికలను మరిపించాయని భీశెట్టి ఆరోపించారు. సామాన్యులు, నిజాయితీ పరులు ఎన్నికల్లో పనికిరాని స్థితికి రాజకీయాలను దిగజార్చారని మండిపడ్డారు.

## నీట్‌లో డా.పూజితకు ఆలిండియా ర్యాంకు



**గజపతినగరం, మార్చి 14 ప్రభాతవార్త :**
గజపతినగరానికి చెందిన డాక్టర్ పి.లక్ష్మీపూజిత ఇటీవల నిర్వహించిన నీట్ పిజీ ఎంట్రన్స్‌లో ఉత్తమ ర్యాంకు సాధించింది. ఈ నెల 5వ తేదీన జరిగిన నీట్ పీజీ పరీక్షల ఫలితాలను మంగళవారం సాయంత్రం విడుదల చేసారు. డా.పూజిత ఈ ఫలితాల్లో ఆలిండియా 22వ ర్యాంకు సాధించారు. పూజితకు 696 స్కోరు లభించింది. దీంతో కుటుంబసభ్యులు ఆనందోత్సహాల్లో మునిగి తేలారు.పూజిత తల్లి గడసాం పాఠశాలలో హెచ్.ఎంగా పని చేస్తున్నారు. తండ్రి సన్యాసిరావు అదే పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. తమ కుమార్తెకు ర్యాంకు పట్ల వారు ఆనందం వ్యక్తం చేసారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి



**మక్కువ, మార్చి 14 ప్రభాతవార్త :**
మండలంలో మక్కువ శంబర రోడ్డులో మంగళవారం నాడు ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. మండలంలోని మరిపి వలస గ్రామానికి చెందిన కోట బాలు దబ్బగడ్డ గ్రామానికి చెందిన కార్తీక్ ఇద్దరు ఇంటర్మీడియట్ ఓ ప్రైవేటు కళాశాలలో చదువుతున్నారు పరీక్షల నిమిత్తం హాల్ టికెట్ కోసం కాలేజీకి వెళ్లి తిరిగి వస్తుండగా మక్కువ సమీపంలో రక్షిత మంచినీటి పథకం ట్యాంకు దగ్గర వీరు నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పటంతో వెనక కూర్చున్న కోట బాలు అక్కడికక్కడే మృతి చెందాడు కార్తీక్ కు స్వల్ప గాయాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్టు సమాచారం.

## టెన్త్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**– జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.డి.వి.రమణ**



**వీరఘట్టం, మార్చి 14 ప్రభాతవార్త :**

ఏప్రిల్3 నుంచి జరుగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఎక్కడా ఎటువంటి అవకతవకలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.డి.వి.రమణ ఆదేశించారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడారు. ఈ ఏడాది 10,714 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. ఇందులో 5442 మంది బాలికలు, 5272 మంది బాలురు ఉన్నారన్నారు. వీరి కోసం 64 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 150 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులను నియమించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే పార్వతీపురం మన్యం జిల్లాలో టెన్త్ పరీక్షలకు 36 జోన్లుగా ఏర్పాటు చేశామన్నారు. 19 'సి' సెంటర్‌లు గానుమరో నాలుగు అత్యంత సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారన్నారు. తగినంత పర్నీచర్, ఫ్యాన్‌లు, తాగునీరు, అత్యవసర వైద్య సదుపాయాన్ని ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు నేలపైన కాకుండా బెంచీలపైనే కూర్చుని పరీక్ష రాసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈయనతో పాటు డిప్యూటీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎపిఓ హరి, సిసి సూరజ్, హెడ్మాస్టర్ సుధీర్ తదితరులు ఉన్నారు.

## దుమ్మెద మాజీ సర్పంచ్ రామునాయుడు కన్నుమూత



**గరివిడి, మార్చి 14 ప్రభాతవార్త :**

మండలంలోని దుమ్మెద గ్రామ మాజీ సర్పంచ్ మలకల రామునాయుడు (91) మంగళవారం కన్నుమూశారు. ఈయన వయోపరమైన అనారోగ్యంతో గత కొద్ది రోజులుగా బాధపడుతూ విశాఖపట్నంలో గల ఒక ప్రైవేటు ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. దుమ్మెద గ్రామాన్ని తన ఇంటి పేరుగా మలచుకున్న రామునాయుడు 40 ఏళ్ళుగా సర్పంచ్‌గా కొనసాగారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ సర్పంచ్‌గా అవార్డు స్వీకరించిన రామునాయుడు, అత్యధిక ఏళ్ళు సర్పంచ్‌గా కొనసాగిన రామునాయుడు రాష్ట్రపతి ద్వారా ప్రశంసలు, జ్ఞాపిక అందుకున్నారు. నిగర్వి, ఉత్తమ సేవకులుగా నిలిచిన ఎలకల రామునాయుడు మృతి చెందడం పట్ల దుమ్మెదలో విషాదచాయలు అలుముకున్నాయి. కాంగ్రెస్ పార్టీలో గత 50 ఏళ్ళుగా కొనసాగిన ఆయన గత పదేళ్ళుగా వైకాపాలో కొనసాగుతున్నారు. రామునాయుడు మృతి పట్ల వైకాపా, టీడీపీ, జనసేన, కాంగ్రెస్, కమ్యూనిస్టు నాయకులు ఇతర విద్యావేత్తలు తీవ్ర దిగ్బ్రాంతికి గురై సంతాపం వ్యక్తం చేశారు. ఈయన కుటుంబీకులు రాజకీయాల్లో కొనసాగుతున్నారు.

## ఎన్నికల కోడ్‌తో తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం



**కురుపాం, మార్చి 14 ప్రభాతవార్త :**

కురుపాం మండల సమావేశంనకు సభ్యులు వచ్చారు.. వెళ్లారు అనిపించారు.. మంగళవారం కురుపాం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ శెట్టి పద్మావతి అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఇంక ఉండడంతో సమావేశంలో ఎట్టి హామీలు గాని చర్చించడం గాని జరపరదని సభ్యులు కలయిక మాత్రమే జరగాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అయితే గత మండల సర్వసభ్యసమావేశం జరిగి మూడు నెలలు అయింది. ఈ సమయంలో సమావేశం జరగకపోతే సభ్యులు సభ్యత్వం పోయా అవకాశం ఉంది కనుక సమావేశం నిర్వహించి ఎట్టి చర్చ జరగకుండా సమావేశం వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓ శివరామప్ప ప్రకటించరు. దీనితో సభ్యులు వచ్చారు వెళ్లారు అనేవిదంగా జరిగింది. ఈ సమావేశానికి జేడీపీటీసీ సుజాత మండల శాఖ అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## కంబరలో అల్బెండజోల్ మాత్రలు పంపిణీ



**వీరఘట్టం, మార్చి 14 ప్రభాతవార్త :**

నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని కంబర గ్రామంలో అల్బెండజోల్ మాత్రలను వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పంపిణీ చేశారు. పాఠశాలలో 68 మంది విద్యార్థులకు, కంబర, కాగితాడలోని మూడు అంగన్వాడీ కేంద్రాల్లోని 36 మంది చిన్నారులకు ఈ మాత్రలను దగ్గరుండి మింగించారు. వీటి యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం హేమలత, ఎంఎల్‌హెచ్ఓ రామకృష్ణ, ఆశా వర్కర్లు ఆర్.ప్రభావతి, పి.ఆదిలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## నులి పురుగుల నివారణతో ఆరోగ్యం



**పార్వతీపురం, మార్చి 14 ప్రభాతవార్త :**

నులి పురుగుల నివారణతో ఆరోగ్యం కలుగుతుందని పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని పాలకొండ పట్టణం నీలమ్మ కాలనీ యు.పి. హెచ్.సి వద్ద, భామిని డా.బి.ఆర్. అంబేడ్కర్ గురుకులంలో సబ్ కలెక్టర్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని పూర్వ శ్రీకాకుళం జిల్లా పరిధిలో భామిని, సీతంపేట, పాలకొండ, వీరఘట్టం మండలాల్లో చేపట్టారు. ఈ సందర్భంగా చిన్నారులకు నులి పురుగుల నివారణ మాత్రలు వేయించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యం మహాభాగ్యం అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బగాది జగన్నాథరావు మాట్లాడుతూ 12 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అర మాత్ర, 25 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలలో 1 మాత్ర గుండ చేసి ఇవ్వటం జరిగిందని అన్నారు. 19 సంవత్సరాల లోపు వయస్సు గల వారికి 400 ఎం.జి అల్బెండజోల్ ఒక మాత్ర చొప్పున ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్, కళాశాలల్లో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. మంగళవారం మాత్రలు తీసుకొని వారికి 18వ తేదీ వరకు నిర్వహించే మాప్ అప్ కార్యక్రమంలో మాత్రలు అందించి మింగించడం జరుగుతుందని అన్నారు. మాత్రలు తీసుకోవడంతో పాటు పిల్లలకు చేతుల పరిశుభ్రత, చెప్పులు ఉపయోగించుట, బహిరంగ మల విసర్జన నిర్మూలన వంటి విషయాలపై ఆరోగ్య అవగాహన కల్పించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఎస్.కె ప్రాజెక్టు అధికారి డా. ధవళ భాస్కరరావు, డెప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా. కె.విజయ పార్వతి, పాలకొండ కమీషనర్ ఎస్.సర్వేశ్వరావు, డిటిసిఓ డా.ఏ.శ్యామ్ కుమార్, జిల్లా ఇమ్యూ నైజేషన్ అధికారి డా.టి.జగన్మోహనరావు, భామిని ఎంపిపి తోట సింహాచలం, పాలకొండ ఎంపిపి బి.భాను గురుకులం ప్రిన్సిపాల్ ఎం.విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవి రావుకు ఓటు వేసినవారికి కృతజ్ఞతలు



**విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత**

**విజయనగరం, మార్చి 14 ప్రభాతవార్త :**

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ బలపరిచిన డాక్టర్ వేపాడ చిరంజీవిరాకు తమ మొదటి, రెండో ప్రాధాన్య ఓటు వేసిన వారందరికీ విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఆమె విజయనగరంలోని తన కార్యాలయానికి వచ్చిన కార్యకర్తలతో సోమవారం నాటి ఎన్నిక పోలింగ్ సరళిపై సమీక్షించారు. ఉత్తరాంంధ్రలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా చిరంజీవిరావుకు బాగా ఓట్లు పడినట్లుగా తెలుస్తుందని, చిరంజీవి రావు విజయంపై ధీమా వ్యక్తం చేశారు.

**ఆర్ఆర్ఆర్ సినీ బృందానికి అభినందనలు :**

విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత తెలుగు సినీ కీర్తి బావుటాను తొలిసారి అంతర్జాతీయ యవనికపై రెపరెపలాడించిన ఆర్ఆర్ఆర్ సినీ బృందానికి విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత అభినందనలు తెలిపారు. తెలుగు సినిమా పాటకు ఆస్కార్ అవార్డ్ రావడం తెలుగు వారందరు గర్వించదగ్గ సందర్భమన్నారు. తెలుగు మరిన్ని అవార్డులు రావాలని ఆకాంక్షించారు.

# మత్స్య సంపదను దోచుకుంటున్నారు



**వంగర, మార్చి 14 ప్రభాతవార్త :**

మడ్డువలస డ్యాం రాత్రివేళల్లో అక్రమంగా మత్స్య సంపదను దోచుకుం టున్నారు. మత్స్యశాఖాధికారులుగాని పట్టించుకోవడం లేదని విమర్శలు బహాటంగా వినిపిస్తున్నాయి. లీజు చెల్లించకుండా, డ్యాం చేపలు వేట చేయ కూడదని హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, రాత్రివేళల్లో చేపలు అక్రమంగా మత్స్య సంపదను కొల్లగొడుతున్నారన్న విమర్శలున్నాయి. ఇటీవల పటువర్ధనం గ్రామానికి చెందిన ముగ్గురిని, వంగరలో ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకుని, మళ్ళీ డ్యాంలో వేట చేస్తే ఊరుకునేది లేదని, పోలీసులు హెచ్చరిస్తూ, పూచి కత్తులు కట్టించి విడచి పెట్టినట్లు తెలిసింది. అయితే మండలంలో ఒకటి, రెండు రేవుల్లో తప్ప, మొత్తం దాదాపు 10 నుంచి 15 రేవులు వరకు ఫిషరీస్ సభ్యులు, సభ్యులు కాని వ్యక్తులు కూడా రాత్రి వేళల్లో పూర్తిగా మడ్డువలస డ్యాంలో గల నీటినంతటనీ, మడ్డువలస ఇంజినీరింగ్ అధికారులు విడచిపెడుతుండడంతో, డ్యాం ఎండిపోతుండడంతో డ్యాంలో ఉన్నటువంటి చేపలను వెంట, వెంటనే అక్రమంగా చేపలు వేటలు చేసి సొమ్ము చేసుకుంటున్నట్లు సర్వత్రా ఆరోపణలున్నాయి. అర్థరాత్రి వేటలు చేసి వేకువున నాలుగు గంటల నుండి, ఐదు గంటల లోపల వేట చేసిన మత్స్య సంపదను పార్వతీపురం, బొబ్బిలి తదితర పట్టణ ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుని జేబులు నింపుకుంటున్నారన్న విమర్శలున్నాయి. డ్యాంలో మత్స్య సంపదను వేట చేయాలంటే, ప్రభుత్వానికి లీజు ముందుగా కట్టి ఫిషరీస్ సీతారామ సొసైటీ వారుకాని, వారి తరపున ఎవరైననుసొసైటీ వారు ఇష్టంతో లీజు చెల్లించవలసి ఉంటుంది. అయితే గత ఏడాదికి సంబంధించిన 1431 ఫసలీ లీజు సొమ్ము, 12 లక్షల రూపాయలవరకూ, అంతే కాకుండా, గతబకాయి 1428 లీజునిధులు సుమారుగా 9.50 లక్షల రూపాయలు వరకూ ప్రభుత్వానికి చెల్లింవలసి ఉన్నప్పటికీ, సంబందిత అధికారుల నిర్లక్ష్యం, తదితరుల నిర్వాకం వల్ల ఇంతవరకూ లీజు చెల్లించ కుండానే, గత నెల రోజుల క్రితం వరకూ డ్యాంలో వేటలు మొదలు పెట్టి సొమ్ము చేసుకున్నారు. ప్రస్తుతం, మత్స్యసంపదను కొల్ల గొట్టటానికే, డ్యాం లోపలకున్నటు వంటి నీరునంతటిని బయటకు, పంటపొలాలకు కోసమని కాల్వల ద్వారా నీరును, మడ్డువలస ఇంజినీరింగ్ అధికారులు ఇష్టానుసారంగా విడచి పెడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లీజు చెల్లించే సరికి డ్యాంలో మత్స్యసంపదను మొత్తాన్ని అక్రమంగా తరలించుకుపోయినా అచ్చర్యపోనక్కర్లేదు. మరిలీజు చెల్లించే దెప్పుడో చూడాలి.

## ఘనంగా సామాలమ్మతల్లి పండుగ



**శృంగవరపుకోట, మార్చి 14 ప్రభాతవార్త :**

మండలంలోని బొడ్డవర రైల్వే స్టేషన్ వద్ద శ్రీసామాలమ్మ తల్లి అమ్మవారి పండుగ మహోత్సవం కార్యక్రమం మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. సోమవారం తొలేళ్ళ ఉత్సవంతో ప్రారంభమైన పండుగ మహోత్సవం మంగళవారం అనుపోత్సవంతో ముగిసింది. ఈసందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు చుట్టు పక్కల ఉన్న పలు గ్రామాలు నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈమేరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమ్మవారి ఆలయం వద్ద భారీ అన్న సమరాధన కార్యక్రమం నిర్వహించారు. గత40 ఏళ్లుగా ప్రతీ యేటా సామాలమ్మతల్లి పండుగను ఘనంగా నిర్వహిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. మొత్తం మీద సామాలమ్మతల్లి అమ్మవారి పండుగ మహోత్సవం కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు.

## రాజాంలో అడ్డగోలుగా నిర్మాణాలు

**– చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు**



**రాజాం, మార్చి 14 ప్రభాతవార్త :**

పట్టణంలో ఏదో పెద్ద ప్రమాదం చోటుకుంటేనో... అగ్ని ప్రమాదాలకు గురైతేనేమోగాని.. అప్పుడు అధికారులు చలించి పరుగులు తీస్తారు. ఇదే కోవలో రాజాం మున్సిపాలిటీ కొన్ని భవన సముదాయాలు దర్శనమిస్తుంటాయి. మున్సిపాలిటీ పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారులు చేతివాటానికి అలవాటు పడి అక్రమ కట్టడాలకు అనుమతులు ఇవ్వడంతో భవన యజమానులు రెచ్చిపోతున్నారు. ఈ మధ్యకాలంలో రాజాం మెయిన్ రోడ్‌లో ఉన్న మాధవబజార్‌లో ఉన్న శ్రీ రాజ్యలక్ష్మి బట్టల దుకాణం మూడో అంతస్తు నుండి ఒక భవన కార్మికుడు పై నుండి కిందకు పడి మృతి చెందాడు. కాని ఆ భవనంపై ఎటువంటి చర్య తీసుకోలేదు. ఇలాంటి నిర్మాణాలకు ఎక్కడపడితే అక్కడ అనుమతులు ఇవ్వడంతో ఈ విధంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి నిర్మాణాలు చేపట్టాలంటే మున్సిపల్ అధికారులు, వుడా అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలి. ఇవి ఏమీ చూడకుండా అమ్యామ్యాలకు అలవాటు పడి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంతో ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పై అధికారులు స్పందించి ఇలాంటి అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుని కూల్చవలసిందిగా స్థానికులు కోరుతున్నారు.

## పబ్లిక్ హెల్త్ ఎస్ఇని కలిసిన వైస్ చైర్మన్ వంగపండు



**సాలూరు, మార్చి 14 ప్రభాతవార్త :**

సాలూరు మున్సిపల్ పరిధిలో ఉన్న 14 అండ్15 ఫైనాన్స్ పనుల గురించి పట్టణ ప్రజలు వేసవికాలంలో మంచినీటి కొరత వలన పడుతున్న ఇబ్బందులు ఇంకా వేగావతి రిజర్వాయర్ నుండి పట్టణానికి మంచినీటి పైపులైన్ పనులు త్వరితగతిన జరిపిం చాలని పబ్లిక్ హెల్త్ ఎస్ఇ కె.రాజారావు దృష్టికి తీసుకెళ్లామని ము న్సిపల్ వైస్ చైర్మన్ వంగపండు. అప్పలనాయుడు స్థా నిక విలేకరులకు తెలిపారు. మంగళవారం ఆయన చెప్పిన వివరాలు ప్రకారం సాలూరు మున్సిపాలిటీ డి.ఈ. కొరత ను భర్తీ చేయాలని కోరామన్నారు. సమస్యలు విన్న ఎస్.ఇ. రాజారావు సానుకూలంగా స్పందిస్తూ 14 అండ్ 15 ఫైనాన్స్ పనుల బిల్లులు అలాగే పైప్‌లైన్ సంబంధించిన బిల్లులు అప్లోడ్ చేశామని బిల్లులు విడుదల అయితే మరింత అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని భరోసా ఇచ్చారన్నారు. అంతేకాకుండా డిఇ కొరత గురించి ఇఎన్‌సితో మాట్లాడి త్వరలో భర్తీ చేస్తామన్నారని తెలిపారు. వైసిపి నాయకులు తాడ్డి శంకరరావు, యశోదకృష్ణ, భవిరెడ్డి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

**వంగర, మార్చి 14 ప్రభాతవార్త :**

ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయని, మడ్డువలస జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరావు, కామర్స్ అధ్యాపకులు ఈశ్వరరావు తెలియజేశారు. ఈనెల 15 నుంచి 29 వరకు ఇంటర్మీడియట్, ప్రథమ, ద్వితీయ పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షలకు ఈ మండలంలోగల మూడు కాలేజీలకు సంబంధించిన 452 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాయనుననట్లు తెలిపారు. ఇందులో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు మడ్డువలస జూనియర్ కాలేజీ,మడ్డువలస జిఎంసీ బాలయోగి గురుకుల కాలేజీ విద్యార్థులు, వంగర కస్తూరీబా బాలికల కాలేజీ విద్యార్థులు 245 మంది,ఇంటర్ సెకండియర్ రెండు కాలేజీ విద్యార్థులు మాత్రమే మడ్డువలస కాలేజీలో 207 మందివిద్యార్థులు ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష రాయనున్నారు. వంగర కేజీబివీకి ఈ ఏడాది ఇంటర్ ప్రథమ సంవత్సరానికికు ప్రభుత్వం అనుమతి ఇవ్వటం వల్ల, ఈ ఏడాది ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులు మాత్రమే పరీక్షలు మడ్డువలస కాలేజీలో రాయనున్నారు.మడ్డువలస జూనియర్ కాలేజీ విద్యార్థులు,మడ్డవలస అంబేద్కర్ రెసిడెన్షియల్ జూనియర్ మహిళా కాలేజీ విద్యార్థులు, మాత్రమే ప్రథమ, ద్వితీయ, పరీక్షలు అందరూమడ్డువలస జూనియర్ కాలేజీలో రాయనున్నారు. బుధవారం నుంచి రాస్తున్న ఇంటర్ పరీక్షలకు మడ్డువలస జూనియర్ కళాశాలలో తొమ్మిది గదుల్లో సీసీ కెమెరాలు మధ్య పరీక్ష రాయనున్నారు. మంగళవారం నాటికే పరీక్షకు అన్ని సిద్ధం చేసినట్లు కాలేజీ ప్రిన్సిపాల్ నారాయణరావు, కామర్స్ అధ్యాపకులు ఈశ్వరరావు తెలియజేశారు. మొత్తం ఈ పరీక్షలకు 16 మంది ఇన్విజిలేటర్లు వున్నారు. జూనియర్ కాలేజీలో ఆరుగురు అధ్యాపకులు ఉండగా, 10 మంది ఉపాధ్యాయులు కావాలని కోరగా మండల విద్యాశాఖాదికారిని కోరగా, 10 మందిని ఆయన పంపించారు.

## విజయనగరంలో ఆస్కార్ సంబరాలు



**విజయనగరం, మార్చి 14 ప్రభాతవార్త :**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సంచలనాల తెలుగు దర్శకులు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కి, ప్రపంచ సినీ ప్రేక్షకుల మన్ననలు పొందిన ఆర్.ఆర్.ఆర్ చిత్రంలో నాటు నాటు పాటకు ప్రపంచ సినీలోకంలో అత్యంత ఉన్నతమైన ఆస్కార్ అవార్డు దక్కించుకున్న శుభతరుణంలో.. నందమూరి తారక రామారావు సేవాసమితి అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కుమార్, యు.శ్రీను మరియు అంజనీపుత్ర చిరంజీవి ప్రజాసేవాసంఘం, బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కోయ్యాన లక్ష్మణ్ యాదవ్, లోపింటి కళ్యాణ్ సంయుక్తంగా స్థానిక ఎస్.సి.ఎస్. థియేటర్‌లో మంగళవారం ఉదయం సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా మెగా ఫ్యామిలీ సీనియర్ అభిమాని కె. కృషారావు, థియేటర్ అసిస్టెంట్ మేనేజర్ కుమార్ కేక్‌ను కట్ చేసి వేడుకలను జయహో నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎన్.టి.ఆర్.సేవా సమితి వ్యవస్థాపకులు ఎం.అప్పారావు, అంజనీ పుత్ర చిరంజీవి బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామ కృష్ణారావు(బాలు) మాట్లాడుతూ.. ఇంతవరకు సినీ పరిశ్రమలో తమవంతుగా తమ నటనా విశ్వ రూపంతో "విశ్వ విఖ్యాత నటుడు నందమూరి తారక రామారావు", మెగాస్టార్ చిరంజీవి తెలుగు వారి ఖ్యాతిని పెంచారు. ఆ తరువాత తమ నటనా ప్రతిభకు తార్కాణమైన ఆర్.ఆర్.ఆర్. చిత్రంలో నటనతో అలరించి గ్లోబల్ స్టార్స్ అయ్యారని అన్నారు. తెలుగుకు అచ్చమైన సాంప్రదాయమైన పదాలతో నాటు నాటు పాటను రచించిన చంద్ర బోస్, దానికి వీణుల విందైన సంగీతాన్ని అందించిన ఎం.ఎం.కీరవాణి కు ఈ సినిమాకు పనిచేసే ప్రతీ సినీ కార్మికుడుకు పేరుపేరునా కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గ్లోబల్ స్టార్స్ రామ్ చరణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానులు వైస్ ప్రెసిడెంట్ శ్రీను, సూరిబాబు,అప్పలరాజు,సురేష్, ప్రసాదు,శ్రీను,ఎం రమేష్, ఎ.గౌరీ, పాపారావు, రాము, సురేష్, సి.హెచ్.వాసు, జి.రాము, చుక్కా రవి, కనపాక సూరిబాబు, పైడ్రాజు, దుర్గారావు, లింగమూర్తి, రొయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషి వల్లే అధిక శాతం పోలింగ్

**పార్టీ శ్రేణులకు అభినందనలు : ఎమ్మెల్యే బొత్స**



**గజపతినగరం, మార్చి 14 ప్రభాతవార్త :**

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ వరకు నిరంతరం శ్రమించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అభినందనలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడు దల చేశారు. పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపు కోసం అహర్నిశలు తనతో పాటు పార్టీ ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఏఎంసీ చైర్మన్ లతోపాటు మండల పార్టీ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు ఎంతో శ్రమించారని పేర్కొన్నారు. నియోజకవర్గం నుంచి అధిక శాతం ఓట్లు నమోదయ్యేలా సమిష్టిగా అందరూ కృషి చేశారని తెలిపారు ప్రచారం నాటి నుంచి పోలింగ్ వరకు అదే స్పూర్తితో పనిచేయడం అభినందనీయమని పేర్కొన్నారు ఇదే స్పూర్తితో రానున్న అసెంబ్లీ ఎన్నికల వరకు పనిచేయాలని కోరారు. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## కష్టించి పనిచేస్తే విజయం తథ్యం



**విజయనగరం కలెక్టరేట్, మార్చి 14 ప్రభాతవార్త :**

కష్టించి పనిచేస్తే ఎలాంటి పనిలోనైనా విజయం సాధించవచ్చని, అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని జెఎన్టీ యు-జివి ప్రిన్సిపాల్ ప్రొ.కె. శ్రీకుమార్ అన్నారు. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోజియం మంగళవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎ.పి ట్రాన్స్‌కో ఎస్.ఈ కోటేశ్వర రావు మాట్లాడుతూ జీవితంలో ప్రతి విషయాన్ని కూలంకషంగా బ్యాలెన్స్ చేసుకోగలిగితే ఎలాంటి పనిలోనైనా విజయం సాధించవచ్చన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా డా.వి.ఎస్.వకుళ,ఇఇ విభాగాధిపతి ఎ.పద్మజ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియెట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**వీరఘట్టం, మార్చి 14 ప్రభాతవార్త :**

ఈ నెల 15వ తేదీ నుంచి జరగనున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్, చీఫ్ సూపరింటెండెంట్ పి.శంకరరావు మంగళవారం విలేకర్లకు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళా శాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో గాయత్రి కాలేజీతో పాటు రేగులపాడులోని కెజిబివి కాలేజీ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ మూడుకాలేజీల నుంచి ప్రథమ సంవత్సరం 289 మంది ద్వితీయ సంవత్సరం 257 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన తెలిపారు. 14 రూమ్‌లు, 15 మంది ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందన్నారు. ప్రతి రూంకు సిసి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. ఒక్క నిమిషం ఆలస్యాన్ని కూడా ఇంటర్ బోర్డు అనుమతించబోదని శంకరరావు తెలిపారు.

## వైద్య శిబిరాన్ని నిర్వహించిన అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్



**విజయనగరం, మార్చి14 (ప్రభాత వార్త) :**

అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న చెంచుల కోలనీ, చర్చ్‌లో మంగళవారం ఉదయం పి.జి.స్టార్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జనసేన పార్టీ సీనియర్ నాయకులు, క్లబ్ అధ్యక్షుడు త్యాడ రామ కృష్ణారావు (బాలు) నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-102 గవర్నర్ కర్రోతు సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా హెచ్ 3ఎన్2 వైరస్‌తో కూడిన ఫ్లూ జ్వరాలతో బాధపడుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో ఇటువంటి వైద్య శిబిరాలు ప్రజలకు బాగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పి.జి.స్టార్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎ.కామేశ్వరరావు, లాబ్ టెక్నీషియన్ కాంత, హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ అభిషేక్ సేవలందించిన వైద్య శిబిరంలో వచ్చిన రోగులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన రోగులకు మందులిచ్చి, బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కొయ్యాన లక్ష్మణ్ యాదవ్, డిస్ట్రిక్ట్-102 క్యాబినెట్ సెక్రటరీ టి.చిరంజీవిరావు, ప్రముఖ సంఘ సేవకులు, మాజీ డిస్ట్రిక్ట్-102 గవర్నర్ డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు, క్లబ్ గౌరవ అధ్యక్షులు ఎ.తిరుపతి రావు, శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు చెల్లూరి శ్రీనివాసరావు (సి.హెచ్.రమణ), సభ్యులు రవి, శ్రీను, రాజు పాల్గొన్నారు.

# యువతే దేశ సంపద

## ఎంపీ జీవీఎల్ నరసింహారావు



విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సుధీర్, సోలంకి నమస్తే ఇండియా గ్రూప్ అధినేత నిర్వహించిన ఉత్తమ మహిళా సమాజ సేవకులను గుర్తించే కార్యక్రమం నిర్వహించారు. విజయనగరం, జిల్లాకి చెందిన రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ అయిన ఊహా మహంతి శ్రీకాకుళం, విజయనగరం గిరిజన ప్రాంతాలలోని గిరిజనులకు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ అభినందన సర్టిఫికేట్ అందజేశారు. ప్రకృతి చికిత్సాలయం మహారాణిపేట ఆవరణలో ఊహా మహంతికి జరిగిన అభినందన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జీవీఎల్ నరసింహారావు రాజ్యసభ మెంబర్ ఊహా మహంతికి సర్టిఫికేట్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జీవీఎల్ ప్రసంగిస్తూ మహిళ లందరూ మద్యమూ నిలవాలని దేశ జనాభాలో అధిక శాతం ఉన్న యువత మన దేశ సంపద అని లింగ బేదం లేకుండా మహిళలు దేశప్రగతికి కృషి చేయాలని కోరారు. నేటి సమాజంలో మహిళలు వ్యాపార, పారిశ్రామిక వేత్తలుగా రాష్ట్రపతులుగా ప్రధాన మంత్రులుగా గవర్నరు మంత్రులుగా దేశానికి సేవలందిస్తూ మార్గదర్శకులుగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్ డాక్టర్ ఎస్ లక్ష్మీనారాయణ డాక్టర్ ఎస్ (శ్రీలక్ష్మీ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధులు డాక్టర్ సురేష్, సరోజ తదితరులు పాల్గొన్నారు.

# గీతం బిజినెస్ స్కూల్ విద్యార్థుల రక్తదానం



రుషికొండ, మార్చి 14, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. గీతం బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ అమిత్‌భద్ర, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై స్వచ్ఛంద రక్తదానం చేసిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని తద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యపడుతుందన్నారు. ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న గీతం ఎక్స్‌లెన్స్ మీట్ (జెమ్-2022) యువజనోత్సవంలో భాగంగా చేపడుతున్న ముందస్తు కార్యక్రమాలను సామాజిక సేవతో ముడిపెట్టడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఆయా విభాగాల ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరాన్ని జెమ్-2022 సిఇఒ డాక్టర్ పరమ్దీప్ షేక్ సంధానకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వర్ధప్రసాద్, ప్రొఫెసర్ మంజుశ్రీనాయుడు మేనేజ్మెంట్ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పెద్దఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. ఎన్టీఆర్ రక్తనిధి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సాంకేతిక సవాళ్లకు యువత సిద్ధం కావాలి



ఏయూ, మార్చి 14, ప్రభాతవార్త

సాంకేతిక ప్రగతి ఆవిష్కరణలు విసిరే సవాళ్లను స్వీకరించడానికి యువత సిద్ధంగా ఉండాలని పల్సస్ సంస్థ సిఈఓ డాక్టర్ జి శ్రీనుబాబు అన్నారు. మంగళవారం ఏయూ అసెంబ్లీ మందిరంలో నిర్వహించిన ఫార్మశీ కళాశాల 72వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏయూ ఫార్మశీ కళాశాల విద్యార్థిగా చేరిన నాటి నుంచి నేడు సీఈఓగా ఎదగిన ప్రస్థానం విద్యార్థులకు వివరించారు. కళాశాల విద్యార్థిగా చేరిన నాటి నుంచి నేడు సీఈఓగా ఎదిగిన ప్రస్థానం విద్యార్థులకు వివరించారు. ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ యువతో ఉద్భవించే నవ్య ఆలోచనలు కార్యరూపంలో చూపాలన్నారు. విశ్రాంత ప్రిన్సిపాల్ ఆచార్య కెవి రమణమూర్తి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న బహుళ నైపుణ్యాలను ప్రస్ఫుటం చేయడానికి ఆర్గనైజేషనల్ స్కిల్స్ పెంచడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు జి గిరిజా శంకర్, ఏ కె ఎం పవార్, కె ఈశ్వర్‌కుమార్, ఎం మురళీకృష్ణకుమార్ పి శైలజ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి



జగదాంబ, మార్చి 14, ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళిలని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. జనసేన పార్టీ స్థాపించి తొమ్మిది వసంతాలు పూర్తిచేసుకుని పదో వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రక్తదాన శిబిరంను ఏర్పాటు చేసి జనసేన జెండాను ఎగురవేసి జనసైనికులు జెండా వందనం చేశారు. అనంతరం పది కేజీల కేక్ కట్‌చేసి జనసైనికులకు అందజేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రోటరీ బ్లడ్‌బ్యాంక్ ఆధ్వర్యంలో జనసైనికులు, అభిమానులు పాల్గొని రక్తదానం చేశారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వందమందికి పైగా జనసైనికులు, వావీర మహిళలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో చెతన్య, రూప, శేఖర్, పీతల మధుసూధన్‌రావ్, పండు, సత్యం, తిరుమల, రవి, కిషోర్ పాల్గొన్నారు.

# నులిపురుగులు నివారణ మాత్రలు పంపిణీ



ఆరిలోవ, మార్చి 14, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం నులి పురుగులు దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు, గర్భవతులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షులు కన్నెటీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ బరువు తక్కువగా ఉన్న విద్యార్థుల గృహాలకు వెళ్ళి తల్లిదండ్రులకు వివిధ సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చొక్కాకుల అర్జున్, సచివాలయం ఎఎన్ఎం పద్మ, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 15, 16 తేదీల్లో యువక్రాంతి పేరిట యూత్ ట్రైనింగ్ క్యాంప్



జగదాంబ, మార్చి 14, ప్రభాతవార్త

రాష్ట్ర యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ నెల 15,16 తేదీల్లో యువ క్రాంతి పేరుతో యూత్ ట్రైనింగ్ క్యాంప్‌ను దొండపర్తిలో గల సింకాగ్రాండ్ హోటల్లో నిర్వహించనున్నట్టు రాష్ట్రయువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లక్కరాజు రామారావు తెలిపారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు గొంపా గోవింద్‌రాజు ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఐవైసీ జాతీయ కార్యదర్శి మమతా నాగిరెడ్డి హాజరై వివరాలు వెల్లడించారు. అనంతరం రామారావు మీడియాతో మాట్లాడుతూ పై కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలు హాజరవుతారని వెల్లడించారు. యూత్ జోడో, బూత్‌జోడో ప్రతి బూత్‌లెవల్‌కు పదిమందియువతను కాంగ్రెస్‌లో కార్యకర్తలను చేర్చుకోవడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. కార్యక్రమంలో ఐవైసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, శివకుమార్, కార్యదర్శి మణికుమార్,నగర అధ్యక్షుడు సతీష్ పాల్గొన్నారు.

# ఎవిఎన్‌లో విద్యార్థులకు గణితశాస్త్ర, స్టాటస్టిక్స్‌లో క్విజ్ పోటీలు



జగదాంబ, మార్చి 14, ప్రభాతవార్త

నగరంలోని మిసెస్ ఎవిఎన్ కళాశాలలో గణిత శాస్త్ర,స్టాటిస్టిక్స్ లో విద్యార్థులకు క్విజ్ పోటీలు, సెమినార్ నిర్వహించారు. సెమినార్‌కళాశాల కరస్పొండెంట్ ఎవి అదీప్‌భానోజీరావు అధ్యక్షులుగా ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సింహాద్రినాయుడు విద్యారుధలను ఉద్దేశించి స్టాటస్టిక్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంకు రిసోర్స్‌పర్సన్‌గా ఇండియన్ స్టాటస్టిక్స ఇనిస్టిట్యూట్ విశ్రాంతప్రొఫెసర్ టిజె రావు, ఎన్ఎస్ఒ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్.కిరణ్‌కుమార్ వ్యవహరించారు. టిజెరావు విద్యార్థులను ఉద్దేశించి గణిత శాస్త్రానికి, స్టాటస్టిక్స్ యొక్క అనువర్తనాలు వివరించారు. ఆర్.కిరణ్‌కుమార్ విద్యార్థులను ఉద్దేశించిస్టాటస్టిక్స్ లోఉన్న ఉద్యోగ అవకాశాలనుతెలిపారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా కళాశాల గణిత, స్టాటస్టిక్స్ శాస్త్రో విభాగాధిపతి పి.గాందీవ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎవిఎన్‌కళాశాల విద్యార్థులతో పాటు బివికెకళాశాల, సెయింట్‌జోసెఫ్ కళాశాల,లంకపల్లి బులయ్య కళాశాల, ప్రిజమ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. క్విజ్‌లో విజయంసాధించిన విద్యార్థులకు బహుమతి ప్రదానంచేసారు. ఈ కార్యక్రమంలో ఎవిఎన్ గణిత, స్టాటస్టిక్స్ విభాగ అధ్యాపకులు, ఇతర కళాశాల స్టాటస్టిక్స్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ అమ్మవారి పండుగ మహోత్సవంలో పాల్గొన్న ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి



విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

ఉత్తర నియోజకవర్గం 24వ వార్డు నక్కవానిపాలెం ఏడుగుడుల అమ్మవారిలో ఒక అమ్మవారైన గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం నక్కవానిపాలెం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామ కమిటీ ఆహ్వాన మేరకు పండుగ మహోత్సవంనకు ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి అమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.





# మానసిక ఆసుపత్రిలోని సదుపాయాలపై బాలల హక్కుల కమిషన్ సీరియస్

## కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్టులో పెట్టాలని ఆదేశం



జగదాంబ, మార్చి 14, ప్రభాతవార్త

పిల్లల హక్కులు, వారి సంక్షేమానికి భంగం కల్గించే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండు సీతారాంలు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని చినవాల్తేరులోని ప్రభుత్వ మానసిక వైద్యశాలను ఆకస్మికంగా వారు సందర్శించారు. ఆసుపత్రిలో 18ఏళ్ళలోపు బాలలు మానసికంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్లను పరిశీలించేందుకు చిన్న పిల్లల వార్డుల్లో కలియతిరిగుతు పిల్లలకు అందున్న మెరుగైనవైద్యం, ఎన్నిరకాల వ్యాధులతో ఇక్కడికిచికిత్సకు వస్తున్నారు. చేరిన వారి సంఖ్య ఎంత తదితర విషయాలపై ఆరా తీశారు.భోజన వసతులు,శుచి,శుభ్రతలపై సూపరింటెండెంట్ హరికృష్ణ నుండి అడిగి తెల్సుకున్నారు. ఒపి విభాగంగా నమోదైన చిన్నపిల్లలకు సంబంధించిన కేసులు రికార్డులు పరిశీలించారు.వార్డుల్లోఉంటూ చిత్సపొందుతున్న పిల్లలతోను, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు.అనంతరం కేసలి అప్పారావు, సీతారాంలు మాట్లాడుతూ 18 సంవత్సరాలులోపు బాలలకు ప్రత్యేక విభాగం కేటాయించి వారికి మెరుగైనవైద్యం అందించాలని మానసిక వ్యాధులతో చికిత్సపొందుతున్న వారితో బాలలను కలిపి ఉంచరాదని ఆదేశించారు. చిన్నారులకు భోజనం, టిఫిన్లు నాణ్యతాప్రమాణాలు లేవని, మెనూ ప్రకారం ఆహారపదార్థాలు అందడం లేదని, కాంట్రాక్టర్ అరకొరగా ఆహారపదార్థాలు ఇస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్టులో పెట్టేందుకు సంబంధిత ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చేందుకు సిద్ధంగా ఉన్నమన్నారు. ఈ పర్యటనలో ఆసుపత్రి సూపరింటెండెంట్ హరికృష్ణ,సిఎస్ఆరశ్రీఎంఒ డా.హైమావతి, విజయనగరం జిల్లా బాలల సంరక్షణా విభాగం అధికారి అల్లుసత్యనారాయణ, వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీఆంజనేయస్వామికి సుందరకాండ పారాయణ



జగదాంబ, మార్చి 14, ప్రభాతవార్త

జాతీయరహదారి సూర్యనగర్లో వేంచేసిఉన్న శ్రీయోగ సిద్దాంజనేయస్వామి ఆలయ సన్నిదానంలో భక్తులచే సామూహికంగా సందరకాండ పారాయణ జరిగింది. ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచారు ్యలు, శ్రీపాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో శ్రీయోగ సిద్ధాంజనేయస్వామి వారికి ఉత్సమూర్తికి సింధూర అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్య క్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్ససుబ్బరాజు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర కారాగారం ప్రాంగణంలో ఓపెన్ ఎయిర్ జిమ్ ప్రారంభం

ఆరిలోవ, మార్చి 14, ప్రభాతవార్త

కేంద్ర కారాగారం నందు మంగళవారం ఓపెన్ ఎయిర్ జిమ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జైళ్ళ శాఖ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ డాక్టర్ ఐ. శ్రీనివాసరావు హాజరై ఆయన చేతుల మీదుగా జిమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు శారీరక వ్యాయామం చేయడం ఆరోగ్యానికి ఎంతో మంచిదని, కేంద్ర కారాగార సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా ప్రతి రోజు వ్యాయామం చేయడం అలవరుచుకోవాలన్నారు. సుమారు 5.5 లక్షల వ్యయంతో ఓపెన్ ఎయిన్ జిమ్‌ను ఓరుగంటి, నరేష్‌కుమార్, ముఖ్య కార్యనిర్వహణాధికారి, సింబయాసిస్ టెక్నాలజీస్ వితరణ చేశారన్నారు.



# దేశ రక్షణ దళంలో గీతం విద్యార్థి ఎంపిక



రుషికొండ, మార్చి 14, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన కె రాహూల్ దేశరక్షణ దళం బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎస్ఎఫ్) అసిస్టెంట్ కమాండెంట్‌గా నియమితుల య్యారు. గీతంలో 2013-17 సంవత్సర కాలంలో బిటెక్ ఇసిఇ పూర్తిచేసిన కె రాహూల్ 2021లో జరిగిన యుపిఎస్‌సి పరీక్షలలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో 130వ ర్యాంకు సాధించారు బిఎస్ఎఫ్ అకాడమిలో ఏడాది శిక్షణ పూర్తి చేసుకున్న రాహూల్ ను ఇటీవల బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్‌గా నియమించారు. కాగా కె రాహూల్ తండ్రి రంగరాజు పోలీసు శాఖలో డిఎస్‌పిగా పనిచేసి పదవి విరమణ చేశారు. మంగళవారం గీతం విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కె రాహూల్‌ను గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ అధిపతి కమాండర్ గురుమూర్తి గంగాధరన్ అభినందించారు.

# రోబోటిక్స్‌లో ఏయూ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల ప్రతిభ



విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

ఆంధ్రా యూనివర్సిటీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు మార్చి 10, 11, 12 తేదీల్లో పూణేలోని శివఛత్రపతి శివాజీ స్టేడియంలో నిర్వహించిన ఎఫ్టీసీ రోబోటిక్స్ స్టెమ్ టెక్నాలజీ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. మొత్తం 60 జాతీయ మరియు 11 అంతర్జాతీయ జట్లు ఇందులో పాల్గొన్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఏకైక జట్టు మొదటిసారి పూణే చెన్నై, గుజరాత్, వర్ధాధావన్ వంటి ఇతర రాష్ట్రాల జట్లతో ఇజ్రాయిల్, రొమేనియా వంటి అంతర్జాతీయ జట్లతో పోటీపడింది. టోర్నమెంట్ 13న ముగిసింది. 71 జట్లలో ఆంధ్రా అచీవర్స్ జట్టుకు స్టెమ్ యంగ్ అచీవర్ అవార్డును ఇచ్చారు. ఏయూ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులకు రోబోటిక్స్ లో ఎన్ఆర్ఐలు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రహమాన్, శిరీన్ రహమాన్ దంపతుల తనయుడు సమీర్ షేక్, సంతోష్‌లు ఆన్లైన్‌లో శిక్షణతో పాటు పిల్లలకు కావలసిన వనరులన్నింటినీ సమాకూర్చారు. ఈ ఘనత సాధించిన పిల్లలను చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ శిరీన్ రహమాన్ అభినందించారు.

# విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాలు పంపిణీ

## విజయవంతంగా నిర్వహించిన అగర్వాల్ మహాసభ



విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

సామాజిక బాధ్యతలో భాగంగా విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాలను పంపిణీ చేసినట్లు అగర్వాల్ మహాసభ విశాఖపట్నం అధ్యక్షులు విజయేంద్ర కుమార్ గుప్తా తెలిపారు. తమసంస్థ చేపడుతున్న వివిధ కార్యక్రమాల్లో భాగంగా తొలి ఈ ఏడాది తొలి అంశంగా వీల్ చైర్స వాకర్స్ స్టిక్స్ ఊత కర్రలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. రాజస్థాన్ సాంస్కృతిక మండల్‌భవన్‌లో మంగళవారం జరిగిన ప్రత్యేక కార యక్రమంలో విభిన్న ప్రతిభావతులకు ఈ ఉపకరణాలను అందజేశారు. ప్రోగ్రాం చైర్మన్ ప్రకాష్ సరోగి మాట్లాడుతూ భవిష్యత్తులో శాశ్వత ప్రాతిపదికిన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాట్లు చెప్పారు. కో చైర్మన్ అగర్వాల్ మాట్లాడుతూ మూడు దశాబ్దాల చరిత్ర కలిగిన అగర్వాల్ మహాసభ విశాఖ నగరంలో ఎన్నో ప్రజాహిత కార యక్రమాలను చేపట్టిందని తెలిపారు అదే స్ఫూర్తితో రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ప్రకటించారు. ఉత్తరాం ధ్ర జిల్లాల సహా తూర్పుగోదావరి పశ్చిమ గోదావరి ప్రకాశం ,గుంటూరు, హైదరాబాద్, వారణాసి ప్రాంతాల నుంచి వచ్చిన లబ్ధిదారులకు ఈ ఉపకరణాలను పంపిణీ చేశారు. 98సంవత్సరాల మహిళ నాలుగేళ్ల బాలిక లబ్ధిదారులలో ఉనా న్నరు. మొత్తం 290మంది ఉపకరణాలను అందుకున్నారు ఈకార్యక్రమంలో ప్రోగ్రామ్‌కోఆర్డినేటర్ సంజయ్ అగర్వాల్, అగర్వాల్ మహాసభ కార్యదర్శి దేవకి నందన్ కెమ్ కా, మహాసభ సీనియర్ సభ్యులు ముఖేష్‌బాన్సాల్, బిసీ అగర్వాల్ తితరులు ప్రసంగించారు. పవన్‌కుమార్ కాన్సారియా, సంజయ్ కానోడియా, రాజేష్ అగర్వాల్, అమన్‌గార్గ్, విష్ణుపచేరియ తదితరులు పాల్గొన్నారు. ఈ కార యక్రమానికి సంధానకర్తగా సీనియర్ జర్నలిస్ట్ ఎన్ నాగేశ్వరరావు వ్యవహరించారు.


**ఈస్ట్ ఇండియా పెట్రోలియం ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం**

**ప్రకటన**

ఈస్ట్ ఇండియా పెట్రోలియం ప్రైవేట్ లిమిటెడ్, వారు ఆయిల్ వార్ఫ్ నుండి EIPL టెర్మినల్ వరకు ఉన్న ప్రస్తుత 10 అంగుళాల LPG పైప్‌లైన్ని POL పైప్‌లైన్ గా సర్వీస్ మార్చుటకు మరియు VPT బంకర్ జెట్టీ వరకు పొడిగించుటకు CRZ అనుమతులు భారత కేంద్ర ప్రభుత్వములోని పర్యావరణ, మరియు అడవులు మంత్రిత్వ శాఖ వారిచే మంజూరైన ఫైలు నెంబరు **11-48/2022-IA.III తేది.28.02.2023న (ది.28.02.2023న MOEF వెబ్‌సైట్‌లో ప్రచురించబడింది)**మంజూరు చేసినారు. ఈస్ట్ ఇండియా పెట్రోలియం ప్రైవేట్ లిమిటెడ్ వారు పైప్‌లైన్ ద్వారా పెట్రోలియం ఉత్పత్తులు మరియు రసాయనాలను రవాణా చేయుదురు.

ఈ ఉత్తర్వుల కాపీ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వారి కార్యాలయములోను, కేంద్ర మంత్రిత్వ శాఖ వారి అంతర్జాలం https://parivesh.nic.in/ నందు చూడవచ్చును.

తేది : 07.03.2023
ప్రదేశం : విశాఖపట్నం

సం/- జనరల్ మేనేజర్ - వైజాగ్ టెర్మినల్
ఈస్ట్ ఇండియా పెట్రోలియం ప్రైవేట్ లిమిటెడ్



**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
.....విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

**సర్కిల్ శాస్త్రా సెంటర్ : వైజాగ్**
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎమ్.వి.ఆర్స్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, వి.ఐ.పి. రోడ్డు, విశాఖపట్నం-530003.ఫోన్:77991 12666, 98850 84217

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంచనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది" "అక్కడ ఏది ఉన్నా అలాగే"** అను పద్ధతిలో దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

**పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఆశీల్‌మెట్ట బ్రాంచి, విశాఖపట్నం**

ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : మెస్సర్స్ దుర్గ శ్రీ రాఘవేంద్ర ఇంజనీరింగ్ సర్వీసెస్, ప్రొప్రయిటర్ : శ్రీ వేప సత్య సుందరం, తండ్రి. రాజారావు, డి.నెం.55-7-42, సంజయ్ గాంధీ కాలనీ, పాత వెంకోజీపాలెం, హెచ్.బి.కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530022. **(ఖాతా నెంబ. 10567121000038 & 10564021000144 & 10566015006828), తేది.24.06.2022 నాటికి డిమాండ్ నోటీసులో చెప్పబడిన తేది.31.05.2022 నాటి వరకు బ్యాంక్‌కు చెల్లించవలసిన మొత్తము బకాయిలు రూ.1,15,02,821.93 పై (అక్షరాల ఒక కోటి పదిహేను లక్షల రెండు వేల ఎనిమిది వందల ఇరవై ఒక్క రూపాయి తొంభై మూడు పైసలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ & ఇతర ఛార్జీలుతో కలిపి చెల్లించవలెను.
లాంఛనాత్మక స్వాధీనతా తేది : 29.10.2022

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తి యజమాని/తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర రూ. | బయానా (ఇఎమ్‌డి) |
|---|---|---|
| అమ్మకం దస్తావేజు నెం.204/2008 & రెక్టిఫికేషన్ డీడ్ నెం.565/2008 ప్రకారం శ్రీ వేప సత్య సుందరం, తండ్రి. (లేటు) వి. రాజారావు గారి పేరున ఉన్న స్థిరాస్తి: 1) విశాఖపట్నం, జి.వి.ఎమ్.సి.పరిధిలోని, జోన్-III, బేకర్స్ డెన్ దగ్గర, వాల్తేరు మెయిన్ రోడ్డు, రామ్ నగర్, వార్డు నెం.19, అసెస్‌మెంట్ నెం.1086151037, బ్లాక్ నెం.55, టి.ఎస్.నెం.1194, ఫ్లాట్ నెం.309, డోర్ నెం.10-40-17/11 వద్ద గల "జ్యోతి ఎన్‌క్లేవ్" యొక్క మూడవ అంతస్తులోని, ఫ్లాట్ నెం.(డి-9)తో గల నివాసయోగ్యమైన ఫ్లాట్ సమాన నిష్పత్తిలో తనఖా ఉంచబడినది. హద్దులు : తూర్పు : మెట్లు & లిఫ్ట్, పడమర : ఫ్లాట్ నెం.డి-8, ఉత్తరం : సైడ్ ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, దక్షిణం : కామన్ కారిడార్. | రూ. 50.51 లక్షలు | రూ. 5.05 లక్షలు |
| 2) విశాఖపట్నం, జి.వి.ఎమ్.సి.పరిధిలోని, జోన్-VI, గాజువాక, బిసి రోడ్డు, పెదగంట్యాడ గ్రామం, కె.ఎల్.రావు నగర్, వార్డు నెం.50, అసెస్‌మెంట్ నెం. 1086292137, ఫ్లాట్ నెం.ఎటి/2, ఉడా లే-అవుట్, ఫ్లాట్ నెం.హెచ్.ఐ.జి-15, సర్వే నెం.64/పి, డి.నెం.14-33-26 వద్ద గల "ఆశిష్ విల్లాస్" యొక్క మూడవ అంతస్తులోని, నివాసయోగ్యమైన అపార్ట్‌మెంట్ సమాన నిష్పత్తిలో తనఖా ఉంచబడినది. హద్దులు : తూర్పు : ఓపెన్ సెట్ బ్యాక్, పడమర : ఫ్లాట్ నెం.ఎటి/3 యొక్క ఉమ్మడి గోడ & మెట్లు, ఉత్తరం : కామన్ కారిడార్, దక్షిణం : ఓపెన్ సెట్‌బ్యాక్. అమ్మకం దస్తావేజు నెం.3000/2006 తేది.13.06.2006 | రూ. 24.30 లక్షలు | రూ. 2.43 లక్షలు |

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 29.03.2023, సాయంత్రం 4.00 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-

ఇ-వేలం తేది మరియు సమయం : 30.03.2023 ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
1. ఆస్తులను "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది" "అక్కడ ఏది ఉన్నా అలాగే" అను పద్ధతి పై విక్రయించబడతాయి.
2. అధీకృత అధికారి గారి వద్దగల షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరములమేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
3. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.30.03.2023, ఉదయం 11:00 గం॥ల నుండి సా॥ 4:00 గం॥ల వరకు నిర్వహించెదరు.
4. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి www.ibapi.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app & www.pnbindia.in. వెబ్‌సైట్‌లు చూడవలెను.

సర్ఫేసి చట్టం, 2002 యొక్క నిబంధన 8(6) క్రింద చట్టబద్ధ అమ్మకం ప్రకటన

తేది : 14.03.2023, స్థలం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం



పాడేరు, మార్చి14,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం 1,2 జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం కళాశాలలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డా.వి. చిట్టబ్బాయి మాట్లాడుతూ ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలు, కిశోర బాలలకు ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్రలను పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్-1 పీవో, జంతు శాస్త్ర విభాగం అధిపతి పి.రమేష్ కుమార్ మాట్లాడుతూ పిల్లలలో, కిషోర బాలలలో కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే వాళ్లలో పోషకాహార లోపం, రక్తహీనత, నీరసం, శారీరక మానసిక రుగ్మతలు వంటి లోపాలు ఉంటాయని తెలిపారు. ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు మాట్లాడుతూ పిల్లలు కిషోర్ బాలు ఎప్పుడు గోళ్లను పరిశుభ్రంగా, చిన్నవిగా ఉంచుకోవడం అలాగే నీటిని తాగేటప్పుడు ఆహారం తినేటప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవడం పనులు చేయాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్-2 పిఓ జి.గౌరీ శంకర్ మాట్లాడుతూ శుభ్రమైన నీటిని తాగడం, ఆహారాన్ని కప్పి ఉంచడం, నీటితో శుభ్రపరచిన ఆకుకూరలు పళ్ళను తినటం బయటికి వెళ్ళినప్పుడు బూట్లను చెప్పులను ధరించడం అలాగే ఏదైనా తిన్న తర్వాత చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవడం అలవాటు చేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.టిఎన్ రసూల్, వి.శంకర్రావు, మత్స్య రాజు, ఏఎన్ఎంలు వి,కొండమ్మ జే.సావిత్రి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యవంతంగా భూముల రీ సర్వే పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం



పాడేరు మార్చి 14, ప్రభాతవార్త

నాణ్యవంతంగా భూముల రీ సర్వే నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి సబ్‌కలెక్టర్లు, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు, తహశీల్దారులతో భూముల రీసర్వేపై జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాల వారీగా సర్వే పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపై రెవెన్యూ అధికారులు శ్రద్ధ పెట్టాలన్నారు. భూ వివాదాలు లేకుండా ముటేషన్లు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. డిపిఎస్ సర్వే బృందాలతో మాట్లాడి సర్వే పనులు త్వరితగతిని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మూడు నెలల నుండి రీ సర్వే జరుగుతోందని విఆర్ఓలకు ఇప్పటికే పూర్తి అవగాహన ఉండాలన్నారు. అవసరమైతే మరొకసారి శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో పాడేరు ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ, రంపచోడవరం ఐటిడిఏ పిఓ సూరజ్ గనోరే, పాడేరు సబ్ కలెక్టర్ వి.అభిషేక్, అసిస్టెంట్ కలెక్టరు శ్రీవాత్సవ, సర్వే ఎడి వై.మోహనరావు తహశీల్దారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణతో ఆరోగ్య పరిరక్షణ : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు, మార్చి14, ప్రభాతవార్త

పిల్లలలో నులిపురుగుల సమస్య లేకుండా నివారించడం ద్వారా పిల్లల ఆరోగ్యానికి రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. మంగళవారం జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీకృష్ణాపురం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను మింగించి నులిపురుగుల దినోత్సవాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 22 మండలాల పరిధిలో గల అన్ని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలలో గల ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ తప్పనిసరిగా నులి పురుగుల నివారణకు ఉపయోగపడే అల్బెండజోల్ మాత్రలు దగ్గరుండి మింగించాలని ఆదేశించారు. అందుకు అవసరమైన ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల సేవలు వినియోగించాలని ఆదేశించారు. ఈ రోజు మిగిలిపోయిన పిల్లలకు తిరిగి ఈ నెల 18న మాప్ అప్ కార్యక్రమం నిర్వహించి శతశాతం కవర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో గల 22 మండలాలలో గల 62 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 350 ఉప కేంద్రాలు పరిధిలో గల 3,795 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలలో పాటు 19 కేజీబీవిలు, 23 జూనియర్ కళాశాలలలో ఆరు నుండి 19 సంవత్సరాల మధ్య 2,60,474 మంది విద్యార్థులు ఉన్నారని, 3,214 అంగన్వాడీ కేంద్రాలలో ఒకటి నుండి ఐదు సంవత్సరాల మధ్య వయసు గల పిల్లలు 47,365 మంది ఉన్నారని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జమాల్ బాష కలెక్టర్‌కు వివరించారు. వీరు కాకుండా బడి బయట పిల్లలు 2,368 మంది ఉన్నారని మొత్తం 3,07,839 మందికి నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు ఇవ్వటానికి నిర్ణయించటం జరిగిందని, అందుకోసం 3,952 మంది ఆశ కార్యకర్తలు, 464 మంది ఎఎన్ఎంల సేవలు వినియోగిస్తున్నామని డిఎంహెచ్ఓ వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. మంగళవారం సాయంత్రానికి 96 శాతం పైగా అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని డిఎమ్ అండ్ హెచ్ఓ భాషా పేర్కొన్నారు. ఇంకా మిగిలిపోయిన వారికి ఈ నెల 18న మాప్ అప్ కార్యక్రమం ద్వారా పంపిణీ చేస్తామని డిఎంహెచ్ఓ తెలిపారు.

### మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు చేసిన

## సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు లకే నాని పాత్రుడు



పాడేరు, మార్చి14,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పాడేరు మండలం సుండ్రుపుట్టు, పోలింగ్ బూత్ వద్ద సచివాలయ ఉద్యోగి లకే నాని పాత్రుడు ఓటర్లను ప్రభావితం చేస్తున్నారు, మీడియా, సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడంపై ఖండిస్తూ పాడేరు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు లకే నానిపాత్రుడు పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల విధులలో భాగంగా కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న వ్యక్తి ఏవిధంగా ఓటర్లను ప్రభావితం చెయ్యగలనని ఆయన ప్రశ్నించారు. కేవలం కక్షపూరితంగా మాత్రమే ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఇటువంటి చర్యలను గ్రామవార్డు సచివాలయ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. ప్రభుత్వ ఉద్యోగిపై నిరాధారమైన ఆరోపణలు చేయడం గిడ్డి ఈశ్వరికి తగదన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసిన ఐటిడిఏ పిఓ



పాడేరు మార్చి14,ప్రభాతవార్త

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ కేంద్రం పరిధిలోని చిన్నారులకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక గుడివాడ కాలనీ అంగన్వాడీ కేంద్రాన్ని పిఓ సందర్శించారు. అంగన్వాడీ చిన్నారులతో ఆల్బెండజోల్ మాత్రలను మింగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు నులిపురుగల నివారణ మాత్రలు మింగించాలని సూచించారు. నులిపురుగుల నివారణపై అవగాహన కల్పించాలని చెప్పారు. అపరిశుభ్రత వలన నులిపురుగులు సంక్రమిస్తాయని అన్నారు. నులిపురుగుల నివారణకు తలిదండ్రులు చొరవ తీసుకుని పిల్లలతో ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలని అన్నారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మాత్రలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సిడిపి ఓ ఝాన్సీలక్ష్మి, సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



### రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొన్న

## పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

పాడేరు, మార్చి14,ప్రభాతవార్త

రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో జరిగిన గవర్నర్ ప్రసంగం తదితర కార్యక్రమంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## జాతీయ సమగ్రతా శిబిరంలో అరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి

అరకులోయ, మార్చి 14 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన జాతీయ సమగ్రతా శిబిరంలో ఆంధ్ర విశ్వ విద్యాలయ అనుబంధ కళాశాలల నుంచి 4 విద్యార్థులు ఎంపిక కాగా వారిలో ఒకరు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకు వేలి జాతీయ సేవా పథకం యూనిట్ -1,2 ఆధ్వర్యంలో మొదటి సం.బిఎ చదువుతున్న టి.ఆజాద్ హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భరత్‌కుమార్ నాయక్ తెలిపారు. నరసాపురంలో వైఎస్ కళాశాలలో ఈ నెల 3 నుంచి 9వతేదీ వరకు నిర్వహించారు. దేశం మొత్తంమీద 210 మంది విద్యార్థులు పాల్గొన్నారని ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి తెలిపారు. సంస్కృతి, సంప్రదాయం, కళల్లో దేశం గొప్పతనాన్ని చాటడానికి యువతకు జాతీయ సమగ్రతా శిబిరం మంచి అవకాశమని ప్రిన్సిపాల్ అన్నారు. యోగా, శ్రమదానం సాంప్రదాయం నృత్యం, వ్యక్తిత్వ వికాసం, జాతీయ సమైక్యతా ర్యాలీ తది తర కార్యక్రమాల్లో పాల్గొనట్లు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ఆజాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆజాద్‌ను వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత అధ్యాపకులు అభినందించారు.

## నేడే ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం సదస్సు : ఎంపీడీవో సీతయ్య



చింతపల్లి మార్చి 14 ప్రభాతవార్త

ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం (పిఎంఈజీపి) సదస్సు మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో లాలం సీతయ్య సోమవారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి సహాయ సంచలకులు డా.వి.పద్మ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పథకంలో ఆసక్తి కలిగిన గిరిజన నిరుద్యోగ యువత పరిశ్రమలు స్థాపించుటకు ఆసక్తి కలిగిన వారు ఎవరైనా ఈ అవగాహన సదస్సుకు విచ్చేసి ఈ పథకం వివరాలు తెలుసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా జిల్లా పరిశ్రమల శాఖ, బ్యాంకు అధికారులు, ఖాది కమిషన్ అధికారులు హాజరవుతున్నారని ఈ సదా అవకాశాన్ని నిరుద్యోగ యువత, ఔత్సాహికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## నులిపురుగుల నివారణకు ఆల్ బెండజోల్ మాత్రలు

చింతపల్లి మార్చి 14 ప్రభాతవార్త



నులిపురుగుల నివారణకు అన్ని పాఠశాలల విద్యార్థులకు ఆల్ బెండజోల్ మాత్రలు పంపిణీ చేశామని లంబసింగి వైద్యాధికారిణి నీరజ తెలిపారు. మంగళవారం మండలంలోని పాఠశాల విద్యార్థులకు మాత్రలు అందచేశారు. చిన్నారుల పొట్టలో నులిపురుగులు పెరగడం వలన అనేక రోగాలు వస్తాయని అందువలన విద్యార్థులు బలహీనమవుతున్నారన్నారు. వ్యక్తి గత శుభ్రత పాటించాలన్నారు. మధ్యపానం విద్యార్థులు భోజనం చేసిన తరువాత ఈ మాత్రలు చప్పరించాలన్నారు. వీటి వలన రక్తహీనత పోషకాహార లోపాన్ని అధిగమిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది బాలయ్య, నాగరత్నం పాల్గొన్నారు.

## డిఈఓ సలీం భాషను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



పాడేరు, మార్చి14,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా నూతనంగా నియమితులైన జిల్లా విద్యాశాఖ అధికారి సలీం భాషాను ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లా యిస్ అసోసియేషన్ నాయకులందరూ మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మాసాడ ఈశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జర్ర కూర్మారావు, జిల్లా ఆర్థిక కార్యదర్శి సింగోయి లోహితాష్, జిల్లా అదనపు కార్యదర్శి జవ్వాది తెల్లబాబు, జిల్లా నాయకులు సిహెచ్ యువరాజ్ జిల్లా నాయకులు సునారి హరిబాబు, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ రవికుమార్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ కొట్టగుల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రలలో మౌళిక సదుపాయలు కల్పించాలి: ఎస్ఎఫ్ఐ

పాడేరు, మార్చి14,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా ఏజెన్సీలో ఈ నెల 15వ తేది నుండి జరుగనున్న ఇంటర్ పరీక్ష కేంద్రంలో మంచినీరు, మరుగుదొడ్లు వంటి మౌళిక సదుపాయలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి.చిన్నారావు డిమాండ్ చేశారు. అదేవిధంగా అన్ని పరీక్ష కేంద్రంలో మాస్ కాఫింగ్ జరగకుండా ఏజెన్సిలో ఉన్న స్థానిక అధికారులు బాధ్యతలు తీసుకోవాలన్నారు. ఇంటర్‌లో మాస్ కాపియింగ్ జరగడం వలన కాలేజీలకు రిజల్ట్స్ పెరుగుతుంది తప్పా విద్యార్థులకు ఉపయోగం ఉండదని అన్నారు. భవిష్యత్‌లో విద్యార్థులు కాంపిటేటివ్ పరీక్షలకు ఉత్తీర్ణత సాధించలేక పోతున్నారన్నారు. అందుకు మాస్ కాపియింగ్ జరగకుండా పరీక్షలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పి.వరహాలు, బి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం.. ఏర్పాట్లు పూర్తి

కూనవరం, మార్చి 14, ప్రభాతవార్త



కూనవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర రావు తెలిపారు. ఈ కళాశాలలో కూనవరం ఎటపాక మండలాల్లోని విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు వెల్లడించారు. ఈ పరీక్షలకు మొత్తం మొదటి సంవత్సరం విద్యార్థులు 204 మంది, రెండవ సంవత్సరం 297 మంది, ప్రైవేట్ విద్యార్థులు 98 మంది హాజరుకానున్నట్లు తెలిపారు. ఇందులో కేజీబీవీ ఎటపాక 84, కేజీబీవీ కూనవరం 89, నెల్లిపాక గవర్నమెంట్ జూనియర్ కళాశాల 67, ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ 276, కూనవరం జూనియర్ కళాశాల 83 మంది విద్యార్థులు ఇక్కడ పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని అన్నారు. సీసీ కెమెరా పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.



## ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

అరకులోయ, మార్చి 14 ప్రభాతవార్త

అరకువేలి మండలం చినలబుడు పంచాయితీ పరిధిలోని గొందివలస గ్రామంలో ఆరోహం ఫాక్స్ కం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గండ్ల పీహెచ్‌సీ డా.కమల కుమారి పర్యవేక్షణలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని గొందివలస, దారవలస, దుమ్మలమాజగుడ, పకనకుడి, మాలివలస, మాలి సింగరం, తుకుం ప్రజలు పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో 207 మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు. ఉచితంగా మందులు అందజేశారు. డా.కమలకుమారి, గన్నెల పిహెచ్‌సీ సిబ్బంది జి.కామరాజు, రమ్య, వి.తిరుపతిరావు, బి.నర్సింగరావు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

పీఎం పాలెం, మార్చి 14 ప్రభాతవార్త




జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు వారి కార్యాలయంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో భాగంగా ఎన్ఎంసీహెచ్ హైస్కూల్, సీతమ్మధార, విశాఖపట్నం నందు పిల్లలకు భోజనం చేసిన అరగంట తర్వాత అల్బెండజోల్ మాత్రలు మింగించారు. ముఖ్యంగా విశాఖ జిల్లాలో 1 సం నుంచి 19సం.లు గల బాల బాలికలకు, అనగా అంగన్వాడీ, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులకు కౌమార బాల, బాలికలకు నులిపురుగుల నిర్మూలన నిమిత్తం అల్బెండజోల్ మాత్రలు ఉచితంగా ఇస్తారని తెలిపారు. ఈ మాత్రలను 1,2 సంలు వయస్సు గల పిల్లలకు సగం మాత్రను నీటిలో కరిగించి త్రాగించాలని, 2,3 సం.ల వయస్సుగల పిల్లలకు పూర్తి మాత్రను నీటిలో కరిగించి త్రాగించాలని, 3-19 సం.ల వయస్సు గల పిల్లలకు పూర్తి మాత్రను మధ్యాహ్నం భోజనం చేసిన అరగంట తర్వాత చప్పరించేటట్లు చూడాలని తెలిపారు. రెండో త్రైమాసికంలో ఉన్న గర్భిణులకు అల్బెండజోల్ 400ఎంజి ఇవ్వబడునని ఈ మేరకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ మాత్రను చప్పరించడం వలన ఎటువంటి దుష్పరిణామాలు కలుగచేయవని తెలిపారు. ఈ రోజు ఎవరైనా మాత్రలు వేసుకోవడం కుదరకపోతే మాపప్ రౌండ్ 18న జరిగే కార్యక్రమంలో ఈ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.సమత, వైద్యులు, సయ్యద్‌బేగం, నాగభూషణం, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## 24 గంటల్లో చోరీ సొమ్ము స్వాధీనం

### ముగ్గురు నిందితులు అరెస్టు : నర్సీపట్నం డిఎస్పీ ప్రవీణ్ కుమార్



నర్సీపట్నం మార్చి 14 ప్రభాతవార్త

నర్సీపట్నంలో సోమవారం చోరీ జరిగిన రూ.9.58 లక్షల సొమ్మును నర్సీపట్నం పోలీసులు 24 గంటల్లో రికవరీ చేసి నిందితులను నర్సీపట్నం పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను నర్సీపట్నం డిఎస్పీ ప్రవీణ్ కుమార్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. కోటనందూరుకు చెందిన చింతాకుల లోవరాజు అనే వ్యక్తి కోటనందూరుకు చెందిన అవరాలు, పప్పుల వ్యాపారం చేస్తున్న వాలగా వెంకటకృష్ణా వద్ద గుమ స్తాగా పని చేస్తున్నాడు. ఈ నెల 13న నర్సీపట్నంకు కలెక్షన్ పని మీద వచ్చి కలెక్షన్ చేసిన రూ.9.56 లక్షల నగదును బ్యాగులో పెట్టి తన మోటారు సైకిల్ సైడ్ బాక్సులో పెట్టి ఉదయం 11.30 సమయం లో తన మోటారు సైకిల్‌ను బలిఘట్టం తవ్వా శ్రీను కిరాణా షాపు వద్ద నిలిపి రపా షాపుకు వెళ్లి పది నిమిషాల వ్యవధిలో మళ్లీ వచ్చి చూడగా తన బాక్సులో పెట్టిలో బ్యాగును గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించుకుపోయారన్న విషయాన్ని గుర్తించారు. దీంతో లోవరాజు నర్సీపట్నం టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో క్రైమ్ అడిషనల్ ఎస్పీ జె.సత్యనారాయణ, నర్సీపట్నం డిఎస్పీ కె.ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో నర్సీపట్నం రూరల్ సీఐ రమణయ్య, నర్సీపట్నం టౌన్ ఎస్సైలు ధనుంజయ నాయుడు, గోవిందరావు రెండు బృందాలుగా ఏర్పడి సిని టివి పుటేజ్ ద్వారా ముద్దాయిలు గురించి సమాచారం సేకరించి గొలుగొండ మండలం కేడిపేటకు చెందిన గంట్ల రవీంద్ర(30) కొత్తవలస మండలానికి చెందిన మేకల ఏలియా కుమార్ (18)తో పాటు ఒక మైనర్‌ను మంగళవారం నర్సీపట్నం పాలిటెక్నిక్ కళాశాల వద్ద పట్టుకొని అరెస్టు చేసి వారి వద్ద రూ.9.56లక్షల నగదును స్వాధీనం చేసుకొని ముద్దాయిల వద్ద ఒక సెల్ ఫోన్, మోటారు. సైకిల్‌ను సీజ్ చేయడం జరిగిందని డిఎస్పీ తెలిపారు. దొంగిలించబడిన సొమ్మును నేరం. జరిగిన 24 గంటల్లో రికవరీ చేసినందుకు జిల్లా, ఎస్పీ ఎంఎస్ గౌతమిలి అభినందనలు తెలియజేశారని తెలిపారు. ఈ సమావేశంలో రూరల్ సిఐ రమణయ్య, టౌన్ ఎస్సై ధనుంజయనాయుడు పాల్గొన్నారు.

## పద్మనాభం మండలం కేజీబీవీ పాఠశాలలో నులిపురుగుల దినోత్సవం



పద్మనాభం మార్చి 14 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు నులిపురుగుల దినోత్సవం సందర్భంగా నులిపురుగుల నివారణ మాత్రలైన డీ-వార్మింగ్ మాత్రలని పద్మనాభం ఎంఈఓ ఎం శివరాణి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ డి-వార్మింగ్ మాత్రలు వాడకం వలన శరీరంలో రక్తహీనతను తగ్గించవచ్చు అన్నారు. ఏడాది వయసున్న దగ్గర నుండి 19సం.ల లోపు ఉన్న ప్రతి ఒక్క విద్యార్థిని డి-వార్మింగ్ మాత్రలను తప్పనిసరిగా వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి ఒక్క పాఠశాలలో నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రేవిడి పీహెచ్‌సీ డాక్టర్ స్వప్న పాల్గొని డి వార్మింగ్ మాత్రల వినియోగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సీపట్నం ప్రధాన రోడ్ల విస్తరణ 80 అడుగులకు కుదించాలని బంద్

నర్సీపట్నం మార్చి 14 ప్రభాతవార్త



నర్సీపట్నం ప్రధాన రోడ్డు విస్తరణ 80 అడుగులకు కుదించాలని, నష్ట పరిహారాన్ని నగదు రూపంలో చెల్లించాలని డిమాండ్ చేస్తూ నర్సీపట్నంలో వ్యాపారస్తులు మంగళవారం స్వచ్ఛందంగా బంద్ ప్రకటించారు. ఉదయం నుంచి స్వచ్ఛందంగా షాపులు బంకులను మూసివేశారు. ఈ నేపథ్యంలో ముందుగా స్థానిక వాసవీ కళ్యాణ మండపం నుంచి బయలుదేరి అబీర్సెంటర్ వద్ద మానవహారంగా ఏర్పడి అక్కడ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు చేరుకొని ఆర్డీవో కార్యాలయ పరిపాలానాధికారికి వినతిపత్రం అందజేశారు. అక్కడ నుంచి నినాదాలు చేసుకుంటూ మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని కమిషనర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యాపారులు మాట్లాడుతూ 100 అడుగులకు మెయిన్ రోడ్డు విస్తరణ అధికారులు నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో తీవ్ర ఆందోళన చెందుతున్నామని, రోడ్డు విస్తరణలో సుమారు 100కోట్ల వరకు ఆస్తి నష్టం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 80 అడుగుల లోపు రోడ్డు మాత్రమే విస్తరణ చేపట్టాలన్నారు. నష్టపరిహారంగా ఇచ్చే బాండులకు బదులుగా నగదు పరిహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాప్యాలస్ బంగార్రాజు, డాక్టర్ సి.ఎస్.కుమార్, ఉడిపి సుకుమార్, సయ్యద్. హుస్సేన్, సుతాపల్లి శ్రావణ్, వినాయక చినబాబు, వెలగా నారాయణరావు, ఊదా రాము, కాళ్ల సుబ్బారావు పాల్గొన్నారు.



### మోదకొండమ్మ ఆలయానికి

## రూ.50 వేలు విరాళం

మాడుగుల మార్చి 14 ప్రభాతవార్త

మాడుగుల మోదకొండమ్మ అమ్మవారికి భారత్ గ్యాస్ యజమాని పుట్టా ప్రసన్న రాజ్ జయ రత్నవల్లి దంపతులు మంగళవారం అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ.50 వేలు విరాళంగా చైర్మన్ పుప్పాల అప్పలరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను సత్కరించి అమ్మవారి జ్ఞాపకను అందజేశారు.

## అనధికార బోర్డులు కలిగిన వాహనాలపై కొరడా

### ట్రాఫిక్ పోలీసులకు చిక్కిన నల్లబాబు వాహనం -కారుకి ఎన్.హెచ్.ఆర్.కే పేరుతో నీలం, ఎరుపు రంగుల బోర్డు -చుట్టూ డిస్కో లైట్స్

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త



విశాఖ నగరంలో వాహనాలపై అనధికార బోర్డులను అమర్చి సంచరించే వాళ్ళు ఎక్కువైయ్యారు. చట్ట వ్యతిరేకమని తెలిసినా ఎవరేం చేస్తారులే అన్న చం దాన అనేక మంది పెద్ద హొదా కలిగినట్టు ఎరుపు, నీలం రంగులు కలిగిన బోర్డులను కారులకు అమర్చుకొని సంచరిస్తూ హడావిడి చేస్తున్నారు. ఈ మేరకు ఆ తరహా వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు దృష్టి పెట్టారు. అందులో భాగంగా మంగళవారం నగరంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎపి సెక్రటరీ, నీతి ఆయోగ్ సభ్యుడినంటూ ఓ వ్యక్తి ఏపీ31 బిఎక్స్ 9100 రిజిస్ట్రేషన నెంబర్ గల స్కార్పియో వాహనంపై సంచరించాడు. కారుకి ముందు, వెనుక పెద్ద పెద్ద అక్షరాలతో బోర్డులు, ఎరుపు, నీలం రంగు గల డిస్కో లైట్స్‌లను పెట్టుకొని తిరుగుతూ అనకాపల్లికి చెందిన ఏఆర్జీ శాస్త్రి అలియాస్ నల్లబాబు అనే వ్యక్తి ట్రాఫిక్ పోలీసులకు చిక్కా డు. అనధికార బోర్డులు, లైట్స్‌తో తిరగడం చట్టపరంగా నేరమని తెలియజేసి, సదరు వాహనంపై మో టార్ వాహనాల చట్టం ప్రకారం రూ.2700లు జరిమానా విధించారు. ప్రజలు ఇటువంటి వాహనాల పట్ల అప్రమత్తంగా వుండి, అటువంటి వాహనాలు తరసపడినచో పోలీసులకు సమాచారం అందిం చాలని ట్రాఫిక్ పోలీసులు కోరారు.

## గంజాయి రవాణాపై టాస్క్ ఫోర్స్ దాడి

### -160 కేజీల గంజాయి స్వాధీనం.. ఐదుగురు అరెస్ట్



విశాఖక్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ నగరంలో గంజాయి రవాణాపై టాస్క్ ఫోర్స్ పోలీసులు కొరడా ఝుళిపించారు. స్పెషల్ బ్రాంచ్ ఏడిసిపి గంగాధర్ ఆదేశాలు మేరకు టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధి, ఐటిఐ జంక్షన్‌లో గంజాయి రవాణా జరుగుతున్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిఘా వేసి దాడి నిర్వహించారు. ఈ మేరకు వెస్ట్ బెంగాల్‌కు చెందిన ఐదురుగురిని అరెస్ట్ చేసి వారి నుండి 160 కేజీల గంజాయి, 6 సెల్ ఫోన్లు, రూ.9800లు స్వాధీనం చేసుకొన్నారు.

## జీడి మామిడి తోటల ఫలసాయం వేలంపాట

### ప్రతిఘటించిన దళిత పేదలు -తహశీల్దార్ కార్యాలయం ముట్టడి

నక్కపల్లి, మార్చి 14 ప్రభాతవార్త

మండలంలోని గునుపూడి రెవెన్యూలో 195,196,197 సర్వే నెంబర్లలలో 70 ఎకరాల్లో గల జీడి మామిడి తోటలో గల జీడి పిక్కలు పంట నర్సీపట్నం రెవెన్యూ డివిజన్లు అధికారి సమక్షంలో వేలం వేయడానికి నక్కపల్లి రెవెన్యూ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ విషయం తెలుసుకున్న గునిపూడి గ్రామంలో ఈ భూములలో పట్టాలు పొందిన నిరుపేద దళితులు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజును ఆశ్రయించారు. వారు వెంటనే వేలంపాట నిలుపుదల చేయాలని రెవెన్యూ డివిజన్లు అధికారికి, తహశీల్దార్‌లకు వినతి పత్రాలు ఇచ్చి వేలంపాట ఆపించాలని కోరారు. అయినా కలెక్టర్ ఆదేశాలు మేరకు వేలంపాట వేసి తీరుతామని అధికారులు చెప్పారు. దీనిపై సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, దళితులు అధికారులు తీరుపై తీవ్రంగా మండిపడి వేలంపాటను అడ్డుకోవడానికి తీవ్రంగా ప్రయత్నించారు. తహశీల్దార్ కార్యాలయం లోకి వేలం పాటదార్లను వెళ్ళకుండా అడ్డుకొని కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా నక్కపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ శిరీషకి తహశీల్దార్ సమాచారం ఇవ్వగా నక్కపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ తమ సిబ్బందితో తహశీల్దార్ కార్యాలయంకు చేరుకుని, దళితులను అక్కడ నుంచి బయటికి పంపించే ప్రయత్నం చేశారు. దళితులు అక్కడ నుండి వెళ్ళకుండా అక్కడే బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అప్పటికి వినకపోవడంతో వారిని గురించి ప్రయత్నం చేశారు. ఇరువురు మధ్య పెద్ద ఎత్తున తోపులాట, వాగ్వాదం జరిగింది. డిపాజిట్ చెల్లించిన వారి సమక్షంలో తహశీల్దార్ కార్యాలయంలో జీడిమామిడి పంట ఫలసాయం వేలంపాటను నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ అధికారి జయరాం సమక్షంలో నిర్వహించారు. ఇది దారుణం అంటూ నినాదాలు చేశారు. ఈ వేలం పాట బంగారమ్మపేట గ్రామానికి చెందిన కొవిరి రమణ 10 లక్షల 70 వేల రూపాయలకు దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు, పోలీసులు వేలంపాట దార్లుతో కుమ్మక్కై దళితులపై దౌర్జన్యం చేసి, వారి నోరు నొక్కి వేలంపాట వేసి, నిరుపేద దళితుల పొట్ట కొట్టారని తెలిపారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి నిబంధనలుకు విరుద్ధంగా, అక్రమంగా, తలుపులకు గెడ్డలు పెట్టి దళితులకు చెందిన భూముల్లో జీడి మామిడి పంట ఫలసాయం కోసం వేసిన అక్రమ వేలంపాట రద్దు చేసి, ఆ భూములను గతంలో పట్టాలు పొందిన గునుపూడి గ్రామానికి చెందిన 19 కుటుంబాల వారికి 38 ఎకరాలు అప్పజెప్పి, మిగతా 22 ఎకరాలు బంగారమ్మపేటలో గల పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాతాడ అప్పారావు, గంటా చిన్నారావు, మాసా జోగారావు, మాసా అప్పారావు,పల్లా అప్పారావు, అయినంపూడి శ్రీను, గాలింక లోవమ్మ, మాసా పెద్ద అప్పియ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



15-03Pg7exHMNWJQE:Layout 1 3/15/23 12:42 AM Page 1





ధర్నానుద్దేసించి ప్రసంగిస్తున్న బి.వి.రాఘవులు

## ప్రభుత్వాలకు కూడా బడుగు బలహీనవర్గాలపై వివక్ష

### డిఎస్ఎంఎం జాతీయ నాయకుడు బి.వి.రాఘవులు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మార్చి 14, ప్రభాతవార్త:** కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అం దరినీ సమానంగా చూస్తామని ప్రమాణంచేసి అధికారం చేపట్టిన ప్రభుత్వాలు సైతం బడుగు బలహీన వర్గాలపై వివక్ష చూపుతున్నాయని డిఎస్ఎంఎం జాతీయ నాయకుడు బి.వి.రాఘవులు ఆరోపించారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవిపిఎస్) ఆధ్వర్యంలో బీజేపీ పాలనలో దళితులపై పెరిగిన దాడులను నిరసిస్తూ మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరై రాఘవులు మాట్లాడుతూ స్కాలర్‌షిప్ నిధులు, ఉపాధిహామీ పథకం నిధులు, పేదలకు ఇచ్చే సబ్సిడీలు వంటి అనేక సంక్షేమ పథకాలకు సంబంధించిన నిధులను కేంద్రం తన చేతుల్లో పెట్టుకుంది కాబట్టి దళితులు, గిరిజనుల అభివృద్ధి బాధ్యత కేంద్రంపైనే ఉందని అన్నారు. అభివృద్ధి ఫలాలు అందించటంలో, నిధులు కేటాయింపులలో వివక్ష కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే జనాభా నిష్పత్తి ప్రకారం కేటాయింపులు జరగాలని దేశ వ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. జనాభా దామాషా ప్రకారం దళితులకు 16శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కేంద్రం గత బడ్జెట్‌లో కేవలం నామమాత్రంగా ఏడు శాతం నిధులు కేటాయించిన్పటికీ అవికూడా దళితులకు ఉపయోగపడే వాటిపై కాదని స్పష్టం చేశారు. కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని పకట్బందీగా అమలుచేయాలని, ప్రైవేట్ రంగంలోకూడా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్, వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షులు బుర్రి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు, శ్రీరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖలో నకిలీ పట్టాల బాగోతం

### కేసు విచారణ సిసిఎస్‌కు బదలీ

### ఫలించిన హైకోర్టు న్యాయవాది పోరాటం

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన వ్యవసాయ శాఖలో నకిలీ పట్టాల బాగోతంపై విచారణ జరిపేందుకు సర్కారు నిర్ణయించింది. దీ నిపై నిగ్గు తేల్చాలని సిసిఎస్‌ను సర్కారు ఆదేశించింది. ఈ మేరకు మంగళవారం ఆదేశాలు జారీ అయ్యాయి. వ్యవసాయ శాఖలో కీలకంగా వున్న వ్యవసాయ అధికా రుల్లో 36 మంది నకిలీ పట్టాలతో ఉద్యోగం చేస్తున్నా వారిపై సంబంధిత శాఖ ఎలాంటి చర్యలు తీసుకోనందున, దీనిపై వెంటనే చర్యలు తీసుకుని నకిలీలను ఉద్యోగా ల నుంచి భర్తరప్ చేయాలని మాజీ పోలీసు అధికారి, హైకోర్టు న్యాయవాది ఎం. సర్వేశ్వర్ రెడ్డి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను కోరడం తెలిసిందే. దీనిపై ఆయనతో పాటు పలువురు నిరుద్యోగులు ఇటీవల పబ్లిక్ సర్వీస్ కమిషన్ జనార్ధన్ రెడ్డికి వినతి పత్రం సమర్పించడం విదితమే. దీనిపై పబ్లిక్ సర్వీస్ కమిషన్ నుంచి అందిన వివరాల ఆధారంగా ఇందులోని నిజానిజాలను నిగ్గు తేల్చాలని సర్కారు సిసిఎస్‌ను ఆదేశించింది.

**పబ్లిక్ సర్వీస్ కమిషన్, వ్యవసాయ శాఖల వైఫల్యంగా నిరుద్యోగుల ఆరోపణ**

ఇదిలావుండగా వ్యవసాయ శాఖలో 36 మంది వ్యవసాయ అధికారులు గోల్‌మాల్ పట్టాలతో ఉద్యోగాలు పొంది, ప్రభుత్వాన్ని మోసం చేశారని ఇది ముమ్మాటికీ ప బ్లిక్ సర్వీస్ కమిషన్. వ్యవసాయ శాఖల వైఫల్యమేనని నిరుద్యోగులు వెల్లడించారు. దీనిపై అనేకమార్లు విజ్ఞాపన పత్రాలు ఇచ్చినా కూడా పబ్లిక్ సర్వీస్ కమిషన్ కానీ, వ్యవసాయ శాఖ కానీ నకిలీ పట్టాలతో ఉద్యోగాలు చేస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు వాపోయారు. ఆఖరుకు రాష్ట్ర విజిలెన్స్ విభాగం కూడా దీని ని నిర్ధారించినా వ్యవసాయ శాఖ నిజాలు తేల్చలేదని వారు ఆరోపించారు. సిసిఎస్ విచారణలో అయినా నిజాలు బయటకు రావాలని, నిందితులకు శిక్షలు పడాలని, నిరుద్యోగులకు న్యాయం జరగాలని వారు కోరారు.



## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీ

### కార్పొరేట్ శక్తులతో కలిసిపోయి పేదలకు అన్యాయం

### అమరుల వర్ధంతి సభలో సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** దేశంలోని నరేంద్రమోడీ, రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వాల పార్టీ జెండాలు మాత్రమే మారాయి కానీ, పేద, బడుగుల బతుకులు ఏమాత్రం మారలేదని సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి ప్రభుత్వాల దమననీతిపై తీవ్రంగా ధ్వజమెత్తారు. మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట వీరుల 75వ వర్ధంతి సభ హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గుట్టల్లోని సమాధుల ప్రాంతంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్‌లోని అనభేరి విగ్రహం వద్ద అమరుల జెండాను ఆవిష్కరంచిన అనంతరం మహ్మదాపూర్ వరకు బైక్‌ర్యాలీన నిర్వహించారు. అనంతరం మహ్మదాపూర్‌లోని అనభేరి, సింగిరెడ్డి భూపతిరెడ్డి సమాధులతోపాటు నేలకొరిగిన సాయుధవీరులను స్మరిస్తూ సంస్మరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న చాడ వెంకటరెడ్డి ముందుగా అమరవీరులకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హిందూ సామ్రాజ్యం పేరుతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలుచేసేలా వ్యవహరిస్తూ తమ దమననీతిని ప్రజలపై రుద్దుతున్నదని చాడ వెంకరటెడ్డి విరుచుకుపడ్డారు. రియల్టర్లు, కాంట్రాక్టర్లు, కార్పొరేట్ శక్తులతో కలిసి పేదలకు తీరని ద్రోహం తలపెడుతున్నారని విరుచుకుపడ్డారు. పేదల బతుకుల మార్పు కోసమే వామపక్షపార్టీలు భూమి, భుక్తి, పేదలప్రజల విముక్తి కోసం ఎర్రజెండా పార్టీల పోరాటం సాగిస్తూ సమరశీల పోరాటాలు చేస్తోందని చాడ వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమపథకాల అమలుకోసం పల్లెపల్లెకు సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని చాడ వెంకటరెడ్డి ప్రకటించారు. కార్యక్రమానికి ముందుగా చాడ వెంకటరెడ్డి మహిళా కామ్రేడ్లతో కోలాటం ఆడి వారిలో పోరాటంలో ఉత్తేజితులకు చేశారు. అనంతరం బైక్‌ర్యాలీ మహ్మదాపూర్‌లోని గుట్టల ప్రాంతం వరకు నిర్వహించారు.

## రాహుల్‌గాంధీ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా మాట్లాడలేదు

### మాజీ ఎంపి మల్లు రవి

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా మాట్లాడలేదని మాజీ ఎంపి మల్లు రవి అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాహుల్‌గాంధీ క్షమాపణ చెపాల్సని లోకసభలో బిజెపి డిమాండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కుతున్నారన్నారు. దేశంలో మోడి నియంతృత్వంపై అణచివేత ధోరణిపై రాహుల్ లండన్‌లో మాట్లాడారు. మోడి పాలన జరుగుతుందన్నారు. పార్లమెంటులో ఆదానీ ఇష్యూ పక్కకు పోయేలా రాహుల్ ఇష్యూను చర్చకు పెట్టారు. ఆదానీ ఇష్యూపై కమిటీ వేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు.

### అదానీ సమస్యను పక్కకు తప్పించేందుకు

## లిక్కర్ స్కాంపై పెద్దఎత్తున ప్రచారం

### కాంగ్రెస్ సీనియర్ అధికార ప్రతినిధులు అద్దంకి దయాకర్, బెల్లయ్యనాయక్

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** లిక్కర్ స్కాంను కావాలనే పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారని, దీనికి ప్రధాన కారణం ఆదానీ సమస్యను పక్కకు తప్పించే ఉద్దేశ్యమని కాంగ్రెస్ సీనియర్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, బెల్లయ్య నాయక్‌లు అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఢిల్లీ స్కాంలో కవిత నేను పెద్ద సముద్రంలో చిన్న చేపను అన్నారు. అది నిజమే, చిన్న చేప పెద్ద గేమ్ ఆడింది. ఈ లిక్కర్ కుంభకోణంలో బిఆర్ఎస్, వైసిపి కలిసి అవినీతికి పాల్పడ్డారు. ఢిల్లీలో ఎక్సైజ్ పాలసీలో అక్కడ ముఖ్యమంత్రి పాత్ర కూడా ఉందన్నారు. కేవలం ఎక్సైజ్ మంత్రి సిసోడియానే కాదు ఇంకా పెద్దల పాత్ర ఉందన్నారు. ఈ కేసులో పాలసీని ఆమోదం చేసిన లెఫ్టినెంట్ గవర్నర్‌నెందుకు ఇందులో పాత్రదారును చేయలేదన్నారు. ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను ఎందుకు బాధ్యులను చేయలేదన్నారు. అసలు దోషులను పక్కన పెట్టి కొంత మందిమామూలు దోషులను అరెస్టులు చేసి విచారణ చేస్తున్నారన్నారు. గోవా, పంజాబ్‌లలో కాంగ్రెస్‌ను ఓడించి బిఆర్ఎస్ ఈ డబ్బులను పంచిపెట్టిందన్నారు. ఆప్ అక్కడ పోటీ చేయడం వల్ల కాంగ్రెస్ నష్టపోయిందన్నారు. లిక్కర్ స్కాం, లిక్కర్ ఫైల్స్ అన్ని బిజెపసి కనుసన్నలలోనే నడుస్తున్నాయన్నారు. బిజెపి, ఆప్, బిఆర్ఎస్, వైసిపిలు కలిసి పనిచేస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో లిక్కర్ అమ్మకాలు అమిత్ షా కొడుకుచూస్తున్నాడన్నారు. నగదు అమ్మకాలు మాత్రమేచేస్తూ మాగుంటరాఘవ, విజయసాయి తమ్ముడు, మిగిలిన వాళ్ల ఎటుపోయారన్నారు. అమిత్ షాను విచారిస్తే అన్ని బయటకు వస్తాయన్నారు. కర్నాటకలో కాంగ్రెస్‌ను దెబ్బతీసేందుకు ఇప్పుడు బిఆర్ఎస్, ఆప్ పనిచేస్తున్నాయన్నారు. మద్యంతో దేశాన్ని నింపి, కాంగ్రెస్‌ను దెబ్బతీయడానికి కుట్రలు చేస్తున్నారన్నారు.

# కులాల ఉచ్చులో యువత పడకండి

≫ తాను అందరు బాగుండాలని భావించే తాను విశ్వనరుడినన్నారు. మాల, మాదిగ, ఆరవైగా పైగా ఎస్సీ కులాలకు న్యాయం చేయాలన్నారు, ఉత్పత్తి కులాల వారినందరిని నాయకులు తయారు చేస్తామన్నారు. కొంగకు పాయసం పెట్టినట్లుగా వైఎస్‌పి ప్రభుత్వం బీసీ కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసారన్నారు, మత్స్యకారులకు ఇబ్బందికి ప్రభుత్వం చట్టాలు చేసిందన్నాఉ, జగన్‌రెడ్డి ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పి తీరుతామని . ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై జనసేన గట్టి ఉద్యమం చేస్తుందన్నారు. వివిధ సంక్షేమ పథకాల పేరుతో ప్రభుత వ్ం ప్రజలను మోసగించిందన్నారు. రైతులకు తమ పార్టీ అండగా నిలబడుతుందన్నారు. ప్రభుత్వ విధానాల కారణంగా కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. పేద రైతులకు, కౌలు రైతులు తమ పార్టీ అండగా ఉందన్నారు. కులాల పేరుతో రాజకీయాలు చేసి జగన్ ప్రభుత్వం ఏమీ సాధించలేదన్నారు. జనసేన పార్టీ పదవ వార్షిక ,ఆవిర్భావ సభలో పాల్గొనేందుకు ఆ పార్టీ అధినేత పవన్ కలా ్యణ్ మచిలీపట్టణానికి చేరుకున్నారు. సభకు చేరుకోవడంతోనే వేదికపై ఏర్పాటు చేసిన పొట్టిశ్రీరాములు, పింగళివెంకయ్య, జెండా వీరుడు తోట నర్సయ్య, నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 47 కుటుంబాలకు రూ. లక్ష చొప్పున ఆర్ధిక సాయం అందించారు. ఈ సభకు పవన్ కల్యాణ్ విజయవాడ ఆటోనగర్‌నుంచి వారాహి వాహనంపై ఎక్కి మచిలీపట్టణం బయలు దేరారు. ఈ సందర్భంలో ఆయనకు జనసేన కార్యకర్తలు భారీ గజమాల వేసారు. విజయవాడ నుంచి పోలీసులు నిర్దేశించిన దారిలోనే మచిలీపట్టణానికి పవన్ వారాహిపై ఎక్కి బయలు దేరారు. ఆయనకు దారి పొడుగున జనసేన కార్యకర్తలు పవన్ కల్యాణ్ ఘన స్వాగతం పలికారు. పలువురి అభిమానులు, కార్యకర్తలు ఆయన వాహనంపై ఎక్కేందుకు ప్రయత్నించారు. ర్యాలీగా కార్యకర్తలు భారీగా ద్విచక్రవాహనాలతో బయలు దేరడంతో పవన్ కల్యాణ్ ముందుగా ప్రకటించిన సమయానికి కన్నా దాదాపు నాలుగు గంటలు ఆలస్యంగా చేరుకున్నారు. కౌలు రైతులకు పవన్ కల్యాణ్ ఆర్ధిక సహాయం అందించిన తరువాత సభా కార్యక్రమం ప్రారంభమైంది. ఆరంభంలో పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జ్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ పార్టీని ఎన్ని ఇబ్బందులు ఏర్పడినప్పటికి జనసేన పార్టీ నిలబడుతుందన్నారు. పార్టీ సంస్థాగతంగా బలపడిందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అయిదులక్షలకు పైగా పార్టీ క్రియాశీలక సభ్యత్వం లభించిందన్నారు. వర్తమాన రాజకీయాల్లో జనసేన బలీయంగా ఉందన్నారు. జగన్‌మోహ్మాన్‌రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఆ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్న అన్ని కార్యక్రమాలు ఎవ్వరికి అందడం లేదన్నారు. అనంతరం పవన్ కల్యాణ్ ఉద్వేగ భరితంగా మాటా ్లడుతూ ఒక కులాని ్న గద్దె నెక్కించడం కోసం తాను లేనన్నారు. కులాలు మతాలకు సంబంధం లేకుండా సర్వకాల కులాలను ఏకంగా చేస్తామన్నారు. కమ్మ, కాపు, దళితల అనేది లేదన్నారు. మనిషి రుణాలను తీర్చే దిశలో తమ పార్టీ ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక, బీసీ ఉపకులాలకు ఉద్దేశించిన ఆర్ధిక ప్రణాళికలు నిధులు దారి మళ్ళుతున్నాయన్నారు. ఐక్యత లేనందు వలనే కాపులు, బీసీలు ఐక్యం లేనందున రిజర్వేషన్లు వస్తాయన్నారు. ఒక కులం పెత్తనం ఆంధ్రప్రదేశ్‌లో ఆగిపోవాలన్నారు. అన్ని కులాలకు ప్రాధాన్యత రావాలంటే జనసేన అధికారంలోకి రావాలన్నారు. రాజ్యాంగపరంగా రిజర్వేషనులు కల్పించాలని అందరు అడుగుతున్నారన్నారు. తల్లిద ండ్రులు గంజి అన్నం తింటూ బిడ్డలు చదివించుకుంటున్న పిల్లలకు ప్రభుత్వం సాయం చేయాలన్నారు. అగ్రకుల పేదలకు న్యాయం చేయాలన్నారు. అగ్రకులంలోని యువతికి జనసేన అండగా ఉంటుందన్నారు. వారికి అండగా ఉండే విధానాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. పేరుకు రేడ్లమే గాని, మా కార్పొరేషన్ లేదన్నారు. మీరు ఎంత సేపు ఎస్‌సీ, ఎస్టీ, బీసీలకు ఉపయోగపడతారని ప్రశ్నించారన్నారు,. ఎంఎల్ఏలు, ఎంఎల్‌సీలకు 120 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారన్నారు,. అగ్రకులాల వారు తనకు అధికారం ఇస్తే వారిని ఆదుకుంటానన్నారు. తన తెలంగాణా ముఖ్యమంత్రి రూ. 1000కోట్లు తీసుకున్నానని, ప్యాకేజీలు ఇచ్చారన్నారు. అవేవి చెప్పాలన్నారు. తెనాలిలో ఉండే తమ కార్యకర్త చెప్పుతో కొడతారన్నారు. తనకు డబ్బుతో పని లేదన్నారు. ప్రేక్షకులు ఇచ్చిన స్ధాయిని బట్టి రోజు రూ. రెండు కోట్లు సంపాదిస్తానన్నారు. సంపాదించ కలిగిన శక్తి ఉందన్నారు. 1968 నుంచి అందరు అధికారం కావాలన్నారు. ఎవ్వరు ముందుకు రాలేదన్నారు. తాను రంగంలోకి దూసేనన్నారు. అన్ని కులాల యువత కలలు తప్ప ఏమీ లేదన్నారు. మీ కులాల నాయకులను కార్పోరేషన్ పదవులు ఇచ్చిన వారిని అడగండి. తనకు అధికారం ఇస్తే కూలీ పనిచేస్తారన్నారు. వ్యక్తులు పేర్లు చెప్పనన్నారు. తాను కమ్మవారికి కొమ్ము కాస్తానన్నారు. నాకు వంగవీటి రంగా అంటే అభిమానం కావాలన్నారు. పిల్లలంతా పరివర్తన కావాలన్నారు. రంగా గారిరి మా ఇంట్లో కలిసానన్నారు. ఆయన ఆపదలో ఉన్నప్పుడు మీరెందుకు అండగా ఉండాలన్నారు. రంగా కమ్మ, కాపులకు పుట్టిన వాడు. కాపుల కోసం మాట్లాడే నాయకులు కమ్మవాళ్ళను, రెడ్డి వారిని చేసుకున్నామన్నారు. 75 సంవత్సరాల తరువాత కుడా కులుం అని కొట్టుకుని చస్తున్నారన్నారు. నన్ను తిట్టే కాపు నాయకులు నెడ్డి సామాజిక వర్గానికి ఊడిగం చేస్తారని ప్రశ్నించారు. సమాజాన్ని విశాల దృక్పదం చూస్తున్నానన్నారు. కులం, మతం వలన ఏదీ జరుగదన్నారు. కాపులందరు నాకు ఓటేసి ఉంటే నేను గెలిచి వుండే వాడినన్నారు. తనను ఎస్సీ నాయకులతో తిట్టిస్తారన్నారు. వచ్చే తరంలో మీరు నాయకులు కాబోతున్నారు. ఏ కులాన్ని గద్దెనెక్కించడానికి లేను, తాను యూనివర్శల్ హెల్త్‌కర్, ఫ్రీగా చదివించాలని ఆలోచిస్తానన్నారు. తాను యువతకు అండగా ఉంటాను, మీరు ఓటేసిటప్పుడు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి మంచి వాడైతే తాను అస్త్ర సన్యాసం చేస్తాన్నారు. ఏ సమస్యకైనా, దుర్మార్గానికైనా మానవత్వం సమాధానంగా ఉంటుందన్నారు, మత ప్రస్తావాలు లేని రాజకీయాలు కోరుకుంటున్నారన్నారు. బిజెపితో తాను పొత్తు కలిగి వున్నప్పుడు మతాల పరంగా దాడులు జరిగితే ఆ పార్టీని వదిలేస్తాన్నారు. ఢిల్లీకి జగన్ బిజెపి నాయకులతో కలిసి పనిచేస్తానన్నారు,. ముస్లిములుకు తాను అండగా ఉంటానన్నారు. ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేస్తామన్నారు. ఈ సమస్య ఉద్యోగుల పోరాటానికి అండగా ఉంటామన్నారు. ఓటర్లును కొనడానికి ప్రభుత్వం డబ్బు పోగుచేస్తుందన్నారు. అమరావతిని చిన్నగా కట్టాలని చెబితితే భారీగా అంచనా వేసారన్నారు. దీని వలన సమస్యలు వస్తాయన్నారు. వైజాగ్‌లో ఒక రాజధాని అంటారు,. అక్కడ తనపై దాడులు చేసారన్నారు. దేనికి భయపడనన్నారు. ఓటుకు రెండు వేలుకు అంటే అర్ధ రూపాయి ఓటు అమ్ముకుంటున్నారని, ఈ పద్ధతి మారాలన్నారు. పవన్ కల్యాణ్ తన ప్రసంగంలో తిలక్ అమృతం కురిసిన రాత్రి, సిరివెన్నెల పాట, గుర్రం జాషువా, శ్రీశ్రీ కవితలను చదివారు.

## టిఎస్‌పిఎస్‌సి కార్యాలయాన్ని ముట్టడించిన బిజెవైఎం

- పరిస్థితి ఉద్రిక్తం.. మొహరించిన పోలీసు బలగాలు
- చైర్మన్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలి: విద్యార్థి సంఘాల డిమాండ్

**హైదరాబాద్ (గోషామహల్), మార్చి 14, ప్రభాతవార్త:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం దగ్గర బీభత్సం బిజెవైఎం, విద్యార్థి సంఘాల నాయకులు ముట్టడించడంతో తీవ్ర ఉద్రికత్త పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్ ఇచ్చినట్లే ఇచ్చి.. పేపర్లు లీక్ చేసి అర్హులైన అభ్యర్థులకు అన్యాయం చేశారని విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీ అనుబంధ విద్యార్థి నాయకులు, నిరుద్యోగులతో ఆందోళనకు దిగారు. అగ్రహంతో ఊగిన పోయిన విద్యార్థులు ఏకంగా పబ్లిక్ కమీషన్ కార్యాలయం బోర్డు పీకేశారు. గేట్లుదూకారు. బాధ్య త గల సర్వీస్ కమీషన్ నిర్లక్ష్యం మూలంగా నిరుద్యోగులను దారుణంగా మోసం చేస్తున్నారని మండి పడ్డారు. కార్యాలయంలోకి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించిన విద్యార్థులను, ఆందోళనకారులనుపోలీసులు బలవంతంగా లాక్కువెళ్లారు. సంవత్సరాల తరబడి కష్టపడి చదువుతుంటే. పేపర్లు లీక్ చేసి మోసం చేస్తున్నారని అన్యాయం చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. స్టూడెంట్స్, పేపర్ లీకేజీలు ప్రగతి భవన్ డెరెక్షన్‌లో జరుగుతున్నాయంటూ ఆరోపించారు. ఇంజనీరింగ్ విభాగంలోని టౌన్‌ప్లానింగ్ ఎగ్జామ్ పేపర్ లీక్ తరహాలోనే గ్రూపు వన్, ఇతర కాంపిటిటేషన్ ఎగ్జామ్స్ పేపర్లు కూడా లీక్‌చేసి ఉంటారనే విద్యార్థి నాయకులు అనుమానాలను సైతం వ్యక్తం చేశారు.

**సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్**

తెలంగాణ ఏర్పడిన తరువాత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్ జారీతో పరీక్షలకు సిద్ధమైన నిరుద్యోగులను పరీక్షల పేపర్ లీక్‌తో జీవితాలతో ఆటలాడుకుందని విద్యార్థి సంఘాల నాయకులు, నిరుద్యోగులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. ప్రగతి భవన్ డెరెక్షన్‌లో జరగుతున్నాయని ఆరోపించారు. ఇంజనీరింగ్ విభాగంలోని టౌన్ ప్లానింగ్ ఎగ్జామ్ పేపర్ లీక్ తరహాలోనే గ్రూపు వన్, ఇతర కాంపిటేషన్ ఎగ్జామ్స్ పేపర్లు కూడా లీక్ చేసి ఉంటారనే అనుమానాలు వ్యక్తం చేశారు. లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పేపర్లు కాపాడుకులేని టిఎస్‌పిఎస్‌బోర్డు ఎందుకు అని ప్రశ ్నించారు. ఆందోళన చేస్తున్న బిజెవైఎం. ఇతర విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి తీసుకువెళ్లారు. దీంతో ఉద్రిక్త పరిస్తితి నెలకొంది.

**టిఎస్‌పిఎస్‌సి వద్ద అదనపు బలగాలు..**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యాలయం ముందుజాగ్రత్త చర్యగా పోలీసులు భారీ పోలీసు బలగాలను మోహరింప చేశారు. పేపర్ లీకేజీ వ్యవహారంపై ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అభ్యర్థులు ఆందోన చేపట్టారు. ఓయూలో బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున్న నిరసన వ్యక్తం చేశారు. టిఎస్‌సిపిఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, కార్యదర్శిఅనితా రామచంద్రన్‌లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కమీషన్ వద్ద భారీ పోలీసు బలగాలను మోహరింప చేశారు. శాంతిభద్రతలను అదనపు సిపిఇ విక్రమ్‌సింగ్ మాన్ భద్రతను పర్యవేక్షించారు. కాగా టిఎస్‌సిపిసి ఏఈ పేపర్‌లీక్ కేసును దర్యాప్తు జరుగుతుందని అదనపు పోలీసు కమీషనర్ విక్రమ్‌సింగ్‌మాన్ తెలిపారు. ప్రవీణ్‌తోపాటు 9మందిని అరెస్ట్ చేశామన్నారు. గ్రూప్1 పేపర్ లీకేజీ విషయం మాదృష్టికి రాలేదన్నారు. వివిధ కోణాలలో లీకేజీ కేసును దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు. కాగా పేపర్ లీక్ వ్యవహారంపై బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైనట్లు తెలిపారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్‌పై నిందితులకు ఉస్మానియా ఆసుప్రతిలో వైద్యపరీక్షలు నిర్వహించారు. ఐపిసి 409తోపాటు ఐటియాక్టు66బి, 66సికింద కేసునమోదు చేయడం జరిగిందన్నారు. రిమాండ్ నిమిత్తం నాంపల ్లి కోర్టులో9మంది నిందితులను హాజరుపర్చారు. ఈ కేసును బేగంబజార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రాజ్‌భవన్ ముట్టడికి విద్యార్థి సంఘాల యత్నం, అరెస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 14:** వివిధ విద్యార్థి సంఘాల ముట్టడితో రాజ్‌భవన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. యూనివర్సిటీ కామన్ రిక్రూట్మెంట్ బోర్డు బిల్లుకు గవర్నర్ తమిళిసై వెంటనే ఆమోదం తెలపాలంటూ మంగళవారం ఉదయం వివిధ విద్యార్థి సంఘాలు రాజ్‌భన్‌ను ముట్టడించేందుకు యత్నించారు. బిఆర్ఎస్‌వీ, ఇతర విద్యార్థి సంఘాల నేతలు రాజ్‌భవన్ ముందు బైఠాయించి నిరసనకు దిగారు. గవర్నర్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు విద్యార్థి సంఘాల నేతలను అడ్డుకున్నారు. వారిని అరెస్ట్ చేసిన వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.

## టిఎస్‌పిఎస్‌సి పరీక్ష పత్రాల లీకేజీపై సిట్టింగ్ జడ్జిచే విచారణ కమిటీ వేయాలి

### కాంగ్రెస్ అధికార ప్రతినిధి డా.రియాజ్

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి పరీక్షా పత్రాల లీకేజీపై తక్షణమే సిట్టింగ్ జడ్జిచే విచారణ కమినీ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రియాజ్ అన్నారు. మంగళవారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశాలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఎస్‌పిఎస్ తన విధులు నిర్వర్తించడం పూర్తిగా విఫలం అయిం దన్నారు. ఇప్పటి వరకు 40వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చినా, ఇప్పటి వరకు ఒక్క నియామకం జరగలేదన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా నోటిఫికేషన్ వేయకుడా ఎన్నికల సంవత్సరంలో ఓట్లు లక్ష్యంగా ప్రభుత్వం నియామకాలు మొదలు పెట్టిందన్నారు.

### టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ వ్యవహారంపై

# నిరుద్యోగుల ఆందోళన.. లైబ్రరీ ముందు బైఠాయింపు

- క్రాస్‌రోడ్స్‌లో సంఘీభావం ప్రకటించిన టిజెఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరామ్
- సిట్టింగ్ జడ్జిచే విచారణకు డిమాండ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 14, ప్రభాతవార్త:** ఇటీవల టిఎస్‌పిఎస్‌సి నిర్వహించిన పరీక్షల నిర్వహణ, లీకేజీ వ్యవహారంపై నిరుద్యోగులు అగ్గిలమీదగుగ్గిమయ్యారు. మంగళవారం చిక్కడపల్లిలోని నగర కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షల కోసం చదువుకుంటున్న వందలాది మంది అభ్యర్థులు తీవ్ర ఆగ్రహావేశాలతో పెద్దపెట్టున నినాదాలు చేస్తూ లైబ్రరీ ఎదుట మెయిన్ రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. లీకేజీ వ్యవహారంపై బాధ్యులైన వారందరిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దీనికి బాధ్యత వహిస్తూ టిఎస్‌పిఎస్‌సి బోర్డు చైర్మన్‌తో పాటు సభ్యులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దాదాపు ఇటు నగర కేంద్ర గ్రంథాలయం, అటు ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లలో హైడ్రామా నడిచింది. టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ డాక్టర్ బి. జనార్ధన్‌రెడ్డి ఇక్కడికి రావాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగులు ఆందోళన నిర్వహించడంతో ట్రాఫిక్‌కు ఎక్కడికక్కడ నిలిచిపోయింది. దాదాపు అర్ధగంట కంటే ఎక్కువగా లైబ్రరీ ముందు బైఠాయించిన అభ్యర్థులు అక్కడి నుంచి గుంపులు గుంపులుగా నినాదాలుచేస్తూ సుధాహోటల్ మీదుగా మెయిన్‌రోడ్డుపై వెళ్తు ఆర్టీసిక్రాస్‌రోడ్స్ వద్ద బైఠాయించారు. దాదాపు గంటన్నర క్రాస్‌రోడ్స్ లో బైఠాయించిన అభ్యర్థులు ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా రోడ్డుకుఒకవైపు బైఠాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలు నిరుద్యోగ అభ్యర్థులు మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి నిర్వహించిన అన్ని పరీక్షల్లో కూడా లీకేజీలు జరిగినట్లు అనుమానంగా ఉందని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆందోళన జరుగుతున్న సమయంలో ఆ ప్రాంతానికి చేరుకున్న తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ నిరుద్యోగ అభ్యర్థుల ఆందోళనకు సంఘీబావం ప్రకటించారు. ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి నిర్వహించిన పరీక్షలన్నీ రద్దు చేసి మళ్లీ పరీక్షలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1ప్రిలీమ్స్, ఏఈ ఉద్యోగ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకైందన్న వార్త తెలిసి సిటీసెంట్రల్ లైబ్రరీ వద్ద, ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లో అభ్యర్థుల ఆందోళన జరుగుతోందని తెలుసుకుని ఇక్కడికి వచ్చానని తెలిపారు. పేపర్ లీకేజీ వ్యవహారాన్ని హైకోర్టు సిట్టింగ్ జడ్జ్‌చే విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అనేక మంది విద్యార్థుల ఆత్మబలిదానాలతోనే తెలంగాణ ఏర్పడిందని ఈ సందర్భంగా కోదండరామ్ గుర్తుచేశారు. తెలంగాణలో గడచిని 8 ఏళ్ళుగా నోటిఫికేషన్‌లు విడుదల చేయలేదని, లేకలేక విడుదల చేసిన నోటిఫికేషన్‌లో అవకవతకలు జరగడం అన్యాయమన్నారు. 30 లక్షల మంది విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. సంఘటనాస్థలానికి చేరుకున్న చిక్కడపల్లి సిఐ సంజయ్‌కుమార్, ఎస్ఐ కిరణ్‌కుమార్, శిశుపాల్‌రెడ్డిలు ఆందోళన కారులను అక్కడి నుంచిపంపించి వేశారు. నిరుద్యోగులు తిరిగి నగర కేంద్ర గ్రంథాలయానికి చేరుకుని తమ నిరసన తెలిపారు. ఈ ఆందోళనలో చిక్కడపల్లి నగర కేంద్ర గ్రంథాలయ నిరుద్యోగ అభ్యర్థులు లక్ష్మణ్, రాజు, శ్రీనివాస్, జ్యోతిబాబు, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసి క్రాస్‌రోడ్స్‌లో ఆందోళన చేస్తున్న నిరుద్యోగులు

**అభ్యర్థుల ఆందోళనతో అట్టుడికిన చిక్కడపల్లి**

టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-1 ప్రిలీమ్స్ పరీక్షల పేపర్ లీకైందన్న సమాచారంతో నగర కేంద్ర గ్రంథాలయం వద్ద అభ్యర్థులు ఆందోళనకు దిగడంతో చిక్కడపల్లిలో స్థానికంగా అట్టుడిక ిపోయింది. అభ్యర్థుల నినాదాలతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లిపోవడంతో స్థానికులు అక్కడికి చేరుకుని ఏమైందని విషయాన్ని తెలుసుకోవడం కనిపించింది. వందలాది మంది అభ్యర్థులు చిక్కడపల్లి లైబ్రరీ నుంచి రోడ్డుపై నడుచుకుంటూ నినాదాలిస్తూ వెళ్తుండడంతో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడుతాయేమోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేయడం కనిపించింది. అయితే అభ్యర్థులు తమ ఆందోళన సందర్భంగా ఎలాంటి ఉద్రిక్తతకు తావ్వివ్వకుండా తమ ఆందోళన ప్రదర్శించడంతో పోలీసులతో పాటు స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

# 'ఆస్కార్'పై బన్నీ రియాక్షన్..



ఆస్కార్ అవార్డుల్లో ఆర్ఆర్ఆర్ లోని పాటకు అవార్డు రావటం పట్ల సినీ ప్రముఖులు గర్వంగా ఫీలవుతున్నారు. అంతేకాకుండా ఇండియాలోని చాలా మంది సినీప్రేమికులు కూడ ఇది భారతదేశానికి కూడ చాలా గొప్ప గర్వకారణమని సందేశాలు, ప్రశంసలు అందిస్తున్నారు. ఈ విషయంపై ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ స్పందించలేదని సోషల్‌మీడియాలో కొన్ని కామెంట్లు వచ్చాయి.. అయితే బన్నీ గతకొన్ని రోజులుగా పుష్ప మూవీ ద్వితీయభాగం షూటింగుల్లో బిజీగా ఉండటంతో దీనిపై ఆయన స్పందించలేదు.. ఇపుడు మొత్తానికి ఆయన ఆర్ఆర్ఆర్ ఆస్కార్ విజయంపై వివరణ ఇచ్చారు. యూనిట్‌తోపాటు, ప్రతిఒక్కరినీ పొగడ్తలతో ముంచెత్తారు. 'ఇది భారతదేశానికి ఒక బిగ్ మూమెంట్ అంటూ తెలుగు సాంగ్ ఆస్కార్ వేడుకల్లో షేక్ చేయటం గొప్ప విషయం అన్నారు.. అలాగే సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, గీత రచయిత చంద్రబోస్, కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్, సింగర్స్ కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్, హీరోలు ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లకు ప్రత్యేకంగా విషెస్ తెలిపారు.. ఈ మ్యాజిక్ మూమెంట్ పాసిబుల్ కావటానికి ముఖ్యకారకుడు రాజమౌళిఅంటూ ఆయనపై ప్రశంసలు కురిపించారు. హార్ట్ టచింగ్ మూమెంట్ ఫర్ ఇండియా..అంటూ బన్నీ ట్వీట్ చేశారు.



# అత్యంత ప్రతిభావంతమైన హీరోల్లో నెంబర్ 1..

టాలీవుడ్ యంగ్‌టైగర్ ఎన్టీఆర్, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ తాజాగా గ్లోబల్ స్థాయిలో పాపులర్ అయ్యారు.. కిగా టాలీవుడ్‌లో ప్రస్తుతం ఉన్న స్టార్స్‌లో అత్యంత ప్రతిభావంతమైన హీరో ఎవరనే అంశంపై టైమ్స్ ఆఫ్ ఇండియా చేపట్టిన సర్వేలో యంగ్‌టైగర్ నెంబర్ వన్ స్థానంలో ఉన్నారు. మార్చి 1నుంచి 12 తేదీ మధ్య నిర్వహించిన ఈ సర్వేలో ఎక్కువ ఆదరణ ఉన్న సెలబ్రిటీ స్టార్‌గా తారక్ నిలవటం విశేషం.. ఎన్టీఆర్ తర్వాత రామ్‌చరణ్ రెండోస్థానంలో నిలిచారు. ఆ తర్వాత ప్రభాస్, అల్లు అర్జున్, మహేష్, పవన్‌కల్యాణ్ ఉండటం విశేషమే.. కాగా ఈనెలలో ఎక్కువ మందిని సోషల్‌మీడియా ద్వారా ఎట్రాక్ట్ చేసిన టాలీవుడ్ స్టార్ హీరోగా తారక్ నిలిచారు.. ఇదిలా ఉండగా గ్లోబల్ వైడ్‌గా రామ్‌చరణ్ ప్రస్తుతం సోషల్‌మడియాలో ట్రెండ్ అవుతున్నారు. కాగా తారక్, చెర్రీ కలిసి నటించిన ఆర్ఆర్ఆర్ చిత్రంలోని 'నాటు నాటు' పాట ఆస్కార్ అందుకోవటంతో వీరిద్దరికీ మరింత పాపులారిటీ వచ్చింది.. ఇదిలా ఉంటే తారక్ కెరీర్ విషయానికొస్తే ఆయన ఆస్కార్ సెలబ్రేషన్స్ ముగించుకుని ఇండియాకు రాగానే కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమా షూటింగ్‌ను స్టార్ట్‌చేయనున్నారు.. ఈ మూవీ కూడ పాన్‌ఇండియా స్థాయిలో రూపొందనుంది.. కంప్లీట్‌గా ఫిక్షనల్ బ్యాక్‌డ్రాప్‌లో కథ ఉంటుందని తెలిసింది.. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్‌గా తెలుగు 'తెర'కు పరిచయం కాబోతోందనే సంగతి తెలిసిందే..

# ఊర మాస్ 'దసరా' ట్రైలర్



నాని హీరోగా నటిస్తున్న తాజా చిత్రం దసరా.. మార్చి 30న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. నాని కెరీర్‌లోతొలి పాన్‌ఇండియా మూవీ కావటంతో అంచనాలు భారీగా ఉన్నాయి.. నూతన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు హిట్‌గా నిలిచాయి.. థియేట్రికల్ ట్రైలర్‌ను మంగళవారం లక్నోలోని ప్రతిభా థియేటర్‌లో మేకర్స్ విడుదల చేశారు.. నాని పాత్ర ధరణిని పరిచయం చేస్తూ థియేట్రికల్ ట్రైలర్‌లో అన్ని ప్రముఖ పాత్రలు, వారి పాత్ర లక్షణాలను పరిచయం చేశారు. సినిమా నేపథ్యాన్ని ఆసక్తికరంగా పరిచయం చేశారు.. ఈచిత్రం కోసం నాని ప్రత్యేకంగా మేకోవర్ అయ్యారని తెలుస్తోంది.. విజయ్ చాగంటి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. మార్చి 30న ఈచిత్రం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# 'రావణాసుర' నుంచి థర్డ్ సింగిల్

బ్యాక్ టు బ్యాక్ బ్లాక్ బస్టర్లతో దూసుకుపోతున్న మాస్ మహారాజా రవితేజ, సుధీర్‌వర్మ దర్శకత్వం లో యాక్షన్ థ్రిల్లర్ రావణాసురతో రాబోతున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. రవితేజ మల్టీషేడ్ క్యారెక్టర్‌లో ఆశ్చర్యపరిచారు.. హర్షవర్ధనన రామేశ్వర్, భీమ్స్ సిసిరోలియో కలిసి సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంలో రెండు



పాటలకు మంచి ఆదరణ లభించింది.. మూడవ సింగిల్ వెయ్యినొక్క.. జిల్లాల వరరకు ..లిరికల్ వీడియో మార్చి 15న విడుదల కానుంది.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఇది రెట్రో నేపథ్య పాట అని తెలుస్తోంది. రవితేజ , మేఘా ఆకాష్ ఇద్దరూ స్కూటర్‌పై కూర్చొని రెట్రో కాస్ట్యూమ్స్‌లో కలర్‌ఫుల్‌గా కన్పిస్తున్నారు. ఈ పాట ప్రోమో బుధవారం సాయంత్రం 4.05 గంటలకు విడుదల కానుంది.. విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రఫీ అందించారు. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్ బ్యానర్లపై అభిషేక్ నామా, రవితేజన నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 7న సమ్మర్ స్పెషల్‌గా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..

# 'శాకుంతలం' పోస్ట్‌ప్రొడక్షన్ కంప్లీట్

ప్యాషనేట్ ఎపిక్ ఫిల్మ్‌మేకర్ గుణశేఖర్ దర్శకత్వంలో రూపొందుతున్న పౌరాణి ప్రేమకథా చిత్రం 'శాకుంతలం'.. సమంత, దేవ్: మోహన్ జంటగా నటిస్తున్నారు.. ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం ఏప్రిల్ 14న విడుదల కానుంది. కాగా తాజాగా పోస్ట్‌ప్రొడక్షన్ పనులను పూర్తిచేసుకుంది.. గుణశేఖర్, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ దిల్‌రాజుసమర్పణలో గుణ టీమ్ వర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ ఈ పాన్‌ఇండియా చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 3డి టెక్నాలజీతో విజువల్ వండర్‌గా తెలుగు, హిందీ,



తమిళ, మలయాళ భాషల్లో సినిమా అలరించనుంది.. ఈ మూవీ ప్రమోషన్స్‌ను పెద్దఎత్తున ప్లాన్‌చేస్తున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.. నిర్మాత నీలిమ గుణ మాట్లాడుతూ, పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయని ఈచిత్రం తొలి కాపీ సిద్ధమైందన్నారు. అవుట్‌పుట్ చాలా బాగా వచ్చిందన్నారు. ఏప్రిల్ 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నామని తెలిపారు.

# రోషన్ మూవీ టైటిల్ 'ఛాంపియన్'



ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్, స్వప్న సినిమాస్ తమ ప్రొడక్షన్ నెంబర్ 9గా హీరో రోషన్ ప్రధానపాత్రలో ఓచిత్రాన్ని నిర్మిస్తోంది.. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని సి.అశ్వనీదత్ భారీస్థాయిలో రూపొందిస్తున్నారు.. రోషన్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ సినిమాలో అతని లుక్‌ను రివీల్ చేయటంతోపాటు టైటిల్‌ను అనౌన్స్ చేశారు. ఈచిత్రానికి చాంపియన్ అనే ఆసక్తికరమైన టైటిల్ పెట్టారు. రోషన్ పోస్టర్‌లో పొడవాటి జుట్టు, లైట్ గడ్డంతో చాలా అందంగా కన్పిస్తున్నాడు.. ఈసినిమా కోసం ఆయన మేకోవర్ అయ్యారని పోస్టర్ లో స్పష్టంగా తెలుస్తోంది.. ప్రదీప్ అద్వైతం రోషన్‌ను మును పెన్నడూ చూడని అవతార్‌లో ప్రజెంట్ చేయ టానికి విన్నింగ్ స్క్రిప్టును రాశారు.. మిక్కీజే మేయర్ సంగీతం అందిస్తున్నారు.

# దిమ్మతిరిగే లిప్టె



మిల్కీ బ్యూటీ తమన్నా.. కెరీర్ పరంగా దూసుకుపోతోంది.. తమిళ, హిందీ, మలయాళ, తెలుగు సినిమాల్లో నటిస్తూ వస్తోంది. చిరంజీవి,సరసన భోళాశంకర్‌లో తాజాగా నటిస్తోంది. రజనీకాంత్ నటిస్తున్న జైలర్ చిత్రంలో నటిస్తోంది.. అంతేకాకుండా హిందీలో బోల్ చుడేయాన్ షూటింగ్‌ను ఇప్పటికే పూర్తిచేసింది..కాగా మాలీవుడ్‌లో భాంద్రా అనే చిత్రంలో నటిస్తోంది.ఇదిలా ఉంటే బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో త్వరలో వివాహబంధం కానున్నట్టు పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది. అయితే ఆయా కథనాలపై వీరిద్దరూ ఏమాత్రం స్పందించలేదు.. కాగా ఇపుడా సమయం వచ్చినట్టు ఉంది.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తమన్నా మాట్లాడుతూ ఒకింత క్లారిటీ ఇచ్చింది.తనదైన శైలిలో సెటైరికల్‌గా స్పందించి మ్యాటంను ఒక్కసారిగా చల్లారేలా చేసింది 'మేమిద్దం కలిసి ఒక సినిమా చేశాం.. ఆ మాత్రానికే ఇద్దరి మధ్య ఏదో ఉందని పుకార్లు సృష్టించారు. ఇలాంటి అనవసర విషయాలను నేను అస్సలు పట్టించుకోను.. అందుకే ఇంతకాలం మౌనంగా ఉన్నాను.. వాటి గురించి ఏనాడు ఆలోచన కూడ చేయలేదు.. ఇంకా చెప్పాలంటే దీనిపై నాకు క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం కూడ లేదు. హీరోయిన్ల విషయంలో ఇలాంటి ప్రచారాలు సహజంగానే వస్తుంటాయి..' ఇలా ఎందుకు జరుగుతుందో అర్థం కావటం లేదు. మాకు నిజమైన పెళ్లి కావటానికి ఎన్నోసార్లు పెళ్ళిళ్లు చేసేస్తున్నారు.. వైద్యుల నుంచి వ్యాపారవేత్తల వరకూ అందరితోనూ పెళ్లిళ్ల జరిగిపోతుంటాయి.. అవన్నీ చదువుకుంటూ ఒక్కోసారి నాకు కూడ పెళ్లయిపోయిందేమో అన్పిస్తోంది.. మీడియా కథనాలు అంత బలంగా జనాల్లోకి వెళ్లిపోతున్నాయి.. ఒకవేళ నిజంగా పెళ్లి చేసుకుంటే అది పుకారేమోనని జనం కూడ నమ్మరు.. సోషల్ మీడియాలో జరిగే ప్రచారం ఆస్థాయిలో ఉంటుంది..' అంటూ పేర్కొంది.

# లిల్లీ...లాంటి సినిమాలను ఆదరించాలి

గోపురం స్టూడియోస్ పతాకంపై నేహా ముఖ్యపాత్రలో వేదాంత్ వర్మ, ప్రణితీరెడ్డి బాలనటులుగా నటించిన ఈచిత్రంలో రాజ్‌వీర్ ముఖ్యపాత్ర పోషిస్తుననఆనరు. ఈచిత్రం ద్వారా శివమ్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో కె.బాబురెడ్డి, జి.సతీష్‌కుమార్ నిర్మించిన చిత్రం లిల్లీ... ఈచిత్రం ట్రైలర్‌ను తాజాగా హైదరాబాద్‌లో గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ నిర్మాత దిల్‌రాజు హాజరై ట్రైలర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. నా చిన్నతనంలో శివకృష్ణగారి సినిమాలు ఆడపడుచు, అనాదిగా ఆడది వంటి ఫ్యామిలీ చిత్రాలు విపరీతంగా నచ్చేవని తెలిపారు. నాకు ఎమోషన్ కలిగినపుడల్లా ఆనాదిగా ఆడది సినిమాలో ఉండే ఊరుకో వదినమ్మ అనే పాటను హమ్ చేస్తుంటానని అన్నారు. తను నాకు నా చైల్డ్‌వుడ్‌లో గుర్తుండిపోయారన్నారు.. అలాంటి మీరు ఈ



సినిమా ట్రైలర్ లాంచ్‌కు పిలవగానే రావటం జరిగిందన్నారు. ఇలాంటి చిన్న పిల్లలు సినిమాలు తీయాలని, ఎంకరేజ్ చేస్తున్న శివకృష్ణ అన్నగారికి ధన్యవాదాలు అన్నారు. చిన్న సినిమా అంటే తనకు చాలా ఇష్టమన్నారు. లిటిల్ సోల్జర్స్, అంజలి వంటి సినిమాలు చాలా ఇష్టం అన్నారు. ట్రైలర్‌ను చూశానని, పిల్లలందరూ బాగా చేశారన్నారు. వాళ్లతో సినిమా తీయాలని ఆలోచన వచ్చిన నిర్మాతలు, దర్శకులు శివమ్‌గార్లకు ఆల్‌దిబెస్ట్ అని అన్నారు. త్వరలో ఈచిత్రంప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈసినిమా బిగ్ హిట్ అవ్వాలని అన్నారు. కార్యక్రమంలో నిర్మాతలు కె.బాబురెడ్డి, జి.సతీష్‌కుమార్, ప్రముఖ నటుడు శివకృష్ణ, చిత్ర దర్శకుడు శివమ్, బాల నటులు వేదాంత్ వర్మ, నేహా, ప్రణితారెడ్డి, లిరిసిస్టులు తిరుపతి, అలరాజు, ముఖ్యపాత్రలో నటించిన రాజ్‌వీర్, బాలనటులు చెర్రీ, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# ట్రైలర్ చాలా అద్భుతం: అశ్వనీదత్

ఆర్వీ రెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, శేషు మారంరెడ్డి నిర్మాతలుగా సహనిర్మాత లింగారెడ్డి గునపనేని వ్యవహరిస్తూ నిర్మించిన ఈచిత్రం 'అరి'.. పేపర్ బాయ్ చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరొందిన జయశంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా పాన్‌ఇండియా ప్రొడ్యూసర్‌అభిషేక్ అగర్వాల్ చేతులమీదుగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ ట్రైలర్‌ను సీనియర్ నిర్మాత అశ్వనీదత్ చూసి చాలా ఇంప్రెస్ అయ్యారు. అనంతరం ఆయన మాట్లాడారు. ట్రైలర్‌ను చూడగానే నాకు ఎంతో పులకింత



వచ్చేసిందన్నారు. పర్టిక్యులర్‌గా చెప్పాలంటే శ్రీ కృష్ణుడు ఎక్కడ కన్పించినా, మా వైజయంతీ మూవీస్ లాగా అది ఎపుడూ శుభసూచకం అన్నారు. ట్రైలర్ చూడగానే టెక్నీషియన్స్ అంతా వందశాతం బెస్ట్ అవుట్ పుటల్ ఇచ్చారని తెలుస్తోందన్నారు. మంగ్లీ పాట కూడ చాలా బాగుందన్నారు. ఈసమ్మర్‌లో వస్తున్న సినిమా పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నానని అన్నారు. అనసూయ భరద్వాజ్, సాయికుమార్, శ్రీకాంత్ అయ్యంగార్, వైవా హర్ష, శ్రీనివాసరెడ్డి, చమ్మక చంద్ర , శుభలేఖ సుధాకర్ , సురభి ప్రభావతి, తమిళ బిగ్‌బాస్ పావని శెట్టి నటిస్తున్నారు.

# ఆ 9 పుస్తకాలను తీసుకొస్తా..

బాలీవుడ్ బ్యూటీ ఆలియా భట్ .. ఈ భామ పట్టిందల్లా బంగారమే అవుతోందని అన్పిస్తోంది. గంగూబాయి కతియావాడి మూవీతో బాక్సాఫీసు వద్ద సోలోగా సత్తా చాటి మార్కెట్‌ను రెట్టింపుచేసుకున్నారామె. ఆర్ఆర్ఆర్ మూవీలో సీతమ్మగా నటించి తెలుగు ప్రేక్షకులకు బాగా చేరువై పాన్‌ఇండియాలో ఫేమస్ అయ్యింది.. ఇటీవల వివాహం చేసుకుని ఆమె బిడ్డకు తల్లై తల్లిప్రేమను ఆస్వాదిస్తున్న సంగతి తెలిసిందే.. ఒక విధంగా చెప్పాలంటే గత ఏడాది ఆమెకు బాగా కలిసి వచ్చిందనే అనాలి.. వ్యక్తిగత కెరీర్‌లోనే చాలా సంతోషం గా కన్పిస్తోంది.. ఇదిలా ఉంటే ఈమెకు పుస్తకాలు చదవటం ఎంతో ఇష్టమట.. తనలో ఈ రకమైన అభిరుచి మేరకు తన భావాలను ప్రతిబింబించేలా 9 పుస్తకాలను సిద్ధం చేస్తానని చెబుతోంది.. గత ఏడాది కుమార్తె రుహా జన్మించింది.. ప్రసూతి సమయంలో సినిమాలకు దూరంగా ఉన్నారామె.. ప్రతి తల్లి మాదిరిగానే ఆమె కూడ పాప దుస్తులు, ఇతర వస్తువుల కోసం ప్రత్యేక అల్మారాలను ఏర్పాటు చేయటానికి ఇష్టపడుతోంది.. రుహాకి కూడ



కథలపై ఆసక్తి కలిగేలా బ్రాడ్ ఏ మమ్మా అనే కథల పుస్తకాలు ప్రారంభించేలా చేసిందనట.. ఈ విషయాలన్నీ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పేర్కొంది.. రహా చిన్నిపాపే అయినా నేను చదివితేశ్రద్ధగా వింటోందని, పాప సహా అందరి కోసం త్వరలో కథల పుస్తకాలను ప్రారంభించాలనుకుంటున్నానని పేర్కొంది.. నాకు భాష సమస్యఉంది కాబట్టి వాటిని రాస్తానో లేదే తెలియదు. అయితే నా సోదరి షాహీన్ భట్ హెల్ప్‌తో వాటిని పూర్తిచేస్తానని చెప్పింది. ఆనందం, దయ, శక్తి, వంటి భావోద్వేగాలతో కూడిని తొమ్మిది పుస్తకాలను ప్రజల వద్దకు తీసుకొస్తానని పేర్కొంది.

# ఆర్ఆర్ఆర్ టీంకు తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి అభినందన

ఆస్కార్ అవార్డుల్లో ఆర్ఆర్ఆర్ చిత్రంలోని నాటునాటు సాంగ్ గెలుచుకోవటం తెలుగు సినిమా పరిశ్రమే కాకుండా భారతదేశం మొత్తం సినిమా పరిశ్రమకు గర్వకారణమని, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి పేర్కొంది. మండలి తరపున ఆర్ఆర్ఆర్ సినిమా నిర్మాత డివివి దానయ్య, దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి, అద్భుతమైన సంగీతం అందించిన ఎంఎం కీరవాణి, పాటను రాసిన చంద్రబోస్, గాత్రం అందించిన కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్, డాన్స్ చేసిన హీరోలు ఎన్టీఆర్, రామ్‌చరణ్, కొరియోగ్రాఫర్ ప్రేమ్‌రక్షిత్, టీంకు అభినందనలు తెలిపారు.. భవిష్యత్తులో తెలుగు సినిమా పరిశ్రమకు ఇటువంటి ఆస్కార్ అవార్డులు మరిన్ని రావాలని ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈమేరకు అధ్యక్షుడు కెఎల్ దామోదరప్రసాద్, ఉపాధ్యక్షులు కె.అశోక్‌కుమార్, వై.సుప్రియ, గౌరవ కార్యదర్శులు టి.ప్రసన్నకుమార్, వైవిఎస్ చౌదరి, గౌరవ కోశాధికారి టి.రామ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు నట్టికుమార్, సి.భరత్‌చౌదరి ప్రకటన విడుదల చేశారు.

# ఇన్‌టెన్స్ ఎమోషనల్ డ్రామాగా 'గీత సాక్షిగా'

నిజ ఘటనల ఆధారంగా రూపొందిన ఇన్‌టెన్స్ ఎమోషనల్ డ్రామా 'గీత సాక్షిగతా'.. ఆదర్శ్, చిత్రశుక్లా హీరోహీరోయిన్లుగా నటించారు. ఈచిత్రాన్ని మార్చి 22న తెలుగు, తమిళ భాషల్లో విడుదల చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ఫస్ట్‌లుక్, టీజర్, సాంగ్‌కు మంచి స్పందన




వచ్చింది..మంగళవారం ట్రైలర్‌ను విడుదల చేశారు.. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ప్రశ్నించేలా ఉంది..హీరో ఆదర్శ్ లుక్ ,స్టైల్ సూపర్‌గా ఉన్నాయని అంటున్నారు. ఈనెల 22న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఈచిత్రంలో చరిష్మా కీలకపాత్రలో కన్పించనుంది.. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు.

## నింబాషిణి అమ్మవారిని దర్శించుకున్న జిల్లా చైర్‌పర్సన్

సోంపేట, మార్చి 14 ప్రభాతవార్త



సోంపేట పట్టణంలో గల నింబాషిణి అమ్మవారి 5వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించిన జిల్లా చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్. సోంపేట మండలప్రజాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిమ్మన దాసు, సుంకిడి ఎంపీటీసీ సభ్యులు నిమ్మన లీలారాణి, జెడ్పీటీసి సభ్యులు తడక యశోద. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురం ఉన్నత పాఠశాలలో 'పై' దినోత్సవం



మందస, మార్చి 14 ప్రభాతవార్త

మంగళవారం పొత్తంగి సిరిపురం ఉన్నత పాఠశాలలో 'పై' దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. గణితంలో విరివిగా ఉపయోగించే విలువ 22/7 లేదా 3.14కి సమానం. ముఖ్యంగా దీని విలువను 3.14గా పరిగణిస్తూ మార్చి 14న ప్రతి ఏటా పై దినోత్సవం జరుపుకుంటారు. ఈ పై యొక్క గొప్పదనం గూర్చి అనేక విషయాలను స్థానిక ప్రధానోపాధ్యాయులు చదువుల విశ్వనాధం మరియు పాఠశాల గణిత ఉపాధ్యాయులు సింహాచలపతి, గవ్వ భీమారావు, కె.రుద్రయ్యలు విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం స్థానిక వ్యాయామ ఉపాధ్యాయులు బాబూరావు ఆధ్వర్యంలో విద్యార్థులు పై ఆకారంలో కూర్చుని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమనాథ్, కరుణాకర్, సుశాంత్‌కుమార్ రౌలో, ఢిల్లీ, నారాయణరావు, తుంబేశ్వర చౌదరి, శశి, తనూజ, హరితారాణి, మోహనరావు, రమణారావు, వేణుగోపాల్, జయలలిత మరియు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు, నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు

ఆమదాలవలస, మార్చి 14 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిరావుకు మద్దతుగా నెల రోజుల నుంచి విస్తృతంగా ప్రచారం చేసి సోమవారం జరిగిన ఎన్నికలకు ఆయనకు మద్దతుగా శ్రమించిన ఆమదాలవలస నియోజకవర్గంలో ఉన్న ప్రతి కార్యకర్తకు, నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన ఆమదాలవలస నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో జరగబోతున్న అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధం కావాలని ఆశిస్తూ డాక్టర్ వేపాడ చిరంజీవిరావుకు మద్దతు తెలిపిన ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగస్తులకు, గ్రాడ్యుయేషన్ ఓటర్లకు అభ్యర్థి తరపున తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు, జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేష్ తరపున, పార్టీ పెద్దల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నులిపురుగుల దినోత్సవం విజయవంతం

మందస, మార్చి 14 ప్రభాతవార్త



మండలంలో మందస ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం విజయవంతంగా జరిగిందని మండల విద్యాశాఖ అధికారి మర్రిపాటి లక్ష్మణరావు తెలిపారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల విద్యార్థులు మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, గిరిజన ఆశ్రమపాఠశాలలో విద్యార్థులు పాల్గొన్నారు. అన్ని మేనేజ్‌మెంట్లు కలిపి సుమారు 90 శాతం మంది విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ బడే పాపారావు, మండల పరిషత్ డెవలప్‌మెంట్ అధికారి వాయులపల్లి తిరుమలరావు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల పలు సలహాలు, సూచనలు తెలియజేశారు. నిరంతరం చేతులు కడుక్కుని మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు హెల్త్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## వీధికుక్కల దాడిలో రెండు దూడలు మృతి

సంతబొమ్మాళి, మార్చి 14 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం, నౌపడలో సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత వీధి కుక్కలు మూకుమ్మడిగా దాడి చేయడంతో రెండు ఆవు దూడలు మృతి చెందాయి. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన బి.రాజారావు తన ఆవులశాలలో ఆవు దూడలను కట్టారు. అర్ధరాత్రి సమయంలో వీధి కుక్కలు దాడి చేయడంతో దూడలు అక్కడికక్కడే చనిపోయాయి. తెల్లారి చూసేసరికి ఆవు దూడలు మృతి చెందడంతో రాజారావు కుటుంబ సభ్యులు ఆవేదన చెందారు. గ్రామంలో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నా సంబంధిత పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాలుగేళ్ల క్రితం నౌపడలో ద్విచక్ర వాహనానికి కుక్కలు అడ్డంగా రావడంతో దండుగోపాలపురం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తలకు దెబ్బ తగిలి మృతి చెందాడు. గతంలో గాంధీరోడ్, మెయిన్‌రోడ్డు ప్రాంతాల్లో ఇప్పటి వరకు 10 ఆవులపై కుక్కలు దాడి చేసి గాయపరిచాయని స్థానికులు తెలిపారు. భవిష్యత్తులో వీధుల్లో ఆడుకునే చిన్నారులు, పాఠశాల విద్యార్థులపై దాడి చేస్తే ఎవరు బాధ్యత వహిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి కుక్కలు బెడద లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## విద్యార్థులకు డీవార్మింగ్ మాత్రలు పంపిణీ



సంతబొమ్మాళి, మార్చి 14 ప్రభాతవార్త

మండలంలో నౌపడ, దండుగోపాలపురం, బోరుభద్ర, సంతబొమ్మాళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల అన్ని పాఠశాలల్లో, కళాశాల, అంగన్వాడీలలో విద్యార్థులకు మంగళవారం డీవార్మింగ్ మాత్రలు పంపిణీ చేశారు. పిల్లల మానసిక శారీరక ఎదుగుదలకు డీవార్మింగ్ మాత్రలు తప్పనిసరిగా వాడాలని వైద్య సిబ్బంది విద్యార్థులకు సూచించారు. నులిపురుగుల కారణంగా రక్తహీనత బ్రెయిన్ ఫీట్స్ వచ్చే అవకాశం ఉందని అవగాహన కల్పించారు. వీటిని ముందుగానే గుర్తించి డీవార్మింగ్ మాత్రల ద్వారా నివారించగలిగితే పిల్లలు అనారోగ్యం బారిన పడకుండా కాపాడుకోవచ్చుని వైద్య సిబ్బంది తెలిపారు. నౌపడ పిహెచ్‌సి పరిధిలో 2853, దండుగోపాలపురం పిహెచ్‌సి పరిధిలో 2100, బోరుభద్ర పిహెచ్‌సి పరిధిలో 2200 మంది విద్యార్థులకు పంపిణీ చేశామని, లేని వారికి 18వ తేదీన మళ్లీ పంపిణీ చేస్తామని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ అజయ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ సుధీర్, వైద్యాధికారిణి పరిమళ, ఉపాధ్యాయ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణతో ఆరోగ్యం



వీరఘట్టం, మార్చి 14 ప్రభాతవార్త

ఆరోగ్యవంతమైన జీవనానికి నులిపురుగుల నివారణ ఎంతగానో దోహదపడుతుందని అందుకోసం అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని జిల్లా ఇమ్యూనైజేషన్ (డి.ఐ.ఓ) పిలుపునిచ్చారు. మంగళవారం మండలం లోని వీరఘట్టం, నడుకూరులలో డీవార్మింగ్ కార్యక్రమాన్ని నులిపురుగులు నివారణ కార్యక్రమం) పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పర్యవేక్షించిన సందర్భంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఈ కార్యక్రమ ఆవశ్యకతను విద్యార్థులకు, పిల్లలకు వివరించారు. అనంతరం అల్బెండజోల్ మాత్రలను మింగించారు. ఒకటి నుంచి రెండు సంవత్సరాల పిల్లలకు మాత్రలో సగం పొడి చేసి నీటితో కలిపి అదే విధంగా 2 నుంచ 19 సంవత్సరాల పిల్లలు, విద్యార్థులకు ఒక మాత్ర నమిలి మింగించడం జరుగుచున్నదని అన్నారు. చేతులు పరిశుభ్రతపై అవగాహన కల్పించి, విద్యార్థులచే హ్యాండ్‌వాష్ పద్ధతులను చేయించారు. నులిపురుగులు వల్ల రక్తహీనత, ఉదర సంబంధ సమస్యలు, పౌష్టికాహారం లోప సమస్యలు తలెత్తుతాయని తద్వారా శారీరక ఎదుగుదల సరిగా ఉండదని వీటి నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించడం జరిగిందని డిఐఒ జగన్మోహన్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జి.ప్రదీప్‌కుమార్, సూపర్‌వైజర్ జయగౌడ్, ఎంఎల్‌హెచ్‌పిలు జి.కావ్య, భాగ్యరాధ, అనూష, ప్రధానోపాధ్యాయులు అన్నాజీరావు, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

కొత్తూరు, మార్చి 14 ప్రభాతవార్త



ప్రభుత్వ జూనియర్ కళాశాల కొత్తూరులో నేటి నుంచి జరగబోవు ఇంటర్‌పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయి పరీక్షలకు సర్వం సిద్ధమని కళాశాల ప్రిన్సిపాల్ బండారు రవికుమార్ మంగళవారం స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలియజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కొత్తూరు కేంద్రం నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో జనరల్ మరియు ఒకేషనల్ కలిపి 266 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు అలాగే ద్వితీయసంవత్సరం నుంచి జనరల్ మరియు ఒకేషనల్ పరీక్షలకు 274 మంది విద్యార్థులు హాజరవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ రవికుమార్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలనివిద్యార్థులకు సూచించారు. పరీక్షలకు చీఫ్ సూపరింటెండెంట్‌గా కళాశాల ప్రిన్సిపాల్‌బండారు రవికుమార్ వ్యవహరిస్తారు. డిపార్ట్‌మెంటల్ అధికారిగా వెలమల అప్పారావు వ్యవహరిస్తారని ప్రకటనలో తెలిపారు.

## లబ్బలో పదహారో వారం వైఎస్సార్ పొలంబడి

కొత్తూరు, మార్చి 14 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన లబ్బలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయ రైతులకు పదహారో వారం వైఎస్సార్ పొలంబడి నిర్వహించారు. పదహారో వారం వైఎస్సార్ పొలంబడి కార్యక్రమానికి జిల్లా ఎస్ఆర్ పివి తిరుపతిరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలంబడి అంటే ఏమిటి, పొలంబడిలో ఏమీ నేర్చుకోవాలి, పొలంబడి వలన లాభాలు తదితర అంశాలు గురించి కేడర్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే యూనిట్ ఇన్‌చార్జ్‌ల పాత్ర వారి విధులు, బాధ్యతలు అడిగి తెలుసుకున్నారు. వీటితో పిఎండిఎస్ కొనుగోలుకు అయ్యే ఖర్చు విఒల నుంచి ఎంత అప్పు తీసుకున్నారు. తదితర అంశాలపై సమీక్ష జరిపారు. కార్యక్రమంలో ఎస్.ఆర్‌పి తిరుపతిరావు, మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, ఎస్‌డిఎ బాబాజి, విఎఎ సుధాకర్‌లతో పాటు సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియెట్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

పాతపట్నం, మార్చి 14 ప్రభాతవార్త



పాతపట్నం మండలంలో ఈనెల 15వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ఇంటర్మీడియెట్ పరీక్షలను దృష్టిలో పెట్టుకుని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పాతపట్నం తహశీల్దార్ మండల మెజిస్ట్రేట్ కె.రవిచంద్ర తెలిపారు. మంగళవారం స్థానికతహశీల్దార్ కార్యాలయం లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇంటర్మీడియెట్ పరీక్షలకు సంబంధించి పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందనిఆయన తెలిపారు. అంతే గాకుండా పరీక్ష సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద ఇతరులు ఆ ప్రాంతంలో ఉండకూడదని ప్రశాంత వాతావరణంలో విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలురాసే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని తహశీల్దార్ కోరారు. పరీక్ష జరిగేసమయంలో పరీక్ష సెంటర్ పరిసరాల్లో ఉన్న జిరాక్స్ సెంటర్‌ను కూడా మూసి వేయాలని తహశీల్దార్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాలకు ఒక కిలోమీటరు దూరంలో గుంపులు గుంపులుగా ఉండరాదని అలాగే ఒకరికి మించి ముగ్గురు ఉన్నా చట్టపరమైన చర్యలు తప్పవని తహశీల్దార్ తెలిపారు. అంతేగాకుండా పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందని వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని పరీక్ష కేంద్రాల వద్ద హెల్త్ సిబ్బందిని కూడా నియమించే విధంగా పిహెచ్‌సి శాఖ చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు మండల మెజిస్ట్రేట్ తెలిపారు. అంతే గాకుండా విద్యార్థిని, విద్యార్థులకు మంచి నీరు అందించాలని ఆయన కోరారు.

## నులిపురుగుల నివారణకు ఆల్బెండ్‌జోల్

జలుమూరు, మార్చి 14 ప్రభాతవార్త



మండలంలోని డీవార్మింగ్ డే సందర్భంగా జలుమూరు, అచ్యుతాపురం, సవిరిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో, అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు వైద్యాధికారులు తాడేల శ్రీకాంత్, కొయ్యాన అప్పారావు, వైష్ణవి,మెడికల్ సిబ్బంది పర్యవేక్షణలో నులిపురుగుల మాత్రలు (ఆల్బెండ్‌జోల్) వేయించారు. స్థానిక ఎంపీడీఓ రవికుమార్, ఎంఇఓ బమ్మిడి మాధవరావు మాట్లాడుతూ నులిపురుగుల వల్ల రక్తహీనత వస్తుందని ప్రతి విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకుని నులిపురుగుల నివారణకు మాత్రలు వేయించాలని తెలిపారు. మధ్యాహ్నం భోజనం అనంతరం అరగంట తర్వాత ఆలె బ్ండ్‌జోల్ మాత్రలు పిల్లలకు ఇచ్చారు. మెడికల్ సిబ్బంది పర్యవేక్షణలో మాత్ర గొంతులో ఇరుక్కోకుండా ఉండేందుకు దానిని బాగా చప్పరించి శుభ్రమైన నీటితో కలిపి మింగాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎస్‌లు చిన్నరాజులు, సోమేష్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, ఇఓపిఆర్‌డి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయమందించి ఆదుకున్న చారిటబుల్‌ట్రస్ట్

కొత్తూరు, మార్చి 14 ప్రభాతవార్త



కొత్తూరు మండలం నివగాం గ్రామానికి చెందిన జినగ తవిటయ్య అనే వ్యక్తి కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతూ ప్రస్తుతం శ్రీకాకుళం జెమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. నిరుపేద కుటుంబం కావున వైద్యానికి సరిపడే ఆర్థిక స్థోమతలేక తీవ్ర ఇబ్బందుల్లో వున్నారన్న సంగతిని స్థానిక భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నిరుపేద తవిటయ్య కుటుంబాన్ని జెమ్స్ ఆసుపత్రికి చేరుకుని పరామర్శించి మానవతా ధృక్పదంతో చారిటబుల్ ట్రస్టు తరపున సభ్యులు రూ.10వేలు ఆర్థికసాయమందించి ఆదుకోవడం పట్ల గ్రామంలోని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్టు సభ్యులతో పాటు జినగ తవిటయ్య కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు.

## కురిగాం వైద్యాధికారిణి ఆధ్వర్యంలో నులిపురుగుల మాత్రలు పంపిణీ

కొత్తూరు, మార్చి 14 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని పలు కాలేజీల్లో పాఠశాలల్లో అంగన్వాడీ కేంద్రాలతో పాటు ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం కురిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో నులిపురుగులు (డీవార్మింగ్ మాత్రలు) నివారణకు సుమారు 10636 మాత్రలు స్కూల్ ఉపాధ్యాయుల ద్వారా పంపిణీ చేసినట్లు కురిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఈఓ పక్కి బుజ్జిబాబు స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి శ్రీలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు నులిపురుగులునివారణకు అవసరమైన పలు అంశాలతో పాటు తీసుకోవల్సిన జాగ్రత్తలపై ఆమెఅవగాహన కల్పించారు. దీంతో పాటుఫ్యామిలీ డాక్టర్ కన్సెప్ట్ కార్యక్రమం కూడా గ్రామంలో చేపట్టినట్లు ఈఓ బుజ్జిబాబు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారణిశ్రీలక్ష్మి, ఈఓ బుజ్జిబాబు, వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ 'పీరుకట్ల' పయనం ఎటో?

బూర్జ, మార్చి 14 ప్రభాతవార్త



మండలంలోని తోటవాట పంచాయతీ పరిధిలో ఉన్న టిఆర్‌రాజుపేట గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు పయనమెటోనని పలువురు ఎదురు చూస్తున్నారు. బూర్జ మండలానికి పూర్వవైభవం రావాలంటే పీరుకట్ల కుటుంబం మళ్లీ రాజకీయాలకు రావాలని ఈ ప్రాంత ప్రజలు అభిమానులు వారిని కోరుకుంటున్నారు. సుధీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన పీరుకట్ల కుటుంబం గత కొంత కాలంగా రాజకీయాలకు దూరంగా ఉన్నారు. విశ్వప్రసాదరావు తోటవాట సర్పంచ్‌గా, ఎంపీపీగా, కాంగ్రెస్‌పార్టీలో ఎమ్మెల్సీగా పని చేశారు. అలాగే ఆయన సతీమణి పీరుకట్ల విజయలక్ష్మి ఎంపీపీగా, బూర్జ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షురాలుగా డిసిసిబి డైరెక్ట్‌గా పని చేసి ప్రజల సమస్యలను పరిష్కరించి ప్రజలకు మరింత చేరువయ్యారు. అంతకుముందు విశ్వప్రసాద్ తండ్రి వెంకటప్పలనాయుడు ఎమ్మెల్సీగా, చిన్నాన్న సూరపు నాయుడు ఒకసారి ఆయన భార్య మరోసారి జెడ్పీటిసిగా పని చేశారు. సోదరుడు విశ్వప్రభాకరరావు తోటవాడ సర్పంచ్‌గా తోట ఎంపీటీసీగా, బూర్జ వైస్ ఎంపీపీగా బాధ్యతలు చేపట్టి ప్రజలకు నిస్వార్థ సేవలు అందించారు. సుమారు రెండుదశాబ్దాల పాటు బూర్జ మండలంలో ఒక చరిత్ర సృష్టించారు. దీంతో వారికి మంచి గౌరవం, ప్రజా మన్ననలు పొందారు. అటువంటి విశ్వప్రసాద్ నాటి నుంచి నేటి వరకుకాంగ్రెస్‌పార్టీలోనే ఉంటూ ఆ పార్టీకి ఎనలేని సేవలు అందించారు. వీరి సేవలనుగుర్తించి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా, విసిసి ఉపాధ్యక్షుడుగా కూడా కాంగ్రెస్‌పార్టీ ఆయన్ని నియమించింది. రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి ప్రజాబలం లేక నిర్వీర్యం అవుతున్న ఈ తరుణంలో విశ్వప్రసాద్‌కి ఏమి చేయాలోతోచని పరిస్థితి నెలకొంది. ప్రస్తుత రాజకీయాలు పూర్తిగా కాలుష్యం అయ్యాయనిఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేటి రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలను పక్కన పెట్టి వారి స్వార్థం కోసం లబ్ధి కోసం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఒకప్పటి రాజకీయాలకు నేటి రాజకీయాలకు బ్యారేజ్ వేస్తే మానవత్వం అనేది మంట కలిసిపోయిందని ఆయన వాపోయారు. పీరుకట్ల కుటుంబం మళ్లీ రాజకీయంలోకి వస్తే ఏ పార్టీలోకి వెళ్తుందోనని జనం ఎదురు చూస్తున్నారు. ఇటు తెలుగుదేశం పార్టీ అటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, బిజెపి, జనసేన పార్టీ నుంచి కూడా నాయకులు ప్రజాప్రతినిధులు ఆయన్ని ఆహ్వానిస్తున్నారు. ఆయన మాత్రం ఎటూ తేల్చలేని పరిస్థితిలో ఉన్నారు. ఏది ఏమైనా రానున్న ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీని వీడి ప్రజల కోరిక మేరకు ఏదో ఒక పార్టీలోకి తనకుటుంబం, అనుచరులు, అభిమానులతో వెళ్లడానికి ఆలోచన చేస్తున్నారు. వీటి కోసం ఆ కుటుంబ సభ్యులు సుధీర్ఘంగా చర్చిస్తున్నారు.

## విద్యార్థులు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి

కోటబొమ్మాళి, మార్చి 14 ప్రభాతవార్త



ద్యార్థులందరూ నులిపురుగుల నిర్మూలనకు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ మాత్ర ఒకటి చొప్పున వేసుకోవాలని ఆయన కోరారు. విద్యార్థులకు మాత్రలు మింగించారు. అనంతరం పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలోనిమ్మాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నితీష్, పాఠశాప్రధానోపాధ్యాయులు పైడి పోలినాయుడు, వైద్య సిబ్బంది పాల్గొన్న వారిలో ఉన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

సారవకోట, మార్చి 14 ప్రభాతవార్త

సవరబొంతు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో డిడి నగేష్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేశారు. విద్యార్థులకు విద్యాబోధనపై ప్రశ్నలు వేసి జవాబులు అడిగి తెలుసుకున్నారు. అలాగే భోజనం మెనూ ప్రకారం అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించారు. పారిశుధ్యంపై పరిశీలించారు. ఈ ఏడాది 10వ తరగతి విద్యార్థులు 100 శాతం పాస్ అవ్వాలని ఆదేశించారు. అన్ని కోణాల్లో తనిఖీలు నిర్వహించి సంతృప్తి చెందారు. ఆశ్రమ పాఠశాల హెచ్‌డబ్ల్యుఓ లచ్చయ్య మాస్టారు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ఆదరించిన అందరికీ ఋణపడి ఉంటా

కవిటి, మార్చి14ప్రభాతవార్త:



ఆదరించిన అందరికీ ఋణపడి ఉంటానంటూ గ్రీన్ అండ్ బ్యూటీషియన్ చైర్మన్ మరియు ఎంఎల్‌సి అభ్యర్థి నర్తు రామారావు అన్నారు. రాష్ట్రంలో మారుమూల ప్రాంతంలో ఉన్న యాదవులను గుర్తించి శాసనమండలికి పేరును ఖరారు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి నేను నానా కుటుంబం ఎల్లవేలలా ఋణపడి ఉంటానని ఘంటాపథం చెప్పారు. ఈమేరకు మంగళవారంనాడు కవిటిలోగల నర్తు స్వగృహంలో విలేకర్ల సమావేశంలో నర్తు రామారావు మాట్లాడుతూ గతంలోను నేడు ఇకపై జీవితాంతం వైసిపిపార్టీ, జగన్మోహన్‌రెడ్డి నా ప్రాణం అంటూ తెలిపారు. అలానే నేడు ఎంఎల్‌సి ఎన్నికల్లో నాకు అండగా ఉంటూ రథసారథులుగా నిలిచిన అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నామినేషన్ దాఖలు చేసిన నాటినుంచి ఎంఎల్‌సి ఎన్నికలవరకు నాకు అండగా ఉంటూ నా ఎన్నికలు తమ ఎన్నికలుగా బావించి వెన్నంటి నిలిచిన మంత్రులకు, జెడ్‌పి చైర్మన్‌లకు అలానే జెడ్‌పిటిలకు, ఎంపిటిసిలకు ఎల్లవేలలా ఋణపడి ఉంటానంటూ ఘంటాపథం చెప్పారు. ముఖ్యముగా నాకు నమ్మిన ఎమ్మెల్యేలకు, జెపిటిసిలకు, కౌన్సిలర్‌లకు అలానే ఎంపిటిసిలకు ఋణపడి ఉండటమేకాక ఎల్లవేలలా వారికి అండగా నిలుస్తానంటూ ప్రతిజ్ఞపూనారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపిలు నర్తు చామంతి, పిఎం తిలక్, కంచిలి జెడ్‌పిటిసి ఇప్పిలి క్రిష్ణారావు, ఎంపిటిసి ప్రతినిధి బడ్డాయి మురళీ, ఆర్‌బికె చైర్మన్ దువ్వు క్రిష్ణారెడ్డి, సర్పంచ్ ప్రతినిధి రవిప్రదాన్, మాజీ సర్పంచ్ జగన్నాథరం, పిఏసిఎస్ డైరెక్టరు ఎన్ని ఆశోక్‌లతోపాటు పలువురు వైసిపి ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా గగ్లాసుని అమ్మవారి ఆలయ ప్రతిష్ట



### -అమ్మవారిని దర్శించుకున్న సాయిరాజు

కవిటి, మార్చి14ప్రభాతవార్త:

కవిటిమండలం డి గొనపుట్టుగలో గ్రామములో వెలిసియున్న శ్రీగగ్లాసుని అమ్మవారి ఆలయ పునః ప్రతిష్ట కార్యాక్రమాలు గత రెండురోజులుగా ఎంతో ఘనంగా అంగరంగ వైభోగంగా భక్తిశ్రద్ధలతో గ్రామ కమిటీవారు నిర్వహిస్తున్నారు. అరసవెల్లి బాస్కరశర్మ పురోహితులు అద్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఆలయ ప్రతిష్టకార్యక్రమము ఎంతో భక్తిశ్రద్ధలతో గ్రామస్థులు సంయుక్తంగా పాల్గొని నిర్వహిస్తున్నారు. మంగళవారంనాడు ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజుతోపాటు పలువురు నేతలు ఈ గగ్లాసుని అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమములో సర పంచ్‌లు పూడి లక్ష్మణరావు, బెందాళం కిరణ్‌కుమారి, మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్, ఎఎంసి ఉపాధ్యక్షులు యలమంచి నీలయ్య, వైసిపి నేతలు బతకల బాస్కరరావు, జల్లు యుగంధర్, ఎంపిటిసిలు పూర్ణచంద్రరావు, పూడి నీలాచలం, మాజీ ఎఎంసి చైర్మన్ పండి దేవేంద్రమూర్తి, పిన్నింటి జైరామ్, జల్లు నరేష్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ

ఇచ్ఛాపురం, మార్చి 14 ప్రభాతవార్త



జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా నులిపురుగు నివారణ మాత్రలను పంపిణీ చేశారు. మండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మెడికల్ ఆఫీసర్ రేవతి నులిపురుగు మాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం ఆర్.వి.జి. కె.ఆచార్యులు, భీమారావు, కవిరాజురెడ్డి, హరిత, భోగేశ్వరరావు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. లొద్దపుట్టి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీఓ కె. రామారావు పర్యవేక్షించారు. జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో 755 మంది విద్యార్థులకు శోభారాణి, సంతోష్‌బెహరా మాత్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జోహార్‌ఖాన్, ట్రస్టీ రమణమూర్తి పాల్గొన్నారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఇన్‌చార్జ్ హెచ్ఎం రవీంద్రనాధ్ పట్నాయక్ పర్యవేక్షణలో మాత్రలు పంపిణీ చేశారు. శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో డాక్టర్ శ్రీకావ్య మాత్రలను అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి, రేణుక, శాంతికుమారి, రామలక్ష్మి, సురేఖ, సూరి, శంకర్, తదితరులు పాల్గొన్నారు. శాసనాం, టి.ధర్మపురం పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాల్లో నులిపురుగుల నివారణ మాత్రల కార్యక్రమాన్ని ఎంపిపి బోర పుష్ప పర్యవేక్షించారు.

## విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందుల పంపిణీ

పాతపట్నం, మార్చి 14 ప్రభాతవార్త



పాతపట్నం సెంటెన్స్ స్కూల్‌లో మంగళవారం విద్యార్థులకు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులకు నులిపురుగులు వలన వచ్చే ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను గురించి వివరించారు. ఈ వ్యాధిని ఎదుర్కొకునేందుకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. నులిపురుగుల వలన రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు, బరువు తగ్గడంవంటివి రాకుండా రాబోయే రోజుల్లో ఎండలు అధికంగా ఉంటాయని అందరూ తరచూ మంచినీరు త్రాగాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు సుమారు 2700 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు.

## సెంటెన్స్ కాన్వెంట్‌స్కూల్‌లో ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ 140వ జన్మదిన వేడుకలు

పాతపట్నం, మార్చి 14 ప్రభాతవార్త



పాతపట్నం సెంటెన్స్ కాన్వెంట్ స్కూల్‌లో ప్రపంచంలోనే గొప్ప మేధావిగా పేరు పొందిన ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ 140వ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ క్రిస్టి జాన్ మాట్లాడుతూ ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ జర్మనీలో1879 మార్చి 14న జన్మించారు. ఆయన ప్రపంచంలోనే గొప్ప మేధావిగా ఎరు ప్రఖ్యాతలు గడించారు. సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ప్రజా సమూహంలో ఐన్‌స్టీన్ ఒక చెప్పుకోదగ్గ మేధావి. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ శక్తి రంగంలోనే కీలక అంశమైన మాస్ ఎనర్జీ ఈక్వలెన్స్ ఫార్ములాను కనిపెట్టారు. క్వాంటం థియరీ పరిణామ క్రమం, సాపేక్షసిద్ధాంతం, ఫోటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్‌లా, అణుబాంబు వంటి ఎన్నో ఆవిష్కరణలను కనుగొన్నారు. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఎన్నో కష ఆటలు పడ్డప్పటికీ మనకు ఎన్నో విషయాలను తెలియజేశారు. ఐన్‌స్టీన్ అమెరికాలో మరణించాక ఆయన మెదడును తీసి భద్రపరిచారు. ఇప్పటికి దాని మీద ప్రయోగాలు జరుగుతూనే ఉన్నాయి. జర్మనీకి చెందిన భౌతికశాస్త్రవేత్త. ఆధునిక భౌతికశాస్త్రానికి మూలమైన రెండు సిద్ధాంతాల్లో ఒకటైన జనరల్ థియరీ ఆఫ్ రిలెటివిటీ ముఖ్యమైంది. ఐన్‌స్టీన్‌కి 1922లో నోబెల్ బహుమతి వచ్చిన సమయంలో శతాబ్దపు వ్యక్తి అనే బిరుదు కూడా వచ్చిందని తెలిపారు.

## 223 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

కోటబొమ్మాళి, మార్చి 14 ప్రభాతవార్త



జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ పథకంలో భాగంగా మంగళవారం మండలంలోనిరామయ్యపేట, తర్లిపేట గ్రామాల్లో 223 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ తెలిపారు మార్చి 1 నుంచి 31 వరకు నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం టీకా కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ టీకాలు చల్లని గాలిలో మాత్రమే వేయాలని ఉదయం 6 గంటలనుంచి 9.30 గంటల వరకు పశువైద్యాధికారి పర్యవేక్షణలో వేసుకోవాలన్నారు. 3 నెలలు దాటిన పశువులన్నింటికి టీకాలు వేయాలని చూడి పశువులకు కూడా వేయవచ్చునన్నారు. నిండు చూడి పశువులకు మాత్రం వేయకూడదన్నారు. ఈ శిబిరంలో నిమ్మాడ పశువైద్యాధికారి డాక్టర్ వెంకటేష్, డాక్టర్ ఎం.ప్రజ్ఞ చైతన్య, పశువైద్యసహాయకులు ఎస్.చిరంజీవి, నారాయణలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## రెండు అమృత సరోవర్ చెరువులు సందర్శన

పాతపట్నం, మార్చి 14 ప్రభాతవార్త

జిల్లా నీటి యాజామన్య సంస్థ పథక సంచాలకులు జీవి చిట్టిరాజు పాతపట్నం మండలంలోని బొడ్డు మరి గ్రామంలో బొమ్మిక ఆవాసంలో గల రెండు అమృత సరోవర్ చెరువులను సందర్శించడం జరిగింది. ఈ సమయంలో పనిలోకి వచ్చినకుటుంబాలకు వంద రోజులు పనిదినాలు కల్పించాలని సరాసరి వేతనం 257 వచ్చే విధంగా పని చేయించాలని సమయ పాలన పాటించాలని ఈ చెరువులను మార్చి 31వ తేదీ లోపు పూర్తి చేయాలని తెలియజేయడం జరిగింది. పీడీతో పాటు ఏపీఓ సురేష్, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాలొన్నారు.

**CHANGE OF SURNAME**

I, **Rakesh Kumar Agarwal** alias **RAKESH KUMAR BANKA,** S/o Sant Kumar Banka, Aged : 53 years, R/at D.No. 11-9/1-11, Chinnabaratam Veedhi, Srikakulam Town & District, Andhra Pradesh. I have changed My name from **RAKESH KUMAR BANKA** to **RAKESH KUMAR AGARWAL,** S/o Sant Kumar Banka. The both names are one and the same to me this is inform to the all public vide affidavit dated : 13.03.2023 for all purposes.

15-3Pg10:Layout 1 3/15/23 12:45 AM Page 1





## ఆసియా క్రీడలతోనే
# మేరీకోమ్ రిటైర్మెంట్!

**న్యూఢిల్లీ:** ఆరుసార్లు ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌అయిన మేరీకోమ్ ఈ ఏడాదిజరిగే ఆసియా క్రీడల తర్వాత రిటైర్మెంట్‌ప్రకటిస్తుందన్న వార్తలు గుప్పుమన్నాయి. గత ఏడాది కామన్‌వెల్త్ క్రీడల సెలక్షన్ ట్రయల్స్ సందర్భంగా ఆమె ఎడమ మోకాలికి గాయమై శస్త్రచికిత్స చేయించుకుంది. అప్పటినుంచి మేరీకోమ్ బరిలోకి దిగలేదు. అయితే తాజాగా సెప్టెంబరు 23న మొదలుకానున్న ఆసియా క్రీడల్లో పాల్గొనాలని మేరీకోమ్‌భావిస్తోంది. నిబంధనలప్రకారం 40 ఏళ్లపైబడిన బాక్సర్లు పోటీలో పాల్గొనేందుకు వీలులేదు. ఇప్పటికే మేరీకోమ్ వయసు 40 ఏళ్లు. ఈ ఏడాది నవంబరులో మేరీకోమ్‌కు 41 ఏళ్లు నిండనున్నాయి. అందుకే బహుశా ఆమెకు ఆసియా క్రీడల్లోచివరిసారి బరిలోకి దిగేఛాన్స్ ఉంది. ప్రపంచ మహిళల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే భారత జట్టు జెర్సీ ఆవిష్కరణలో కూడా మేరీకోమ్ పాల్గొన్నది. కామన్‌వెల్త్‌క్రీడల ట్రయల్స్ సందర్భంగా దురదృష్టంకొద్దీ గాయం అయింది. శస్త్రచికిత్స చేయించుకున్నానని, తిరిగి రింగ్‌లో అడుగుపెట్టే ఆలోచన ఉందని, నాకు ఏడాదిమాత్రమే మిగిలి ఉందని, వచ్చే ఏడాది రిటైర్‌కావాల్సిందే. వీడ్కోలుకు ముందు టోర్నీలో ఆడాలని ఉందని చెప్పింది. మరో ఐదేళ్లపాటు బాక్సింగ్‌రింగ్‌లోకొనసాగాలని ఉన్నా నిబంధనలప్రకారం 40 ఏళ్లపైబడితే ఆటకు దూరం అవక తప్పదని, ఇపుడు ప్రధాన లక్ష్యం ఆసియా క్రీడలేనని అప్పటివరకూ పూర్తిగా కోలుకుంటానన్న నమ్మకం ఉందని అన్నారు. ఆసియా క్రీడలకు అర్హత రాకపోతే చివరిగా ఏదైనా అంతర్జాతీయ టోర్నీలో పోటీపడాలని ఉందనిమేరీకోమ్ స్పష్టంచేసింది.

## బాబర్ కెప్టెన్సీకివచ్చిన ముప్పేమీలేదు: పిసిబి చీఫ్

**కరాచి:** పాకిస్థాన్ క్రికెట్‌జట్టు కెప్టెన్‌గా బాబర్ ఆజమ్‌కు వచ్చిన ముప్పేమీ లేదని ఆదేశ క్రికెట్‌బోర్డు ఛైర్మన్ నజామ్‌సేథి వెల్లడించారు. ఆఫ్ఘనిస్తాన్‌తో టి20సిరీస్‌కోసం ఆల్‌రౌండర్ సాఆబ్‌ఖాన్ సారథ్యంలో పాకిస్థాన్ జట్టును ప్రకటించిన పాక్ పిసిబి బాబర్ ఆజమ్ మహ్మద్‌రిజ్వాన్‌సహా సీనియర్లకు విశ్రాంతి కల్పించింది. ఈసిరీస్‌కోపం పూర్తి ఫిట్‌గా ఉన్న బాబర్‌ను కాదని వేలిగాయంతో ఉన్న షాదాబ్‌ఖాన్‌ను కెప్టెన్‌చేయడంపై ఫ్యాన్స్ సందేహాలు వెల్లువెత్తాయి. నజీమ్‌సేథీ పిసిబి ఛైర్మన్‌గా వచ్చాక బాబర్‌ను కెప్టెన్సీనుంచి తప్పిస్తారన్న ప్రచారంజరిగింది. ఆఫ్ఘన్ టూర్‌కు బాబర్‌కు విశ్రాంతికల్పించడం కూడా ఇదే అనుమానాలను పెంచింది. వీటిపై సేథి స్పందిస్తూ బాబర్ కెప్టెన్సీకి వచ్చిన ముప్పేమీ లేదని భరోసా ఇచ్చాడు. ఒకవేళ బాబర్ కెప్టెన్సీని వదులుకోవాలని అనుకుంటే మాత్రం అదిపూర్తిగా ఆతడి నిర్ణయమేనంటూ మెలికపెట్టాడు. ఆతడి కెప్టెన్సీకి వచ్చిన ముప్పేమీ లేదు. నచ్చినంతకాలంపాటు జాతీయ జట్టుకు కెప్టెన్‌గా కొనసాగవచ్చు. ఏదో ఒక ఫార్మాట్‌లో లేదా అన్ని ఫార్మాట్లలో కెప్టెన్సీనుంచి తప్పుకోవాలనినిర్ణయించుకునేంతవరకూ ఆతడే కెప్టెన్. అదిపూర్తిగా ఆతడి నిర్ణయమేనని సేథీ అన్నాడు. అన్ని ఫార్మాట్లలో నువ్వే కెప్టెన్‌గా ఉంటానంటే కుదరదు ఏదో ఒక ఫార్మాట్‌నుంచి కెప్టెన్‌గా వైదొలగాలి. అది ఆతడు నిర్ణయించుకోవాలని సేథీ పరోక్షంగా హింట్ ఇచ్చాడు.

## ఐదు మ్యాచ్‌లు ఓడినా ఆర్సీబీకి
# ప్లేఆఫ్స్ ఛాన్స్!




**ముంబయి:** మహిళాప్రీమియర్‌లీగ్‌ప్రారంభానికి ముందు బలమైన జట్లలో ఒకటిగా ఆర్సీబీని భావించారు. ఐపిఎల్ తరహాలోనూ ఇక్కడ కూడా తగ్గేదేలే అన్నట్లు ఆర్సీబీ యాజమాన్యం వ్యవహరించింది. కళ్లుచెదిరేలా 3.4 కోట్లుతో కొనుగోలుచేసిన స్మృతి మంధానను కొనుగోలుచేసిన ఆర్సీబీ ఆమెకే కెప్టెన్సీ బాధ్యతలు ఇచ్చింది. కానీ ప్రీమియర్‌లీగ్‌లో ఆర్సీబీని వరుస ఓటములు వెంటాడుతున్నాయి. ఇప్పటి వరకూ ఐదు మ్యాచ్‌లు ఆడిన ఆర్సీబీ ఒక్కమ్యాచ్‌లో కూడా గెలవలేకపోయింది.

లీగ్‌దశలో ఆడాల్సిందే మొత్తం 8 మ్యాచ్‌లు కాగా వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో ఓడిపోవడంతో ఆర్సీబీ ప్లే ఆఫ్స్‌చేరే అవకాశాలు లేవు. కానీ టెక్నికల్‌గా చూస్తే ఆఫ్రాంఛైజీకి దారులు మాత్రం ఇంకా పూర్తిగా మూసుకుపోలేదు. ఆర్సీబి ప్లేఆఫ్ దశకు చేరాలంటే తాను ఆడే చివరిమూడు మ్యాచ్‌ల్లో విజయం సాధించాలి. అంటే యూపివారియర్స్ గుజరాత్ జెయింట్స్, ముంబై ఇండియన్స్‌ను ఓడించాలి. తర్వాత మిగిలిన జట్ల ఆటతీరును బట్టి ఆర్సీబీ ప్లే ఆఫ్‌ఛాన్సెస్ ఆధారపడి ఉంటాయి. యూపి వారియర్స్ చివరి నాలుగు మ్యాచ్‌ల్లో ఓడటంతోపాటు గుజరాత్ జెయింట్స్, యూపివారియర్స్‌పై మినహా మిగతా మ్యాచ్‌ల్లో గెలవకూడదనిఆర్సీబీ నిర్ణయించుకుంటే అప్పుడే ఆర్సీబీకి ప్లే ఆఫ్స్ అవకాశాలుంటాయని నిపుణులు ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. ఆర్సీబీ నెట్ రన్‌రేట్ తక్కువగా ఉంది. ఇతర జట్లతోసమంగా పాయింట్లు సాధించినా స్మృతి సేనకు రన్‌రేట్ ఇబ్బందికరం కావచ్చు. ప్రస్తుతం ఆడి నాలుగు మ్యాచ్‌ల్లో గెలిచిన ముంబై ఇండియన్స్ పాయింట్లపట్టికలో అగ్రస్థానంలో ఉంది. ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు గెలిచిన ఢిల్లీ రెండోస్థానంలో ఉంది. ఈ రెండుజట్ల ఖాతాలోను ఎనిమిది పాయింట్లు ఉన్నాయి. కాబట్టి మూడో జట్టుగా ప్లే ఆఫ్‌చేరే అవకాశం మాత్రమే ఆర్సీబీకి ఉంది. ఈనెల 24నుంచి ప్లే ఆఫ్ షెడ్యూలు ప్రారంబం అవుతుంది. ఐపిఎల్‌లో నాలుగు జట్లు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తాయి. కానీ డబ్ల్యుపిఎల్‌లో ఐదు జట్లే బరిలోకి వస్తున్నాయి. ఈ ఏడాదిమూడు ఫ్రాంఛైజీలే లీగ్‌దశ దాటి ప్లేఆఫ్‌కు అర్హత సాధిస్తాయి. పాయింట్లపట్టికలో నాలుగు, ఐదు ర్యాంకుల్లో నిలిచిన జట్లు ఎలిమినేట్ అవుతాయి. రెండుమూడుస్థానాల జట్లు మధ్య ముందుగా ఎలిమినేటర్‌మ్యాచ్‌జరుగుతుంది. ఈమ్యాచ్లఓ గెలిచిన జట్టు ఒలిస్థానంలో నిలిచిన జట్టుతోఫైనల్ ఆడుతుంది.

## బోర్డర్‌గవాస్కర్‌ట్రోఫీలో అక్షర్ బ్యాటింగ్ కీలకం!




**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఆస్ట్రేలియాపై భారత్‌మరోసారి పట్టుచెలాయించింది. నాలుగోసారి 2:1 తేడాతో సిరీస్‌ను గెలిచిన భారత్ డబ్ల్యుటిసి ఫైనల్‌కు అర్హత సాధించింది. రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా సంయుక్తగా ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా ఎంపికయ్యారు. కాగా ట్రోఫీని గెలవడంతో అక్షర్‌పటేల్ బ్యాట్‌తోకీలక పాత్రపోషించాడని దినేశ్ కార్తీక్ అన్నాడు. బంతితో ప్రభావం చూపించలేకపోయినా బ్యాట్‌తో అద్భుతంగా రాణించాడని కార్తీక్ అన్నాడు. అక్షర్ లేకపోయి ఉంటే 2:1 ఆధిక్యంలో ఉండేవాళ్లం కాదని డికె అన్నాడు. ఆతడి బౌలింగ్ సజావుగానే ఉందని, కానీ బ్యాటింగ్ అద్భుతంగా ఉందని అన్నాడు. ఆతడి బ్యాటింగ్‌ప్రదర్శన బౌలింగ్‌నుకనిపించనీయకుండాచేసిందని దినేశ్‌కార్తీక్ అన్నాడు.

అక్షర్ ఐదు ఇన్నింగ్స్‌లో 88 సగటుతో 264 పరుగులుచేసాడు. ఈ సిరీస్‌లో మూడు సార్లు 50కిపైగా పరుగులుచేసిన ఏకైక బ్యాటర్ అక్షర్‌మాత్రమే. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో భారత అత్యుత్తమ బ్యాటర్ అక్షర్ అనడంలో సందేహంలేదు. స్పిన్‌కు అనుకూలించే ఛాలెంజింగ్ వికెట్లమీద ఎంతో ఆకట్టుకున్నాడు. ఇండోర్‌టెస్టులో ఆతడు రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌చేయలేదు. టర్నింగ్‌ట్రాక్‌లమీద ఆత్మవిశ్వాసంతో ఆతడు బంతిని డిఫెన్స్‌చేయడాన్ని చూస్తే ఈసిరీస్‌లో ఆతడే భారత అత్యుత్తమ బ్యాటర్ అని ఎలాంటి అనుమానంలేకుండా చెప్పగలమని దినేశ్‌కార్తీక్ చెప్పాడు.

## భారత్‌తో వన్డేలకు ఆసీస్‌జట్టుకెప్టెన్‌గా స్టీవ్‌స్మిత్
### ఐదు వన్డేల్లో నలుగురు కెప్టెన్ల మార్పు



**సిడ్నీ:** బాల్ ట్యాంపరింగ్ వివాదానికి ముందు ఆసీస్‌కెప్టెన్‌గా వ్యవహరించిన స్టీవ్‌స్మిత్ మరోసారి ఆసీస్‌సారథిగా రానున్నాడు. టెస్టు, వన్డేల సిరీస్‌కోసం ప్యాట్‌కమిన్స్ నాయకత్వంలోనే ఆసీస్‌భారత గడ్డపై అడుగుపెట్టింద.ఇ తన తల్లి అనారోగ్యం,మరణం కారణంగా టెస్టుసిరీస్ మధ్యలోనే స్వదేశానికి వెళ్లిపోయిన ఆసీస్‌కెప్టెన్ ప్యాట్‌కమిన్స్, వన్డే సిరీస్‌కోసం భారత్‌కు రావడం లేదని చెప్పాడు. దీనితోచివరి రెండు టెస్టుల్లో ఆసీస్‌ను నడిపిన స్టీవ్‌స్మిత్‌చేతికే వన్డేజట్టు పగ్గాలు అందాయి. దక్షిణాఫ్రికా గడ్డపై బాల్ ట్యాంపరింగ్ వివాదం, తర్వాత కెప్టెన్సీపై నిషేధంతో మరోసారి నాయకత్వ బాధ్యతలు చేపట్టడం స్టీవ్‌స్మిత్‌కు ఇష్టంలేదు. తన కెప్టెన్సీ గడచిన కాలమని మీడియాకు సైతం చెప్పాడు. కానీ స్మిత్‌కు మాత్రం కెప్టెన్సీ చేయక తప్పడం లేదు. ఆసీస్ స్మిత్‌సారథ్యంలో భారత్ తొలివన్డే ఆడితే ఆజట్టుకు ఐదు వన్డేల్లోనే నలుగురు కెప్టెన్లు మారినట్లవుతుంది. సెప్టెంబరులో కివీస్‌తో జరిగిన సిరీస్‌లో పరిమిత ఓవర్ల కెప్టెన్ ఆరోన్‌ఫించ్ రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్యాట్‌కమిన్స్‌ను రీప్లేస్‌చేసారు. నవంబరులో ఇంగ్లండ్‌తో రెండో వన్డేకు కమిన్స్‌కు రెస్ట్ ఇవ్వడంతో జోష్ హేజిల్‌వుడ్ జట్టుకెప్టెన్‌గా వచ్చాడు. గాయంకారణంగా భారత పర్యటనకు హేజిల్‌వుడ్ దూరం అయ్యాడు. ఈసారి స్మిత్‌ను ఆసీస్ వన్డే కెప్టెన్‌గాప్రకటించారు. తనకు కెప్టెన్సీ వద్దని స్మిత్‌చెప్పినా క్రికెట్ ఆస్ట్రేలియా మాత్రం స్మిత్‌కే పగ్గాలు అప్పజెబుతుందని అంచనా. ఇక వన్డే జట్టులో స్టీవ్‌స్మిత్‌తోపాటు సీన్ అబ్బాట్, ఆస్టన్ ఆగర్, అలెక్స్‌కేరీ, నాథన్ ఇల్లీస్, కామెరాన్‌గ్రీన్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లీష్, మార్నస్ లబుషేన్; మిచెల్‌మార్ష్, గ్లెన్ మాక్స్‌వెల్, మిచెల్‌స్టార్క్, మార్కస్ స్టొయినిస్, డేవిడ్ వార్నర్, ఆడమ్ జంపాలున్నారు.

## 40దేశాలకు హీరో మోటోకార్ప్ విస్తరణ

**ముంబై, మార్చి 14:** ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్ కేవలం భారత దేశంలో మాత్రమే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాల్లో తన ఉనికిని చాటుకుంటోంది. ఎప్పటికప్పుడు కొత్త వాహనాలను విడుదల చేస్తూ తనదైన రీతిలో ముందుకు దూసుకెళ్తోంది. కంపెనీ ఈ స్థాయిలో ఉందంటే దానికి ప్రధాన కారణం దాని వెనకుండి నడిపిస్తున్న ఎందరో కార్మికులు. ప్రపంచంలో అతిపెద్ద టూ వీలర్ తయారీసంస్థగా కీర్తి గడించిన హీరో మోటోకార్ప్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పవన్ ముంజాల్ నేతృత్వంలో ఇప్పుడు ముందుకు సాగుతోంది. బ్రిజ్‌మోహన్ లాల్ ముంజాల్ స్థాపించిన ఈ సంస్థ ప్రస్తుతం లాభాలబాటలో పయనిస్తోంది. 2022 డిసెంబర్ 10 నాటికి పవన్ ముంజాల్, వారి కుటుంబ సభ్యుల ఆస్తుల విలువ 3.55 బిలియన్ల డాలర్లు. 2011 లో హీరో కంపెనీ హోండా నుంచి విడిపోయిన తర్వాత పవన్ ముంజాల్ ముందుండి నడిపించి ప్రపంచ దేశాలకు విస్తరించడంతో గొప్ప కృషి చేశారు. కంపెనీ తన ద్విచక్ర వాహనాలను ఆసియా, ఆఫ్రికా, మధ్య, దక్షిణ అమెరికా వంటి 40కిపైగా దేశాల్లో విక్రయిస్తోంది. ఇప్పటికి పవన్ ముంజాల్ నేతృత్వంలోనిభారతదేశంలో ఆరు సహా ఎనిమిది తయారీ కేంద్రాలు ఉన్నాయి. అంతే కాకుండా ఆయన హీరో ఇన్వెస్ట్‌కార్ప్ ప్రైవేట్ లిమిటెడ్, హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ గ్లోబల్ లిమిటెడ్, బహదూర్ చంద్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, రాక్‌మ్యాన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ బోర్డులో కూడా ఒకరుగా ఉన్నారు. హీరోమోటో




కార్ప్ ఎలక్ట్రిక్ వాహనరంగంలో నిలదొక్కుకోవడానికి, 2022 అక్టోబర్‌లో తన మొదటి ఎలక్ట్రిక్ స్కూటర్ 'విడా' విడుదల చేసింది. ఈ స్కూటర్ ఇప్పటికే మార్కెట్లో మంచి అమ్మకాలతో ముందుకు సాగుతోంది. కంపెనీ మరిన్ని ఎలక్ట్రిక్ వెహికల్స్ దేశీయ మార్కెట్లో విడుదల చేయడానికి తగిన సన్నాహాలు సిద్ధం చేసుకుంటోంది.

## పిఎస్‌యు బీమా సంస్థలకు వనరుల కొరత!

**న్యూఢిల్లీ, మార్చి 14:** ప్రభుత్వ రంగ మూడు జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీల ఆర్థిక సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం మరింత మూలధనాన్ని సమకూర్చాల్సి ఉంటుందని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ, ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్‌లకు ప్రభుత్వం గతేడాది రూ.5వేల కోట్ల మూలధనాన్ని అందించింది. ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో పనితీరు ఆధారంగా నియంత్రణ అవసరాలను తీర్చేందుకు బీమా కంపెనీలకు ఎంత మూలధనం అవసరమో ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్ణయిస్తుంది. ఆర్థిక సామర్థ్యంతో పాటు మార్జిన్ మెరుగుదల కోసం మూలధనం అవసరం ఉంటుందని ఆయన తెలిపారు. గత నెలలో విడుదల 2023-24 బడ్జెట్‌లో బీమా కంపెనీలకు మూలధన నిధులు కేటాయించబడలేదు. అయితే సప్లిమెంటరీ డిమాండ్ ద్వారా నిధులు కోరవచ్చని అధికారి పేర్కొన్నారు. 2020-21లో ప్రభుత్వం మూడు బీమా సంస్థలకు రూ.9,950 కోట్ల నిధులను కేటాయించింది. అందులో యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్‌కు రూ.3,605 కోట్లు, నేషనల్ ఇన్సూరెన్స్‌లో రూ.3,175 కోట్లు, ఓరియంటల్ఇన్సూరెన్స్‌లో రూ.3,170 కోట్లు అందాయి. మూలధన కేటాయింపుతో పాటు ఇతర సంస్కరణలు సూచించబడ్డాయి. మరి కొన్ని వివిధ దశల్లో ఉన్నాయని అధికారి పేర్కొన్నారు.




## పన్నులు లేని దేశాలు ఇవిగో..

**న్యూఢిల్లీ, మార్చి 14:** సహజంగా ప్రభుత్వాలు ప్రజల నుంచి అనేక రూపాల్లో పన్నులు వసూలు చేస్తుంటాయి. వీటిలో డైరెక్ట్, ఇన్‌డైరెక్ట్ టాక్సులు ఉంటాయి. కొంత పరిమితికి మించి సంపాదన కలిగిన వ్యక్తుల నుంచి ప్రభుత్వాలు ఆదాయపు పన్ను వసూలు చేస్తుంటాయి. అయితే ప్రపంచంలోనే కొన్ని దేశాల్లో ఇలాంటి ఇబ్బందులు లేవు. ఇండియాలో అకౌంటింగ్ ఇయర్ చివరికి రావడంతో చాలా మంది తమ ఐటిఆర్ ఫైల్ చేసే పనిలో ఉన్నారు.

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ చాలా అందమైన, సంపన్న దేశం. అక్కడి ప్రభుత్వం తన ప్రజలకు ఆర్థిక, విద్య, ఆరోగ్య పరంగా అత్యుత్తమ సౌకర్యాలను అందిస్తోంది. ప్రభుత్వానికి ప్రధాన ఆదాయవనరుగా చమురు, విదేశీ కంపెనీలపై వచ్చే కార్పొరేట్ పన్నులే. తన ప్రజల నుంచి యుఎఇ ప్రభుత్వం ఎలాంటి ఆదాయపు పన్నును వసూలు చేయడం లేదు. దీంతో అక్కడి ప్రజలు ప్రశాంతంగా హాయిగా జీవిస్తున్నారు. వారు సంపాదించిన ధనాన్ని పూర్తిగా వారి అవసరాలకే వినియోగించుకుంటున్నారు. ప్రపంచంలోని రెండవ అతి చిన్న దేశం మొనాకో. మధ్యధరా సముద్రంలో అత్యంత అందమైన దేశమిది. నివసించడానికి అత్యంత ఖరీదైన దేశాల్లో ఇది కూడా ఒకటి. అక్కడ ప్రజలు కొనుగోలు చేసే నిత్యావసర వస్తువుల ధరలు చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ చిన్న దేశంలో ప్రజలు కేపిటల్ గెయిన్స్ టాక్స్, వెల్త్ టాక్స్ వంటి ఎలాంటి పన్నులను చెల్లించాల్సిన అవసరం లేదని తెలుస్తోంది. అదేవిధంగా ప్రపంచంలోనే అతిపెద్ద చమురు నిల్వలను కలిగి ఉన్న దేశం ఖతార్. ఇక్కడ కూడా ప్రజలు తమ ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. కానీ ఎవరైనా వ్యక్తి ఏదైనా వ్యాపారం, స్థిరాస్తి విక్రయం ద్వారా ఆదాయాన్ని ఆర్జిస్తే దానిపై ఖతార్ ప్రభుత్వానికి టాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. బెర్ముడాలో స్థిరపడాలని ఆలోచిస్తున్నట్లయితే సంతోషకరమైన వార్త. ఎందుకంటే ఇక్కడ వ్యక్తిగత ఆదాయపు పన్ను లేదు. దీనికి తోడు వ్యాట్, కార్పొరేట్ పన్నులు, సేల్స్ టాక్స్ ఈ దేశంలో చెల్లించాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా యజమానులు పేరోల్ పన్నులు కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. కువైట్‌లో నివసించే వారు కూడా వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రపంచ పర్యాటక ప్రదేశాల్లో ఒకటిగా కువైట్ నిలిచింది. పర్యాటక ప్రదేశాలకు ప్రసిద్ధి చెందిన దేశం బహామాస్. ఈ రంగం నుంచి ఆ దేశం అత్యధికంగా ఆదాయాన్ని గడిస్తోంది. అందువల్ల అక్కడ నివసించే వారి నుంచి ప్రభుత్వం ఎలాంటి ఆదాయపు పన్నును వసూలు చేయడం లేదు. దీనికి తోడు కేపిటల్ గెయిన్ టాక్స్ కూడా చెల్లించాల్సిన అవసరం లేదు.




## డెలాయిట్‌లో భారీ నియామకాలు

**న్యూఢిల్లీ, మార్చి 14:** ప్రొఫెషనల్ సర్వీసుల్లో ఉన్న డెలాయిట్ గడచిన మూడేళ్లలో భారత్‌లో 50వేల మందిని నియమించుకుంది. ఈ కాలంలో సిబ్బంది సంఖ్య రెండింతలైందని కంపెనీ తెలిపింది. విద్య, డిజిటల్ నైపుణ్యాల అభివృద్ధి, శిక్షణ అవకాశాలకు మద్దతుగా వినూత్న విధానాలపై దృష్టిసారించి, భారత్‌లోని వ్యక్తులు, ఉత్పాదక సామర్థ్యాలలో పెట్టుబడిని కొనసాగించాలని సంస్థ యోచిస్తోంది. రాబోయే కొన్ని సంవత్సరాలలో, కంపెనీ ఎస్‌టిఇఎం, ఆవిష్కరణ, లీడర్ సిప్, డిజిటల్‌పై దృష్టిసారించి విస్తృత అవకాశాలను కొనసాగించాలని యోచిస్తోంది. డెలాయిట్ వరల్డ్‌క్లాస్, విద్య, నైపుణ్యాన్ని పెంపొందించడం ద్వారా 2023 నాటికి 100 మిలియన్ల మందిని ముఖ్యంగా భారతదేశంలో 50 మిలియన్ల మందిని చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుందని పిటిఐ నివేదించింది.




# వాణిజ్యం

**వాషింగ్టన్, మార్చి 14:** అమెరికాలోని అతిపెద్ద బ్యాంకులు అయిన సిలికాన్ వ్యాలీ, సిగ్నేచర్ బ్యాంకులు కుప్పకూలడం అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. అయితే ఇది కేవలం ఈ బ్యాంకులకే మాత్రం పరిమితమవుతుందా, లేక మరిన్ని బ్యాంకులు ఇదే పరిస్థితిని ఎదుర్కోవాల్సి ఉంటుందా అని చాలా మందిలో ఆందోళనలు నెలకొన్నాయి. మార్చి 10న అమెరికాలోని సిలి కాన్ వ్యాలీ బ్యాంకు మూతపడడం ప్రపంచాన్ని ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురిచేసింది. స్థానిక రెగ్యులేటరీ సంస్థలు రంగంలోకి దిగి ఉద్యోగులు వెళ్లిపోకుండా చర్చలు చేపట్టాయి.

## మరిన్ని బ్యాంకులు కుప్పకూలుతాయ్: ఇన్వెస్టర్ హెచ్చరిక

ఈ క్రమంలో బ్యాంకు అమెరికాప్రభుత్వం నుంచి బెయిలౌట్ ప్యాకేజీని కోరింది. సిలికాన్ వ్యాలీ బ్యాంకు పతనం తర్వాత బ్యాంకింగ్ వ్యవస్థపై విశ్వా సాన్ని పెంచేందుకు యుఎస్ అధికారులు జోక్యం చేసుకున్నప్పటికీ మరిన్ని బ్యాంకులు విఫలమయ్యే అవకాశం ఉందని ప్రముఖ ఇన్వెస్టర్ అభిప్రాయపడ్డారు. ప్రముఖ ఇన్వెస్టర్ అక్‌మాన్ ఇంతకుముందు సిలికాన్ వ్యాలీ బ్యాంకు పతనంపై దృష్టిసారించారు ఆర్థిక మాంద్యాన్ని నివారించడానికి బ్యాంకు డిపాజిటర్లందరినీ రక్షించాలని అమెరికా ప్రభుత్వాన్ని కోరారు. ఈ వ్యవహారంపై ట్వీట్ చేస్తూ ఇది బెయిలౌట్ కాదని, 2008 సంక్షోభం సమయంలో పన్ను చెల్లింపుదారుల డబ్బును బ్యాంకు షేర్లలో అమెరికా ప్రభుత్వం ఇంజెక్ట్ చేసిందని అన్నారు. బాండ్ హోల్డర్లు రక్షించబడినప్పటికీ, టాక్స్ పేయర్స్ డబ్బు చాలా ప్రమాదంలో పడిందని అన్నారు. అమెరికా ప్రభుత్వం జోక్యం చేసుకున్నప్పటికీ రానున్న కాలంలో మరిన్ని బ్యాంకులు ఇదే తరహాలో విఫలమయ్యే ప్రమాదం ఉందని బిల్ హెచ్చరించారు. కానీ ప్రభుత్వం వాటిని ఎలా



నిర్వహిస్తుందనే దానిపై మాకు స్పష్టమైన రోడ్‌మ్యాప్ ఉందని అన్నారు. ఈ ఘటన ద్వారా బ్యాంకు బోర్డులు, మేనేజ్‌మెంట్‌లకు భారీ మేల్కొలుపు కాల్ వచ్చిందని ఆయన అన్నారు.

## వాహనాల ఎగుమతులు రివర్స్‌గేర్

**న్యూఢిల్లీ, మార్చి 14:** భారత్ నుంచి ఇతర దేశాలకు వాహనాల ఎగుమతులు గణనీయంగా క్షీణించాయని పరిశ్రమల సంఘం సియామ్ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఫిబ్రవరి నెలకు సంబంధించి ఆఫ్రికాతో పాటు పలు దేశాల్లో అమెరికా డాలరుతో పోలిస్తే కరెన్సీ బలహీనత కారణంగా ద్విచక్ర, ప్యాసింజర్, త్రీ-వీలర్ వాహనాల ఎగుమతులు 35శాతం పడిపోయాయని సియామ్ తెలిపింది. గతేడాది ఫిబ్రవరిలో మొత్తం 4.63లక్షల యూనిట్ల ద్విచక్ర వాహనాలు, ప్యాసింజర్, త్రీ-వీలర్ వాహనాలు ఎగుమతి జరగ్గా, గత నెలలో ఇది 3.01 లక్షలకు తగ్గాయి. అందులో ద్విచక్ర వాహనాలు 37శాతం, ప్యాసింజర్ వాహనాలు 9 శాతం, మోటార్ సైకిళ్లు 42 శాతం, త్రీ-వీలర్లు 45శాతం తగ్గాయి. కార్ల ఎగుమతులు 24శాతం పడిపోయాయి. అయితే స్కూటర్ల ఎగుమతులు 34 శాతం పెరగడం విశేషం. చాలా దేశాల్లో కరెన్సీ విలువ తగ్గి పోవడమే దీనికి కారణమని సియామ్ డైరెక్టర్ రాజేష్ మీనన్ అన్నారు. ఆయా దేశాలు విదేశీ నిల్వల సవాళ్లను ఎదుర్కొంటున్నాయని, దాని వల్ల వాహనాల అమ్మకాలు పరిమితం అయ్యాయని ఆయనతెలిపారు. అయినప్పటికీ ఆ ప్రాంతాల్లో వినియోగ దారుల నుంచి డిమాండ్ మెరుగ్గానే ఉందని స్పష్టం చేశారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.